# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 204 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 25-10-2026 పేజీలు 15 వేల 5/-


# పెట్టుబడులకు రెట్టింపు లాభాలు

## రక్షణ పెట్టుబడులు రెండింతలు చేయండి

**ప్రభుత్వం నుంచి ఏం కావాలన్నా ఇస్తా**

**త్వరలో రక్షణ, ఏరోస్పేస్ 2.0 పాలసీ**

**జీడీపీలో తెలంగాణ వాటా డబుల్ కావాలి**

**అందుకు రక్షణ పెట్టుబడులే కీలకం**

**ఎగుమతుల్లో దేశం నంబర్ 1 కావాలి**

**అందులో తెలంగాణ ముందుండాలి**

**ఆయుధ బలంతోనే దేశానికి శాంతి**

**రక్షణ ఎక్స్‌పోలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు**



**హైదరాబాద్, అక్టోబరు 24 మీడియా టుడే**

ఆయుధ ఎగుమతులు, రక్షణ రంగంలో భారతదేశాన్ని అగ్రగామిగా చూడాలనేది తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణ అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా మారాలని చెప్పారు. యుద్ధానికి అవరమైన సాంకేతికతను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయి దేశం ఎదగాలన్నారు. శనివారం రాత్రి తాజ్ ఫలక్‌నుమా ప్యాలట?సలో జరిగిన 'రక్ష ఎక్స్‌పో-2026' ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం కీలకోపన్యాసం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రక్షణ పెట్టుబడుల కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, కార్మిక మంత్రి జి.వివేక్, మాజీ ఎయిర్‌చీఫ్ మార్షల్ వివేక్ రామ్‌చౌదరి, 90 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆయుధాలు యుద్ధం కోసమే కాకుండా శాంతిని కాపాడేందుకు అవసరమని చె ప్పారు. శత్రువులు యుద్ధానికి దిగకుండా నిరోధించే శక్తి ఆయుధాలతోనే లభిస్తుందన్నారు. రక్షణ ఉత్పత్తుల్లో స్వయం స్వావలంబనకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సాకారం చేయడానికి తెలంగాణ ఇప్పటికే తనవంతు కృషి చేస్తోందని చెప్పారు. దీన్ని పారిశ్రామికరంగం అందిపుచ్చుకోవాలని సూ చించారు. రక్షణ రంగంతో పాటు స్పేస్, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, కృతిమ మేధ, డ్రోన్ టెక్నాలజీ వంటి అనుబంధ రంగాల్లో ఈ సమావేశానికి హాజరైన వారంతా కృషి చేసి, భారత్ లక్ష్యాన్ని సాకారం చేయాలని కోరారు. తెలంగాణాలో రక్షణ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వేసుకున్న ప్రణాళికలను రెట్టింపు చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సహకరించడంతో పాటు వారు వేసుకున్న లాభాల అంచనాలను కూడా రెట్టింపు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా అడగాలని, సహకరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి గురించి తనకు స్పష్టమైన దార్శనికత ఉందన్నారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని వివరించారు. అందుకే, తెలంగాణ రైజింగ్ విజన్-2047 పత్రాన్ని విడుదల చేశామని చెప్పారు. దేశ జనాభాలో ప్రస్తు తం తెలంగాణ వాటా 2.5శాతమని, జీడీపీలో తెలంగాణ వాటా 5 శాత మని వెల్లడించారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. తమ జీడీపీ లక్ష్యాలను చేరుకోవడంలో రక్షణ ఉత్పత్తుల తయారీ, ఏరోస్పేస్, వాటి అనుబంధ రంగాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒరిజనల్ ఎకి?ప్‌మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్(ఓఈఎం), సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఒకే వేదికపై కలుసుకోవడానికి రక్ష ఎక్స్‌పో కీలక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల ప్రతినిధులు, రక్షణ దళాల అధికారులు, సరికొత్త సాంకేతిక పరిజాజనాన్ని తీసుకురావాలని ఆశించారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కల నెరవేరుస్తాం

**- నివాసయోగ్యమైన ప్రాంతాల్లో స్థలాల కేటాయింపునకు కార్యాచరణ**

**- న్యాయపరమైన చిక్కులు లేని శాశ్వత పరిష్కారంపై దృష్టి**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలుమార్లు చర్చించాం**

**- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**



**హైదరాబాద్, అక్టోబర్ 24:**

తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ల స్థలాల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు మళ్లీ తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భరోసా ఇచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో జర్నలిస్టుల గృహ నిర్మాణ సంఘానికి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.

## తెలంగాణలో కరువు.. నీటి ఎద్దడి

- **18 జిల్లాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులంటూ ఆందోళన**
- **331 మండలాల్లో కరువు ఛాయలు కమ్ముకున్నాయని వెల్లడి**
- **చెరువుల్లో అడుగంటిన నీటిమట్టాలు.. సాగుకు ఇబ్బందులు**
- **అడవుల్లోనూ ఎండిన నీటి వనరులు.. వన్యప్రాణులకు కష్టాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 24: మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కరువు పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అందిన వివరాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, 331 మండలాల్లో కరువు ఛాయలు కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితులు, చెరువుల్లో నీటిమట్టాలు తగ్గిపోవడం, సాగునీటి వనరులు అడుగంటడం వంటి పరిణామాలు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా వర్షాలపై ఆధారపడి పంటలు సాగుచేసే రైతులు నీటి లభ్యతపై ఆందోళన చెందుతున్నారు. తాగునీటి అవసరాలను తీర్చడం, పంటలకు నీరందించడం, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను అధిగమించడం ప్రభుత్వ యంత్రాంగానికి కీలక సవాలుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని చెరువుల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని అందించిన గణాంకాలు సూచిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 6,123 చెరువుల్లో చుక్క నీరు కూడా లేని పరిస్థితి ఉందని, సుమారు 21,500 సాగునీటి చెరువుల్లో ప్రస్తుతం 550 చెరువుల్లో మాత్రమే నీరు ఉందని పేర్కొంటున్నారు. ఈ గణాంకాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉన్నప్పటికీ, చెరువుల్లో నీటి నిల్వల స్థితిపై సమగ్ర సమీక్ష అవసరాన్ని ఇవి ముందుకు తెస్తున్నాయి. చెరువులు ఎండిపోవడం వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణకు ఆటంకం ఏర్పడటంతోపాటు, బావులు, బోరుబావుల్లో నీటి లభ్యత కూడా తగ్గే ప్రమాదం ఉంది.

## ఇరాన్‌పై యుద్ధంతో అమెరికాకు తీవ్ర నష్టం

**రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి రితేశ్**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 మీడియా టుడే**

అమెరికాలో మధ్యంతర ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో కాలిఫోర్నియాలోని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి రితేష్ టాండన్ తన సొంత పార్టీకి చెందిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై తీవ్రంగా విమర్శలు చేశారు. కాలిఫోర్నియాలో ప్రజలు ఎదుర్కొంటున్న చాలా సమస్యలకు ట్రంప్ విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. కాలిఫోర్నియాలోని 17వ కాంగ్రెస్ నియోజకవర్గం నుంచి ప్రతినిధుల సభకు టాండన్ పోటీ చేస్తున్నారు. డెమొక్రటిక్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎంపీ రో ఖన్నా.. టాండన్ ప్రత్యర్థి. ఓ వార్తా సంస్థతో టాండన్ మాట్లాడారు. ట్రంప్ విధానాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిందని, వడ్డీ రేట్లు అధికమయ్యాయని, జీవన వ్యయం పెరిగిందని, నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. అమెరికా తన ప్రత్యర్థి దేశాలతో పాటు మిత్రదేశాలపైనా భారీ సుంకాలు విధించడాన్ని టాండన్ తప్పుబట్టారు. 'ట్రంప్ విధించిన సుంకాల కారణంగా ప్రస్తుతం బే ఏరియాలోనే కాకుండా అమెరికా అంతటా ధరలు బాగా పెరిగాయి. ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంది. గతంలో ఇల్లు కొనడానికి తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు 4 నుంచి 5 శాతం మధ్య ఉండేవి. ఇప్పుడు అవి 7.5 శాతానికి చేరాయి. గ్యాస్ ధరలు కూడా పెరిగాయి' అని టాండన్ వ్యాఖ్యానించారు.

## ఏఈఈ పరీక్ష వాయిదా వేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 24 : మీడియా టుడే**

ఎస్ఎస్సీ జేఈ, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షలు ఒకే రోజు జరగనున్న నేపథ్యంలో, నవంబరు 6న నిర్వహించనున్న ఏఈఈ పరీక్షను వాయిదా వేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. రెండు పరీక్షలు ఒకే తేదీన ఉండటంతో వేలాది మంది ఇంజనీరింగ్ అభ్యర్థులు ఒక పరీక్షకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## నవంబరు 1న ర్యాలీ వద్దు.. 10దాకా ఆగండి

**దీపావళి వేళ ఆందోళనలు చేస్తే 25వేల కోట్ల నష్టం**

**రాహుల్ గాంధీకి ఢిల్లీ వ్యాపారుల సంఘం లేఖ**

**న్యూఢిల్లీ, అక్టోబరు 24: మీడియా టుడే**

ఇండియా కూటమి నవంబరు 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్ దగ్గర నిర్వహించతలపెట్టిన ర్యాలీని వాయిదా వేసుకోవాలని ఢిల్లీలోని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ(సీటీఐ) విజ్ఞప్తి చేసింది. నవంబరు 1 నుంచి దీపావళి సీజన్ కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని, ర్యాలీ నిర్వహిస్తే రూ.25వేల కోట్ల మేర వ్యాపారం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే దీపావళి సీజన్ ముగిశాక, నవంబరు 10వ తేదీ తర్వాత ర్యాలీ నిర్వహించుకోవాలని కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి శనివారం లేఖ రాసింది. దంతేరాస్ నవంబరు 6న, దీపావళి నవంబరు 8న, భయ్యా దూజ్ నవంబరు 10న ఉన్నాయని లేఖలో గుర్తు చేసింది. ఇప్పటికే అక్టోబరులో నిరసన ప్రదర్శనలతో ఢిల్లీ వ్యాపారులు రూ.3వేల కోట్ల మేర నష్టపోయినట్లు సీటీఐ తన లేఖలో పేర్కొంది. వోట్ చోరీ ఆరోపణలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో ఇండియా కూటమి నవంబరు 1న ఢిల్లీలో భారీ ర్యాలీని నిర్వహించనుంది. దీనికి 10లక్షల మంది హాజరవుతారని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ర్యాలీ నిర్వహణకు సన్నాహాలు ప్రారంభించింది. ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధ్యక్షతన పార్టీ అగ్రనేతలు శనివారం ఈ సన్నాహక చర్యలను పర్యవేక్షించారు. ఢిల్లీకి సంబంధించిన బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ఎంపీ, ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తమ తమ పరిధుల్లోని పార్టీ కార్యకర్తలను సమీకరించి, ఢిల్లీకి తీసుకొచ్చేలా బాధ్యతలను అప్పజెప్పినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ పోరాటం ఆగదని కేసీ వేణుగోపాల్ ఈ సమావేశంలో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, జ్ఞానేశ్‌పై మాక్ అభిశంసన చేపట్టేందుకు ఈ నెల 28న మాక్ పార్లమెంట్ నిర్వహించాలని ఇండియా కూటమి యోచిస్తోంది



## పనిచేయండి.. లేకుంటే తప్పుకోండి!

**రాష్ట్ర బీజేపీ నాయకులకు సునీల్ బన్సల్ అల్టిమేటం**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాలు..**

**బీజేపీ నిర్ణయం**

**హైదరాబాద్, అక్టోబరు 24: మీడియా టుడే**

'పని చేయండి.. లేకుంటే తప్పుకోండి.. మరొకరు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నార'ని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ పార్టీ నాయకులకు తేల్చిచెప్పారు. పనిచేయకుండా పదవుల్లో కొనసాగుతామంటే కుదరదని, వారిని తప్పిస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వారికి పదవులు అవసరమా? అని బన్సల్ పలువురు రాష్ట్ర పార్టీ నాయకులకు తలంటారు. 'రోజూ హైదరాబాద్ పార్టీ ఆఫీసుకు వచ్చి వెళ్లడం కాదు.. క్షేత్రస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారి సమస్యలు తెలుసుకోవాలి. స్పందించాలని స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జిగా నియమితులైన తర్వాత తొలిసారిగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన బన్సల్.. తొలుత కోర్ కమిటీతో భేటీ అయ్యారు. అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన... ఆ తర్వాత రాష్ట్ర పదాధికారులతో సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ సహ ఇన్‌చార్జిలు అభయ్‌పాటిల్, రేఖా శర్మ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## అభిజీత్ దీప్కే లాంటి వాళ్లు వస్తారు.. గందరగోళానికి గురిచేస్తారు

**సీజేపీ నేతపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలు..**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 24 :మీడియా టుడే**

విదేశాల్లో ఉన్న భారతీయ ప్రతిభావంతులను స్వదేశానికి తిరిగి రప్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. జర్మనీలోని బెర్లిన్‌లో భారతీయ పరిశోధకులు, విద్యార్థులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిధులతో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే అంశాన్ని ప్రస్తావిస్తూ, సీజేపీ నేత అభిజీత్ దీప్కే పేరును ప్రస్తావించారు. విదేశాల్లో ఉన్న ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, పరిశోధకులను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు చైనా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని పీయూష్ గోయల్ వివరించారు. భారతదేశం కూడా అలాంటి కార్యక్రమాలను పరిశీలించవచ్చని, అయితే ప్రజాస్వామ్య వ్యవస్థలో వాటిని అమలు చేసేటప్పుడు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. 'మనం ఇలాంటి కార్యక్రమాన్ని చేపడితే, అభిజీత్ దీప్కే లాంటి వాళ్లు వచ్చి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత కాదా? మనం సొంతంగా ఎందుకు చేసుకోవాలని ప్రశ్నిస్తారు. దురదృష్టవశాత్తూ ఇలాంటి వ్యక్తులు వచ్చి మన ఆలోచనలను గందరగోళానికి గురిచేస్తారు' అని గోయల్ వ్యాఖ్యానించారు చైనాలో విదేశీ ప్రతిభావంతులను తిరిగి రప్పించే కార్యక్రమాలపై గోయల్ మాట్లాడుతూ, అక్కడి వ్యవస్థకు, భారత ప్రజాస్వామ్యానికి మధ్య తేడా ఉందని పేర్కొన్నారు . చైనాలో ప్రభుత్వ విధానాల దుర్వినియోగంపై ప్రజలు భయపడే పరిస్థితులు ఉండవచ్చని, భారత్‌లో మాత్రం అలాంటి పథకాలను అమలు చేసేటప్పుడు ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి మధ్య ఉన్న తేడాను గుర్తించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

## కశ్మీరీలను రక్షిస్తోంది పాకిస్థానే..

**జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఫరూఖ్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు**



**శ్రీనగర్, అక్టోబరు 24 : మీడియా టుడే**

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ) పార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై కశ్మీర్ సమస్యను పదేపదే ప్రస్తావిస్తున్న పాకిస్థానే.. జమ్మూకశ్మీర్ ప్రజలను రక్షిస్తోందని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. భారత ప్రభుత్వం తనకున్న సమస్యల వల్ల కశ్మీరు అంశంలో మౌనంగా ఉండిపోతుందని ఆరోపించారు. బారాముల్లాలో పార్టీ కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఫరూఖ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎందుకు ఆశిస్తున్నారని, న్యాయం కావాలన్నా, హక్కులు సాధించుకోవాలన్నా పోరాటం చేయాల్సిందేనని పార్టీ శ్రేణులతో అబ్దుల్లా అన్నారు. ఇక, ముస్లింలే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న కూల్చివేతలకు వ్యతిరేకంగా ముస్లింలంతా ఏకమవ్వాలని ఫరూఖ్ అబ్దుల్లా పిలుపునిచ్చారు. మరోపక్క, ఫరూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఫరూఖ్ అబ్దుల్లా దేశ ప్రజలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పాకిస్థాన్‌కు వెళ్లిపోవాలని జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు సత్ శర్మ డిమాండ్ చేశారు. ఫరూఖ్ ఇదే తరహా వ్యాఖ్యలు పాకిస్థాన్‌లో ఉండి చేయగలరా? అని ప్రశ్నించారు.

మీడియా టుడే
ఆదివారం, అక్టోబర్ 25, 2026

# అప్పు వసూలు పేరుతో ప్రాణాలతో చెలగాటమా?

**లోన్ యాప్‌లు, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల రికవరీ వేధింపులను అరికట్టాలి**

**అక్రమ యాప్‌ల తొలగింపు, నిధుల మూలాలపై విచారణ, బాధ్యులపై కఠిన చర్యలకు న్యాయవాది వి. రవికృష్ణ డిమాండ్**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 24: రుణ వసూలు పేరుతో ప్రజలను బెదిరించడం, అవమానించడం, వారి కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేయడం ఆమోదయోగ్యం కాదని న్యాయవాది, సామాజిక కార్యకర్త వి. రవికృష్ణ అన్నారు. రికవరీ వేధింపులతో సంబంధం ఉందనే ఆరోపణలతో వెలుగులోకి వస్తున్న మరణాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వ్ బ్యాంక్ తీవ్రంగా పరిగణించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. "అప్పు చెల్లించడంలో విఫలమైనంత మాత్రాన మనిషి జీవించే హక్కును, గౌరవాన్ని, వ్యక్తిగత గోప్యతను కోల్పోడు. రుణం ఇచ్చిన సంస్థకు చట్టబద్ధంగా వసూలు చేసుకునే హక్కు ఉంటుంది. కానీ బెదిరింపులతో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసే అధికారం ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు.

**(1) రిజిస్ట్రేషన్ ఉందంటే వేధింపులకు అనుమతి ఉన్నట్లా?**

ఆర్బీఐ =దీ× రిజిస్ట్రేషన్, బ్యాంకింగ్ లైసెన్స్ లేదా యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉండటం ఏ సంస్థకూ చట్టానికి అతీతమైన అధికారాన్ని ఇవ్వవని రవికృష్ణ పేర్కొన్నారు. రికవరీ బాధ్యతను ఏజెన్సీకి అప్పగించి, వేధింపులు జరిగినప్పుడు తమకు సంబంధం లేదని రుణదాతలు తప్పించుకోవడం తగదన్నారు. రుణదాత, యాప్ నిర్వాహకుడు, రికవరీ ఏజెన్సీ పాత్రలను పరిశీలించి బాధ్యత నిర్ధారించాలని కోరారు.

**(2): నిబంధనలు కాగితాలకే పరిమితం కాకూడదు**

=దీ× రికవరీ నిబంధనలు బెదిరింపులు, బహిరంగ అవమానం, కుటుంబ సభ్యులు--స్నేహితుల గోప్యతకు భంగం, బెదిరించే లేదా అజ్ఞాత కాల్స్, పదేపదే ఫోన్ చేసి వేధించడం వంటి చర్యలను నిషేధిస్తున్నాయని తెలిపారు. సంబంధిత నిబంధనలు వర్తించే బకాయి రుణాల వసూలు కోసం ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 7 గంటల తరువాత కాల్స్ చేయకూడదన్నారు. "అనుమతించిన సమయంలో కాల్ చేసినంత మాత్రాన దూషించడం చట్టబద్ధం కాదు. బకాయిల వివరాలు చెప్పడం వేరు; వ్యక్తిని, కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం వేరు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు నమోదు నుంచి చర్య వరకు స్పష్టమైన జవాబుదారీతనం ఉండాలి" అని అన్నారు.

**(3): పెద్ద సంస్థలకు మినహాయింపు ఉండకూడదు**

బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్ సహా అన్ని బ్యాంకులు, చీదీఖీజల రికవరీ సిబ్బందిపై వచ్చే ఫిర్యాదులను స్వతంత్రంగా విచారించాలని కోరారు. సంస్థ పేరు, వ్యాపార పరిమాణం, ఆర్థిక బలం ఆధారంగా విచారణలో తేడా ఉండకూడదన్నారు. ప్రతి ఆరోపణను ఆధారాల ప్రకారం పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**(4): అక్రమ లోన్ యాప్‌లను వెంటనే అరికట్టాలి**

అనధికారిక రుణాలు, తప్పుడు సంస్థ వివరాలు, వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం, బ్లాక్‌మెయిల్, చట్టవిరుద్ధ వసూళ్లకు పాల్పడే యాప్‌లపై అత్యవసర తనిఖీలు చేపట్టాలని కోరారు. వర్తించే చట్టపరమైన ప్రక్రియను అనుసరించి +శీశీస్త్రశ్రీవ ూశ్రీ్ఖఎ స్టీశీతీవతోపాటు ఇతర వేదికల నుంచి వాటిని వెంటనే నిలిపివేయించాలని లేదా తొలగించాలని డిమాండ్ చేశారు. యాప్‌ను తొలగించడంతోనే చర్య ముగియకూడదని, నిర్వాహకుల వివరాలు, రుణ--చెల్లింపు రికార్డులు, డిజిటల్ ఆధారాలను భద్రపరచాలని అన్నారు. అదే నిర్వాహకులు కొత్త పేర్లతో ప్రజలను మళ్లీ చేరుకోకుండా పర్యవేక్షణ ఉండాలన్నారు.

**(5): నిధుల మూలాలు, అసలు నియంత్రణపై విచారణ జరగాలి**

యాప్ వెనుక ఉన్న అసలు రుణదాత ఎవరు? రుణాలు ఇచ్చేందుకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? వసూలైన డబ్బు ఏ ఖాతాలకు వెళ్తోంది? సంస్థలను వాస్తవంగా నియంత్రిస్తున్నది ఎవరు? అనే అంశాలపై సమగ్ర ఆర్థిక పరిశీలన జరపాలని కోరారు. విదేశీ పెట్టుబడులు లేదా లావాదేవీలు ఉన్నంత మాత్రాన అవి అక్రమమని చెప్పలేమని, అయితే అవసరమైన అనుమతులు, నివేదికలు, నిధుల వినియోగం, అసలు లబ్ధిదారుల వివరాలను పరిశీలించి ఉల్లంఘనలకు ఆధారాలు లభిస్తే సంబంధిత చట్టాల కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**(6): వడ్డీ పేరుతో అప్పుల ఊబి సృష్టించకూడదు**

ప్రకటించిన రుణ మొత్తానికి, చేతికి అందిన మొత్తానికి, తిరిగి చెల్లించాల్సిన మొత్తానికి మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా చూపించాలని అన్నారు. వార్షిక సమగ్ర రుణ వ్యయం---ూ్రూ=, ముందస్తు కోతలు, ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర చార్జీలు, జరిమానాలు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దాచిన చార్జీలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, పాత అప్పు తీర్చేందుకు పదేపదే కొత్త అప్పులు ఇచ్చే విధానాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు. మొత్తం రుణ వ్యయంపై సమర్థవంతమైన పరిమితులు, నిజమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి భరించగలిగే వాయిదాలు, రుణ పునర్వ్యవస్థీకరణ అవకాశాలు కల్పించాలని సూచించారు.

**(7): మరణాలపై విచారణలో సంస్థల పాత్రనూ పరిశీలించాలి**

రికవరీ వేధింపులతో సంబంధం ఉందనే ఆరోపణలు వచ్చిన ప్రతి మరణంపై నిష్పక్షపాత విచారణ జరపాలని కోరారు. కాల్ రికార్డులు, సందేశాలు, చెల్లింపుల వివరాలు, రికవరీ ఏజెన్సీ ఆదేశాలను సకాలంలో భద్రపరచాలన్నారు. ఏజెంట్లతోపాటు వేధింపులను ఆదేశించిన, ప్రోత్సహించిన లేదా తెలిసి అనుమతించిన అధికారుల పాత్రకు ఆధారాలు ఉంటే వాటినీ విచారించాలని అన్నారు. నేరానికి అవసరమైన అంశాలు నిర్ధారణ అయితే చట్టప్రకారం ప్రాసిక్యూషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.


**(8): బాధితులకు తక్షణ రక్షణ అందాలి**

వేధింపులు ఎదుర్కొంటున్నవారు స్క్రీన్‌షాట్లు, కాల్ రికార్డులు, రుణ పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, ఫోన్ నంబర్లు, చెల్లింపు డిమాండ్లను భద్రపరచాలని సూచించారు. అసలు రుణదాతకు, యాప్ నిర్వాహకులకు రాతపూర్వక ఫిర్యాదు చేయాలన్నారు. బెదిరింపులు, బ్లాక్‌మెయిల్, మార్ఫింగ్ ఫోటోలు లేదా ఇతర సైబర్ నేరాలపై వెంటనే పోలీసులను, ఏఎవతీషతీఅఎవ.స్త్రశీజ.అఅను ఆశ్రయించాలని తెలిపారు. ఆర్థిక సైబర్ మోసం జరిగితే 1930కు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. నేరంపై ఫిర్యాదు చేయడానికి 30 రోజులు వేచి ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రుణదాత సమాధానం సంతృప్తికరంగా లేకపోయినా, 30 రోజుల్లో సమాధానం రాకపోయినా వర్తించే అర్హతలు, నిబంధనలకు లోబడి ఎఐం.తీఎఆ.శీతీస్త్ర.అఅ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు చేసినంత మాత్రాన చెల్లుబాటయ్యే అప్పు రద్దు కాదని, చెల్లింపుల సమస్యకు రాతపూర్వక పరిష్కారం కోరాలని సూచించారు. "ఒక రికవరీ ఏజెంట్ వేధింపులు ఆపేందుకు మరో అధిక వ్యయంతో కూడిన అప్పు తీసుకోవాల్సిన పరిస్థితి ప్రజలకు రాకూడదు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు ఒంటరిగా బాధపడవద్దు. నమ్మకమైన వ్యక్తులకు చెప్పండి. సహాయం తీసుకోండి. ఏ అప్పుకన్నా మీ ప్రాణం విలువైనది" అని రవికృష్ణ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ =దీ×, కేంద్ర ఎలక్ట్రానిక్స్--ఐటీ మంత్రిత్వ శాఖ, హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ×4సీ, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి, ఫిర్యాదులపై నిర్ణీత గడువులో చర్యలు తీసుకునే వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. "రుణ వసూలు చట్టప్రకారం జరగాలి. మనిషి గౌరవాన్ని తాకట్టు పెట్టి కాదు. ప్రజల ప్రాణాలను కాపాడటం ప్రభుత్వాలు, నియంత్రణ సంస్థల అత్యవసర బాధ్యత" అని పేర్కొన్నారు.

# మనం మారకుండా సమాజాన్ని మార్చలేం

**మార్పు మనతోనే మొదలవ్వాలి.. మనమే అందరికీ ఆదర్శంగా నిలవాలి..!!**

**నీరు, విద్యుత్ పొదుపుపై జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి పిలుపు**




బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 24: 'మార్పు మనతోనే మొదలవ్వాలి.. మనమే అందరికీ ఆదర్శంగా నిలవాలి. నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు చెప్పే ముందు మనమే ఆచరించి చూపాలి" అని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. జలమండలి పరిధిలోని అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ వినియోగాన్ని కనీసం 20 శాతం తగ్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.(1): జలమండలి కార్యాలయాల్లో 20 శాతం నీరు, విద్యుత్ పొదుపు తప్పనిసరి(2): ఏసీల ఉష్ణోగ్రత 25 డిగ్రీల సెల్సియస్ వద్దే ఉంచాలి(3): సాయంత్రం 5 గంటల తర్వాత ఏసీల వినియోగం నిలిపివేయాలి(4): ఏసీల నుంచి వెలువడే నీటిని సేకరించి పునర్వినియోగించాలి(5): నీటి లీకేజీలను వెంటనే అరికట్టాలి.. అనవసర విద్యుత్ వినియోగాన్ని నియంత్రించాలి(6): పొదుపు చర్యల అమలుపై అధికారులదే బాధ్యత.. నిర్లక్ష్యాన్ని సహించేది లేదు(7): పొదుపులో ముందున్న వారికి ప్రశంసాపత్రాలు అందజేస్తారు రానున్న ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణకు అత్యం ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాలంటే ముందుగా జలమండలి కార్యాలయాల్లోనే ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ పొదుపునకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. లిఏసీల వినియోగంపై ప్రత్యేక నియంత్రణ:లిఅన్ని కార్యాలయాల్లో ఎయిర్ కండిషనర్ల ఉష్ణోగ్రతను తప్పనిసరిగా 25 డిగ్రీల సెల్సియస్ వద్ద ఉంచాలని ఎండీ ఆదేశించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశారు. అత్యవసర నిర్వహణ అవసరాల కోసం సంబంధిత ఉన్నతాధికారుల ప్రత్యేక అనుమతి ఉన్న సందర్భాల్లో మాత్రమే మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఏసీల నుంచి వెలువడే నీటిని వృథాగా పోనివ్వకుండా సేకరించి, మొక్కల పెంపకం, శుభ్రత, ఇతర తాగునీరు అవసరం లేని పనులకు పునర్వినియోగించాలని సూచించారు. లినీటి లీకేజీలకు తక్షణమే అడ్డుకట్ట:లికార్యాలయ భవనాలు, మరుగుదొడ్లు, పైప్‌లైన్లు, నల్లాలు, నీటి నిల్వ ట్యాంకులు, ఇతర ప్రాంతాల్లో లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు వృథా కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనవసర విద్యుత్ వినియోగాన్ని నియంత్రించాలి:కార్యాలయాల్లో అవసరం లేని సమయాల్లో లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్లు, ఇతర విద్యుత్ పరికరాలను తప్పనిసరిగా ఆఫ్ చేయాలని ఎండీ ఆదేశించారు. ముఖ్యంగా కార్యాలయ సమయాలు ముగిసిన తర్వాత అనవసర విద్యుత్ వినియోగం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి విద్యుత్ పొదుపును వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పొదుపు లక్ష్యాలపై నిరంతర పర్యవేక్షణ:ప్రతి కార్యాలయంలో నీరు, విద్యుత్ వినియోగ వివరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఎండీ ఆదేశించారు. గత వినియోగంతో పోల్చి కనీసం 20 శాతం పొదుపు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నిబంధనల అమలుకు సంబంధిత కార్యాలయ అధికారులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నీరు, విద్యుత్ వృథా విషయంలో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, పొదుపు చర్యల అమలులో ఎలాంటి అలసత్వానికి తావులేదని హెచ్చరించారు. పొదుపు మన నుంచే ప్రారంభం కావాలి:నీటి పొదుపు కేవలం ప్రచార కార్యక్రమంగా మిగిలిపోకూడదని, జలమండలి వ్యవస్థలోనే ఆచరణలో కనిపించాలని ఎండీ పేర్కొన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి నీరు, విద్యుత్ సంరక్షణను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. చిన్నచిన్న పొదుపు చర్యలను ప్రతి ఉద్యోగి నిత్య అలవాటుగా మార్చుకుంటే గణనీయమైన నీరు, విద్యుత్ ఆదా సాధించవచ్చన్నారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి 20 శాతం పొదుపు లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. మనం మారకుండా సమాజాన్ని మార్చలేం.. మనం ఆచరించకుండా ఇతరులకు చెప్పలేం. అందుకే నీరు, విద్యుత్ పొదుపులో మార్పు ముందుగా మన కార్యాలయాల నుంచే ప్రారంభం కావాలి.. అని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. పొదుపులో ముందున్న వారికి ప్రశంసాపత్రాలు:నీరు, విద్యుత్ పొదుపు చర్యలను సమర్థవంతంగా అమలు చేసి, నిర్దేశించిన 20 శాతం లక్ష్యాన్ని సాధించిన కార్యాలయాలను గుర్తించి ప్రోత్సహిస్తామని ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ప్రతి నెలా నీరు, విద్యుత్ సంరక్షణలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ప్రశంసాపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. పొదుపు చర్యల అమలులో ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించి, ప్రతి జలమండలి కార్యాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని సూచించారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం

**బూత్ స్థాయి ఏజెంట్లకు పలు సూచనలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే

అక్టోబర్ 24 న్యూస్: మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖు=) గారి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ూ×= ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ యాదయ్య గారు, ఖు= గారి పీఏ రవీందర్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి ఏజెంట్లకు (దీూూలు) ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పలు సలహాలు, సూచనలు అందించారు. అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమని, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

# సునీల్ బన్సల్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం

**తెలంగాణలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తాం: కొలన్ శంకర్ రెడ్డి**

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే



అక్టోబర్ 24 న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ శ్రీ సునీల్ బన్సల్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి. రాజభూపాల్ గౌడ్‌తో కలిసి బీజేపీ తెలంగాణ కోఆపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మాజీ సింగల్విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సునీల్ బన్సల్‌కు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. సునీల్ బన్సల్ నాయకత్వం, దిశానిర్దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని అన్నారు. తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేస్తూ, పార్టీని అధికార దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. "కార్యకర్తలే పార్టీకి బలం.. ప్రజాసేవే మా లక్ష్యం" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లికార్జున, సత్య, అర్జున్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డితో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా
# కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలి

**చిగిరింత నరసింహారెడ్డి**

**మీర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్‌ఏల సమన్వయ సమావేశం**

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే అక్టోబర్ 24



న్యూస్: మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్‌ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్--మీర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల (దీూూ) సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చిగిరింత నరసింహారెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ పరిధిలో అర్హులైన ఓటర్లను గుర్తించి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సిద్ధల శ్రీశైలం, ఎస్‌ఐఆర్ కోఆర్డినేటర్లు చిక్కుళ్ల శివప్రసాద్, గుల్షన్, మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, సిద్ధల దశరథ, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, నిమ్మల వెంకటేష్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, అక్కి ఈశ్వర్, దీక్షిత్, పోరెడ్డి సురేందర్ రెడ్డి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

**నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్**

**భగత్‌సింగ్ నగర్‌లో కాంగ్రెస్ నాయకుల సమావేశం**

**సామ రామ్మోహన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పిలుపు**

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే
అక్టోబర్ 24 న్యూస్



: మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కెఎల్‌ఆర్, టీపీసీసీ సభ్యులు డీబీఆర్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి పట్టభద్రుల ఓటర్లను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని నాయకులు, బీఎల్‌ఏలకు సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించి, అర్హులైన పట్టభద్రులెవరూ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు. అలాగే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ డివిజన్ మాజీ అధ్యక్షుడు చిక్కుల శివప్రసాద్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, జిల్లా అధికార ప్రతినిధి గుల్షన్, డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, మాజీ వార్డు సభ్యుడు జంగారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యూనుస్, సీనియర్ నాయకులు నయీమ్ భాయ్, జనార్దన్ గౌడ్, అజీజ్, ఆసిఫ్, అప్పారావు, రాజశేఖ్, రమేష్, మహిళా నాయకులు అరుణ, సంగీత, రాధిక, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు. హెడ్‌లైన్‌ను మరింత ప్రభావవంతంగా మార్చండివార్తను సంక్షిప్తంగా పునర్రచించండిపరిచయ పేరాలను మరింత స్పష్టంగా క్రమబద్ధీకరించండి

# సైబర్ నేరగాళ్ల మ్యూల్ ఖాతాలపై పోలీసుల కొరడా

**కమీషనరేట్ వ్యాప్తంగా 29 కేసులు నమోదు, 88 మందిపై చర్యలు**

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 24 :




సైబర్ మోసాలకు వినియోగించే మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై పోలీసులు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు చేపట్టారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దర్యాప్తులో ఉన్న సైబర్ క్రైమ్ కేసులకు సంబంధించి నమోదైన వివరాలను సీపీ గౌష్ ఆలం వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 29 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా, వీటిలో మొత్తం 122 మందిని నిందితులుగా గుర్తించారు. వీరిలో 89 మందికి సంబంధించి అరెస్టులు లేదా చట్టపరమైన నోటీసులు జారీ చేయడం పూర్తి కాగా, మిగిలిన 33 మంది నిందితుల అరెస్ట్ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని సీపీ తెలిపారు. పోలీస్ స్టేషన్ల వారీగా వివరాలు: కరీంనగర్ 1 టౌన్: 6 కేసులు, 20 మంది నిందితులు 13 మందిపై చర్యలు, 7 పెండింగ్, కరీంనగర్ 2 టౌన్: 5 కేసులు, 26 మంది నిందితులు 16 మందిపై చర్యలు,10 పెండింగ్, కరీంనగర్ 3 టౌన్: 2 కేసులు, 12 మంది నిందితులు 10 మందిపై చర్యలు, 2 పెండింగ్, కరీంనగర్ రూరల్: 1 కేసు, 6 నిందితులు, 1 పై చర్యలు, 5నిందితులు అరెస్ట్ పెండింగ్ జమ్మికుంట టౌన్: 3 కేసులు, 15 మంది నిందితులు 11 మందిపై చర్యలు, 4 పెండింగ్, హుజూరాబాద్ టౌన్: 2 కేసులు, 10 మంది నిందితులు 9 మందిపై చర్యలు, 1 పెండింగ్, కొత్తపల్లి: 2 కేసులు, 5 గురు నిందితులు అందరిపై చర్యలు పూర్తి. మానకొండూరు: 2 కేసులు,3 నిందితులు 1 చర్యలు పూర్తి, 2 పెండింగ్, చొప్పదండి: 1 కేసు,5 నిందితులు అందరిపై చర్యలు పూర్తి. ఇల్లందకుంట: 1 కేసు, 5 నిందితులు అందరిపై చర్యలు పూర్తి)శ్రీ, గంగాధర: 1 కేసు,6 నిందితులు అందరిపై చర్యలు పూర్తి, ఎల్.ఎం.డి. కాలనీ: 1 కేసు, 7 గురు నిందితులు 6 గురు పై చర్యలు, 1 పెండింగ్, సైదాపూర్: 1 కేసు,1 నిందితుడు చర్యలు పూర్తి. వీణవంక: 1 కేసు,1 నిందితుడు అరెస్ట్ పెండింగ్, కేశవపట్నం-రామడుగు: ఎటువంటి కేసులు నమోదు కాలేదు. పోలీసుల హెచ్చరిక:తమ బ్యాంక్ ఖాతాలను, ఏటీఎం కార్డులను, లేదా ఓటీపీలను ఇతరులకు అద్దెకు ఇవ్వడం గానీ, కమీషన్ల ఆశ చూపి చేసే లావాదేవీలకు వినియోగించడానికి ఇవ్వడం గానీ నేరమని పోలీసులు స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లకు సహకరించే ఖాతాదారులను కూడా చట్టపరంగా నేరంలో భాగస్వాములుగానే పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాభవన్‌లో టీపీసీసీ కీలక సమావేశం

**పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ సవాళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి: సీఎం రేవంత్ రెడ్డి**

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూ
। రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే



అక్టోబర్ 24 న్యూస్: ప్రజాభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో సంభవించే అవకాశం ఉన్న వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగం ఎదుర్కొనే సవాళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన విధివిధానాలపై డీసీసీ అధ్యక్షులు, పార్టీ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వివరించారు. అలాగే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చొరవ చూపాలని, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

## సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు బందారపు అంజయ్య మృతి తీరని లోటు - యానాల దామోదర్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 24**





యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ అంజయ్య అకాల మరణం లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. కామ్రేడ్ అంజయ్య పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ అంజయ్య పేద కుటుంబంలో పుట్టినప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ –సిపిఐ సిద్ధాంతాలకు ఆకర్షితులై పులిపలుపుల రామ లక్ష్మయ్య, ఖాజా మైనుద్దీన్, నీలం చెన్నయ్య గారాలతో కలసి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. పదవుల కోసం ఆశపడకుండా పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసినారు అతని మృతి కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని అతని మృతి పట్ల జిల్లా కమ్యూనిస్టు పార్టీ తరపున జోహార్లు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, శాఖ కార్యదర్శి పులిపలుపుల మల్లేశం, అంబటి అంజయ్య, తాలుకా యాదయ్య, గుండె గాని అంజయ్య, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, పైల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన భీమిడి శైలజ లింగారెడ్డిలు

**మీడియా టుడే వలిగొండ**

**అక్టోబర్ : 24**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల శివాజీ తాతగారైన మీసాల పెద్ద నర్సింహా మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమిడి శైలజ లింగారెడ్డిలు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భీమిడి శైలజ లింగారెడ్డిల సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5,000/ – రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు, వలిగొండ గ్రూజూ డైరెక్టర్ బంగారి మహిపాల్, మీసాల యాదయ్య, కందుకూరి శ్రీకాంత్, మీసాల ప్రసాద్, కందుకూరి వంశీ, మీసాల రామకృష్ణ, పల్లెర్ల శ్రీకాంత్ , మీసాల ఈశ్వరయ్య, శివ, బంగారి నర్సింహా, మీసాల శ్రీను, నరేష్, నవీన్ , పల్లెర్ల శ్రీను, బంగారి పెద్ద నర్సింహా, కిన్నెరి బిక్షపతి తది తరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో కలెక్టర్, జెడ్పీ సీఈవో, పీడీ పర్యటన

### ఏలినో ప్రభావాలపై ఉపాధి కూలీలకు అవగాహన

**వర్ధన్నపేట అక్టోబర్ 24, మీడియా టుడే**



వరంగల్ జిల్లా కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీఆర్డీఏ పీడీ అధికారులు వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీని సందర్శిం చారు. ఈ సందర్భంగా విబి రాంజీ పథకం కింద ఉపాధి పనులకు కూలీలందరూ హాజరుకావాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఏలినో ప్రభావం వల్ల కలిగే నష్టాలు, వాటి ప్రభావాలను ఎదుర్కొనే అంశాలపై కూలీలకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా భవనం, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులను అధికారులు పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీడీవో, ఏపీవో, ఈసీ, పీఆర్ఏఈ, పంచాయతీ కార్యదర్శి (పీఎస్), వీవో, అంగన్‌వాడీ టీచర్ (ఏడబ్ల్యూటీ), ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ భూసేకరణపై ఆర్డీవో పరిశీలన

### పరిహారం పూర్తిగా చెల్లించాలని రైతుల విజ్ఞప్తి



**పర్వతగిరి అక్టోబర్ 24, మీడియా టుడే**

పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించి వరంగల్ ఆర్డీవో సుమ శనివారం గ్రామానికి వచ్చి రైతుల భూములను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గతంలో భూములు కోల్పోయిన రైతులకు అవార్డు ప్రకటించి కొంతమేర పరిహారం మాత్రమే చెల్లించారని, మిగిలిన డబ్బులు ఇప్పటివరకు అందలేదని రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరికొంతమంది రైతులు తమ భూములకు న్యాయమైన బహిరంగ మార్కెట్ ధర ప్రకారం నాలుగు రెట్ల పరిహారం చెల్లించాలని కోరారు. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.ఇదిలా ఉండగా, గతంలో అవార్డు పరిహారం తీసుకున్న రైతుల భూముల్లో ఉన్న పంటలను తొలగించి భూములను చదును చేస్తామని అధికారులు చెప్పడంతో రైతులు పంట నష్టపరిహారం అంశాన్ని ప్రస్తావించారు. పంటలు కోల్పోతున్నందున ఎకరానికి లక్ష రూపాయలకు పైగా నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిహారం అందేలా చూస్తానని ఆర్డీవో తెలిపినట్లు రైతులు పేర్కొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

### బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్

**పర్వతగిరి,అక్టోబర్ 24, మీడియా టుడే**



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన డిప్లొమా పూర్తి చేసిన వారు ఫారం–18 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభమైన నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీగా పేర్కొన్నారు.కావాల్సిన పత్రాలు:ఓటరు గుర్తింపు కార్డు డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్‌పాస్‌పోర్ట్ సైజు ఫొటోమొబైల్ నంబర్‌అర్హతలు, నమోదు విధానం, అవసరమైన వివరాల కోసం తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ప్ట్రజూం://ఎవశేవశ్రీఖఅస్ట్రుఱుు.అఱఎ.అఅ? ను సందర్శించాలని కుడికాల శ్రీధర్ సూచించారు.

## నూతన టిఫిన్స్ మీల్స్ రెస్టారెంట్ ప్రారంభం

**వర్ధన్నపేట, అక్టోబర్ 24, మీడియా టుడే**



వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండా సమీపంలో, హెచ్‌పీ పెట్రోల్ పంపు పక్కన ఆంగోత్ పాల్ సింగ్‌కు చెందిన నూతన టిఫిన్స్ ఉ మీల్స్ రెస్టారెంట్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 3వ డివిజన్ మున్సిపల్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 11వ డివిజన్ మున్సిపల్ కౌన్సిలర్ సిలివేరు కుమారస్వామి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, జిల్లా నాయకులు తుమ్మల యాకయ్య, ఆంగోత్ బిక్షపతి, భూక్యా రామ్ తదితరులు పాల్గొని రెస్టారెంట్ యజమాని ఆంగోత్ పాల్ సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రెస్టారెంట్ అభివృద్ధి చెందాలని, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించాలని వారు ఆకాంక్షించారు

## నీటిని వృథా చేయకండి

### కుంభి సర్పంచ్ విజయ్ కుమార్

**- వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం.ఉంది.**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కుంభి గ్రామ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్.**

**అక్టోబర్ 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**




నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని కుంభి గ్రామ పంచాయతీ సర్పంచ్ హల్దే విజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి ప్రాముఖ్యతను గుర్తించి, భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.భారతదేశంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు పూర్తిస్థాయిలో నిండలేదని పేర్కొన్నారు. వర్షాలు తక్కువగా పడటం వల్ల భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రాబోయే వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ప్రజలు నీటి సంరక్షణకు సహకరించాలని కోరారు.గ్రామంలోని ప్రతి కుటుంబం నీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, కుళాయిల ద్వారా నీరు వృథాగా పోకుండా చూసుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఇంటి అవసరాలకు వినియోగించే నీటిని జాగ్రత్తగా వాడుకోవడంతో పాటు, ఇతరులకు కూడా నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు.నీరు ఉంటేనే జీవనం.. నీటి పొదుపే భవిష్యత్తుకు భరోసా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని హల్దే విజయ్ కుమార్ పేర్కొన్నారు. నేటి నుంచే నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, గ్రామంలో నీటి వృథాను అరికట్టి రాబోయే వేసవిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని కోరారు.

## ఫామ్ పాండ్ పనులను పరిశీలించిన కలెక్టర్ సత్య శారదాదేవి

### ఎల్నినో ప్రభావం నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.



పర్వతగిరి, అక్టోబర్ 24
మీడియట్ టుడే

ఎల్నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశాల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి సూచించారు. శనివారం పర్వతగిరి మండలం సోమారం గ్రామంలోని నల్లకుంట తండాలో విబిజి రామ్ జీ పథకం కింద చేపట్టిన ఫామ్ పాండ్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించేందుకు వర్షపు నీటిని సంరక్షించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రైతులు విబిజి రామ్ జీ పథకం ద్వారా ఫామ్ పాండ్లను ఏర్పాటు చేసుకొని, వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీలు అధిక సంఖ్యలో ఉపాధి పనులకు హాజరై పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వసంత, డీఆర్‌డీఓ నాగపద్మజ, పర్వతగిరి ఎంపీడీఓ శంకర్ నాయక్, ఏపీఓ సుశీల్ కుమార్, సోమారం సర్పంచ్ శ్రీనివాస్, ఈసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ అన్వేష, పంచాయతీ కార్యదర్శి మమత, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, రైతులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### ప్రమాద ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలి

### రహదారి భద్రతపై కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక దృష్టి

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 24:**



**జీరో ఫటాలిటీ డిస్ట్రిక్ట్ - ్ఖీణ**

కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ సంయుక్త పరిశీలన

సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాద మరణాలను తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రమాద రహిత ( జీరో ఫటాలిటీ డిస్ట్రిక్ట్ –్ఖీణ ) కార్యక్రమంలో భాగంగా శనివారం జాతీయ రహదారి 65పై పటాన్‌చెరు నుంచి దిగ్వాల్ కూడలి వరకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, జాతీయ రహదారులు, రహదారులు--భవనాలు, పోలీసు, రవాణా శాఖల అధికారులతో కలిసి పటాన్‌చెరు నుంచి జహీరాబాద్ మార్గంలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాద స్థలాలను పరిశీలించారు.ంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరిచి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ఎత్తైన విద్యుద్దీపాలు, హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పటాన్ చెరువు బస్టాప్ ప్రాంతంలో పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలని, కంది చౌరస్తా వద్ద రహదారి అంచులను సూచించే గుర్తులు ఏర్పాటు చేసి, రహదారి స్పష్టంగా కనిపించేలా విద్యుద్దీపాల సదుపాయం కల్పించాలని సూచించారు. పోతిరెడ్డి పల్లి చౌరస్తా వద్ద రాకపోకల రద్దీని తగ్గించడంతో పాటు, బస్సుల నుంచి దిగే ప్రయాణికులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రహదారిపై వాహనాల వేగాన్ని తగ్గించే రంబుల్ స్ట్రిక్స్ ,స్పీడ్ బ్రేక్స్ ,వాహనాల వేగాన్ని గుర్తించే పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకర మలుపులు, ఇరుకైన రహదారుల వద్ద ముందస్తు హెచ్చరికలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారి పై వాహనాల అధిక వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద రహిత జిల్లా లక్ష్యంగా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, సూచించారు. రాకపోకల నియంత్రణ, వాహనదారుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తించిన లోపాలను త్వరితగతిన పరిష్కరించి, చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని బాధ్యతాయుత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి లలితా దేవి, రహదారులు--భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు రవీందర్, డి టి ఓ వాసు, ఏ ఎమ్ వి ఐ గౌతమ్, సంగారెడ్డి, పటాన్‌చెరు ఉప పోలీసు అధికారుల బృందాల అధికారులు, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అటవీ సరిహద్దు వివాదాలు పరిష్కరించి భూముల ఆర్ సర్వేను వేగవంతం చేయాలి

**రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ.**

**రైతులకు ముందస్తు సమాచారం ఇచ్చి ఆర్ సర్వే చేపట్టాలి.**

**భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ సమీక్ష.**



**ములుగు జిల్లా అక్టోబర్24(మీడియా టుడే)**

అటవీ సరిహద్దు వివాదాలను పరిష్కరించి, భూముల ఆర్ సర్వే పనులను వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచించారు.శనివారం భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూముల ఆర్ సర్వే పురోగతి, బృందాల ఏర్పాటు, అటవీ సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా లోకేశ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ సర్వే పనులు సక్రమంగా సాగేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అటవీ సరిహద్దు వివాదాలను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్ సర్వే చేపట్టే ముందు సంబంధిత రైతులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న రైతులకు కూడా వారి భూముల్లో సర్వే నిర్వహించే తేదీలను ముందుగానే తెలియజేసి, వారు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్ సర్వే సందర్భంగా క్షేత్రస్థాయి రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఆర్ సర్వే పనులకు అవసరమైన అదనపు రోవర్ పరికరాలను ప్రభుత్వం తగిన సంఖ్యలో సమకూరుస్తుందని తెలిపారు. భూ భారతి తరహాలో ఆర్ సర్వే కోసం ప్రత్యేకంగా కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. సిబ్బంది, పరికరాలను సమర్థంగా వినియోగించుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, సర్వే, భూ రికార్డుల శాఖ సహాయ సంచాలకులు కిషన్ ప్రసాద్, డివ్యూటీ తహసీల్దార్లు నితీష్, మల్లేశ్వర్‌రావు, సర్వేయర్ గుణవంత్‌రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ప్రమాదాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరం.

**ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్లు, డైరెక్టర్ల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి**

**కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల యాజమాన్యాలు**

**సరాక, సిగాచి ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలి**

**బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు:-మెట్టు శ్రీధర్**

**రాష్ట్ర కార్యదర్శి... రాష్ట్ర యువజన సంఘాల సమితి తెలంగాణ రాష్ట్రం**




**సంగారెడ్డి జిల్లా ,మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 24.**

ఫార్మా, రసాయన పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై ప్రభుత్వ యంత్రాంగం, ఫ్యాక్టరీస్, లేబర్ శాఖల నిర్లక్ష్య వైఖరిపై నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్‌గోపాల్ యాదవ్, యువజన సంఘాల సమితి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్ సింగ్, మనీష్‌లతో కలిసి సరాక లాబొరేటరీస్ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు.

**కార్మికుల ప్రాణాలకు భరోసా ఏది?**

ఇటీవల సరాక లాబొరేటరీస్‌లో చోటుచేసుకున్న క్లోరోఫార్మ్ లీకేజీ ప్రమాదం, గతంలో పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత కారణంగా కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. సరాక లాబొరేటరీస్‌లో క్లోరోఫార్మ్ లీకై ఇద్దరు కార్మికులు మరణించగా, మరో ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని తెలిపారు.భోపాల్ గ్యాస్ దుర్ఘటనను తలపించే స్థాయిలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. సిగాచి, సరాక, గడ్డపోతారం పారిశ్రామిక ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ లోపాలు, అనుమతులకు మించి ఉత్పత్తి, రియాక్టర్ల పేలుళ్లు వంటి ఘటనలు పునరావృతమవుతున్నా ఫ్యాక్టరీస్ శాఖ తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయని ఆరోపించారు. సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ద్వారా వివరాలు కోరినా అధికారులు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

**ఖాళీ పోస్టులతో పర్యవేక్షణ ఎలా?**

ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతాల్లో ఒకటైన ఇక్కడ ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్‌లో వినతిపత్రం స్వీకరించడానికి కూడా అధికారి అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. డైరెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది కొరత కారణంగా పరిశ్రమల పర్యవేక్షణ బలహీనపడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కంపెనీ యాజమాన్యాలు కార్మికుల భద్రతను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫ్యాక్టరీస్ శాఖలోని ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**పరిహారం హామీలు అమలు చేయాలి:**

సిగాచి ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, ఇన్సూరెన్స్ మొత్తాలను కలిపి కంపెనీలు కేవలం రూ.42 లక్షలు మాత్రమే చెల్లించాయని మెట్టు శ్రీధర్ ఆరోపించారు. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.సరాక ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.70 లక్షల పరిహారం ఇస్తామని చెప్పినప్పటికీ, గాయపడిన, శాశ్వత వికలాంగులుగా మారిన కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైద్య ఖర్చులు భరించలేక, ఉపాధి లేక బాధిత కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**కఠిన చర్యలు తీసుకోవాలి:- మెట్టు శ్రీధర్**

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పరిశ్రమల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే మూసివేత ఉత్తర్వులు ఇవ్వాలన్నారు.ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని, విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడిన కార్మికులకు పూర్తి వైద్య ఖర్చులతో పాటు జీవితాంతం పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్యాక్టరీస్ శాఖ అధికారులు ప్రతి ఏటా అన్ని పరిశ్రమల్లో ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌లు, మేజర్ యాక్సిడెంట్ హజార్డ్స్ (ఎం ఏ హెచ్) నిబంధనల అమలుపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమా?:**

అనంతరం ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నెహ్రూతో ఫోన్‌లో మాట్లాడినట్లు మెట్టు శ్రీధర్ తెలిపారు. కంపెనీ యాజమాన్యం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, తీవ్ర నిర్లక్ష్యం, లోపాల కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన స్పష్టం చేసినట్లు శ్రీధర్ వెల్లడించారు.బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు, పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికుల భద్రతకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మెట్టు శ్రీధర్ స్పష్టం చేశారు.

# సమాచార హక్కు చట్టం అమలుపై నిర్లక్ష్యం

**సమాచార బోర్డులు, సిటిజన్ చార్టర్లు కనిపించవ్ -నర్సంపేట మున్సిపాలిటీలో అధికారుల నిర్వాకం**

**.ప్రజా పాలన కాదు.. అధికారుల పాలన అంటున్న వినియోగదారుల మండలి**




**వరంగల్ /నర్సంపేట, అక్టోబర్ 24, మీడియా టుడే :** నర్సంపేట పురపాలక సంఘంలో సమాచార హక్కు చట్టం – 2005 అమలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. పారదర్శక పాలన కోసం తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన సమాచార బోర్డులు, సిటిజన్ చార్టర్లు ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ఇది ప్రజా పాలన కాదు, అధికారుల పాలనగా మారిందంటూ వినియోగదారుల మండలి బాధ్యులు తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. చట్టం ఏం చెబుతోంది?సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ శాఖకు సంబంధించిన 17 అంశాల సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి.1. సంస్థ నిర్మాణం, విధులు, బాధ్యతలు 2. అధికారులు, ఉద్యోగుల వివరాలు, వారి అధికారాలు 3. నిర్ణయాలు తీసుకునే విధానం 4. బడ్జెట్ కేటాయింపులు, ఖర్చు వివరాలు 5. పథకాల అమలు, లబ్ధిదారుల జాబితా 6. పౌర సేవలకు దరఖాస్తు చేసుకునే విధానం 7. అప్పీలేట్ అధికారి, పౌర సమాచార అధికారి (ౚా×ూా) వివరాలు వీటన్నింటినీ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో, ప్రతి వార్డులో ప్రజలకు కనిపించేలా బోర్డుల రూపంలో ఏర్పాటు చేయాలి.నర్సంపేటలో ఇదీ పరిస్థితి.. సుమారు 60 వేల జనాభా 30 వార్డులతో గత ఫిబ్రవరి 2026 లో ఎన్నికలు జరిగి ప్రమాణస్వీకారం చేసినను నేటికీ ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్ల సమాచారము నర్సంపేట పురపాలక సంఘములో ఎక్కడ కనిపించడం లేదు. పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజలకు సమాచార హక్కు చట్టం అనుసరించి పొందుపరచవలసిన సమాచారము కూడా కార్యాలయంలో కొరవడినది. పౌర సేవలు సిటిజన్ చార్టర్ చట్టబద్ధమైన సమాచారము పొందుపరచబడలేదు, పురపాలక సంఘంలో పనిచేయుచున్న అధికారులు, సిబ్బంది సమాచారం, ముఖ్యంగా పురపాలక సంఘ పరిధిలోని గ్రామాలు, వాటి విస్తీర్ణం, వాటి జనాభా సమాచారము కార్యాలయంలో పొందుపరచలేదనే విషయమును వినియోగదారుల మండలి అధ్యక్షుడు తండా సారంగపాణి ఆధ్వర్యంలో గత ఆగస్టు నెల 14న కార్యాలయంలో సందర్శించగా పైన పొందుపరిచిన సమాచారం లేదనే విషయాన్ని కమిషనర్ కు వాట్సాప్ మెసేజ్ ద్వారా సంస్థ నుంచి తెలియజేస్తూ కనీస సమాచారం కార్యాలయంలో పొందుపరచవలసినదిగా కోరారు. ఈ సందర్భంగా శనివారం నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వినియోగదారుల మండలి బాధ్యులు మాట్లాడుతూ నాడు కమిషనర్ కు చేసిన సూచనలు నేటికీ అమలు కాలేదని, ఇది ప్రజల పట్ల, ప్రజలచేత ఎన్నుకోబడిన కౌన్సిలర్ల పట్ల అధికారుల ఉదాసీనతను తీవ్రమైన విషయముగా భావిస్తున్నామని వినియోగదారుల మండలి బాధ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా పాదర్శకంగా సేవలందించవలసిన అధికారులు, పాలకులు బాధ్యతను విస్మరించినట్టుగా గోచరిస్తున్నదని, ప్రజలచే ఎన్నుకోబడిన పాలకులు, కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య చారి, తేరాల యుగంధర్, చిలువేరు కొమ్మాలు, పెండ్యాల సురేందర్, గుర్రం అరుణ, పెరుమాండ్ల కుమార్ రెడ్డి పాల్గొన్నారు.కౌన్సిలర్ల సమాచారమే గల్లంతుమున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డుల కౌన్సిలర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, వారి వార్డు పరిధి మ్యాప్‌లు ఎక్కడా ప్రదర్శించలేదు. తమ సమస్యల కోసం ఎవరిని సంప్రదించాలో తెలియక ప్రజలు తికమక పడుతున్నారు.విలీన గ్రామాలకు దిక్కేది?: మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల ప్రజలకు ఇప్పటికీ తమ గ్రామానికి ఏ వార్డు నంబర్ కేటాయించారు, ఆస్తి పన్ను ఎక్కడ కట్టాలి, ఏ పథకాలు వర్తిస్తాయి అనే సమాచారమే లేదు. సేవల చార్టు లేదుజనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఇంటి నిర్మాణ అనుమతులు, డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్ల కోసం ఎంత ఫీజు, ఎన్ని రోజుల్లో పని పూర్తవుతుంది అనే సిటిజన్ చార్టును ఏర్పాటు చేయలేదు. దీంతో సామాన్యులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది.వినియోగదారుల మండలి ఆగ్రహంఈ అంశంపై వినియోగదారుల మండలి బాధ్యులు మాట్లాడుతూ "ప్రభుత్వం ప్రజా పాలన అంటోంది కానీ నర్సంపేటలో జరుగుతున్నది అధికారుల పాలన. సమాచార హక్కు చట్టం వచ్చి 20 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ కనీస సమాచారాన్ని బోర్డులపై పెట్టలేని దుస్థితిలో మున్సిపాలిటీ ఉంది. ఇది చట్టాన్ని ఉల్లంఘించడమే. పారదర్శకత లేకపోవడం వల్లే అవినీతికి ఆస్కారం ఏర్పడుతోంది" అని ఆరోపించారు.కౌన్సిలర్లు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమ వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు, నిధుల వివరాలు తమకే తెలియడం లేదని, అధికారులు సమాచారం ఇవ్వడం లేదని కొందరు కౌన్సిలర్లు వాపోతున్నారు.ప్రజల డిమాండ్: 1. వెంటనే మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయం వద్ద, అన్ని వార్డుల్లో ౘ× సెక్షన్ 4(1)(బి) ప్రకారం సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి. 2. మున్సిపాలిటీ వెబ్‌సైట్‌లో కూడా తెలుగులో ఈ సమాచారాన్ని అప్‌డేట్ చేయాలి. 3. సమాచార హక్కు చట్టం అమలుపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. ప్రజలకు సమాచారం అందుబాటులోకి వచ్చినప్పుడే నిజమైన ప్రజా పాలన సాధ్యమవుతుంది.

# రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలి


**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు- పీఎం రాహత్ పథకం ద్వారా రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స.**

**పథకం అమలుకు అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా నమోదు కావాలి. -ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ప్రతి ప్రమాద కేసు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి.**

**ప్రతి ఆరోగ్యశ్రీ ఆసుపత్రి, సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వివరాలను మ్యాపింగ్ చేయాలి. -పీఎం రాహత్ పథకం సమర్థవంతమైన అమలుతో ఏటా రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధుల ఆదా.**

**ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుల ఆన్‌లైన్ నమోదు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారి. -రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలి.**

**ములుగు జిల్లా అక్టోబర్24(మీడియా టుడే)**
రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రాహత్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రమాద బాధితులకు చికిత్స ఖర్చుతో సంబంధం లేకుండా సమీపంలోని ఆసుపత్రుల్లో తక్షణ వైద్య సేవలు అందించాలని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితుల చికిత్స పథకం–2025 కింద పీఎం రాహత్ పథకం అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు, ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో కలిసి హాజరయ్యారు.పీఎం రాహత్ పథకం అమలు విధానం, ఆసుపత్రుల్లో బాధితులకు వైద్య సేవలు అందించే ప్రక్రియ, ప్రమాద వివరాల నమోదు, క్లెయిమ్‌ల ఆమోదం, నిధుల విడుదల తదితర అంశాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడికి వైద్య చికిత్స అందించడం అత్యంత కీలకమని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో తగిన చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రమాద బాధితులను చికిత్స ఖర్చుల గురించి ఆలోచించకుండా సమీపంలోని ప్రభుత్వ లేదా పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల వరకు చికిత్స ఖర్చును నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ఈ పథకం కింద చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల సంఖ్య తక్కువగా ఉందని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పథకం ప్రయోజనాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఆదేశించారు.పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏటా సుమారు రూ.100 కోట్ల వరకు ఆరోగ్యశ్రీ నిధులను ఆదా చేసే అవకాశం ఉందని తెలిపారు. ప్రమాద బాధితులకు మొదట పీఎం రాహత్ పథకం కింద నిర్దేశిత పరిమితి వరకు చికిత్స అందించాలని, ఆ పరిమితి దాటిన తర్వాత కూడా వైద్యపరంగా అవసరమైతే నిబంధనల ప్రకారం ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించి బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు.పథకం అమలుకు అన్ని ఆసుపత్రులు నమోదు కావాలి.పీఎం రాహత్ పథకాన్ని అమలు చేసేందుకు జిల్లాల్లోని అన్ని ఆసుపత్రులు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ పథకం అమలుకు అవసరమైన నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. నమోదైన ఆసుపత్రుల్లో ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అర్హులైన బాధితులకు పథకం ప్రయోజనాలు అందకుండా ఉండే పరిస్థితులు తలెత్తకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రభుత్వ, పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులు రోడ్డు ప్రమాద కేసులను నేషనల్ హెల్త్ అథారిటీకి చెందిన టీఎంఎస్ 2.0 పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు అవసరమైన ధ్రువీకరణలు, ఆమోదాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ-డీఏఆర్‌లో ప్రతి ప్రమాద కేసు నమోదు చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి.
ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు నమోదైన కేసులకు సంబంధించి ఆసుపత్రుల నుంచి వచ్చే ధ్రువీకరణ అభ్యర్థనలను పోలీసు అధికారులు వెంటనే పరిశీలించి ఈ-డీఏఆర్ పోర్టల్‌లో ఆమోదించాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుల వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. ప్రమాద వివరాల నమోదు లేదా పోలీసు ధ్రువీకరణలో జాప్యం కారణంగా బాధితులకు చికిత్స అందడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని తెలిపారు.ఆసుపత్రులు సమర్పించిన చికిత్స క్లెయిమ్‌లను సంబంధిత పోర్టల్‌లో పరిశీలించి ఆమోదించిన అనంతరం, పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ౘఖీమీ) ద్వారా ఆసుపత్రులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు టీఎంఎస్ యూఎంపీ పేయర్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన ఆమోదాలు అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బాధ్యతల మార్పిడి జరిగినప్పుడు పోర్టల్‌లో సంబంధిత అధికారి వివరాలు, జిల్లా అధికారిక ఈ-మెయిల్, మొబైల్ నంబర్లను వెంటనే నవీకరించాలని తెలిపారు. పథకం అమలులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నియమించి ఫిర్యాదుల పరిష్కార అధికారి ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.రోడ్డు ప్రమాద ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలి.ప్రతి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాల్లో ప్రమాదాల వివరాలు, బాధితులకు అందుతున్న వైద్య సేవలు, పెండింగ్ కేసులు, క్లెయిమ్‌ల ఆమోదం, ఆసుపత్రులకు నిధుల చెల్లింపులపై సమీక్షించాలని సూచించారు.జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారిని జిల్లా రోడ్డు భద్రతా కమిటీలో క్రియాశీల సభ్యుడిగా చేర్చి, ఈ-డీఏఆర్, పీఎం రాహత్ పోర్టల్ల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని తెలిపారు. ఆరోగ్య, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, బాధితులకు చికిత్స పూర్తికాకముందే పథకానికి సంబంధించిన ప్రక్రియల కారణంగా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి చేసే పరిస్థితి రాకుండా చూడాలని స్పష్టం చేశారు.పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారం అందించడం, క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు



అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి ప్రమాద కేసును పీఎం రాహత్ పథకం కింద నమోదు చేయాలి -- జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పీఎం రాహత్ పథకాన్ని తక్షణమే అమలులోకి తీసుకువచ్చి, ప్రమాద కేసులను ఈ పథకం కింద నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో జరిగే ప్రతి రోడ్డు ప్రమాద కేసును నమోదు చేసి, అర్హులైన బాధితులకు పథకం ద్వారా వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రతి ఆరోగ్యశ్రీ ఆసుపత్రి పీఎం రాహత్ పథకంలో వెంటనే నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల పూర్తి వివరాలను సేకరించి, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్ఓ) వివరాలతో మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఆసుపత్రులు, సంబంధిత పోలీసు అధికారుల మధ్య నిరంతర సంప్రదింపులు ఉండేలా చూడాలని, ప్రమాదం జరిగిన వెంటనే కేసు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు.జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయంతో పనిచేస్తూ, అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నమోదు, పోలీస్ స్టేషన్ అధికారుల వివరాల .. మ్యాపింగ్, ప్రమాద కేసుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోడ్డు ప్రమాద కేసుకు సంబంధించి ఆసుపత్రి, పోలీసు శాఖలు వెంటనే స్పందించి అవసరమైన వివరాలను నమోదు చేయడంతో పాటు, ధ్రువీకరణలు, ఆమోదాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేలా పోలీసు, వైద్య, రవాణా, రహదారులు మరియు భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పీఎం రాహత్ పథకం కింద నమోదైన కేసులు, బాధితులకు అందించిన చికిత్స, పెండింగ్ ఆమోదాలు, ఆసుపత్రులకు చెల్లించాల్సిన నిధులపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.అర్హులైన ప్రతి ప్రమాద బాధితుడికి పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని, ఆసుపత్రుల నమోదు లేదా పరిపాలనా ప్రక్రియల కారణంగా అత్యవసర వైద్య చికిత్సలో ఎలాంటి జాప్యం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల రావు, ఆర్‌డబీ ఈఈ, జిల్లా రవాణా అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాల్మీకుల ర్యాలీతో దద్దరిల్లిన గద్వాల

**గద్వాలలో "వాల్మీకి ౘ సాధన సంకల్ప సభ" విజయవంతం**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 24)**
గద్వాల జిల్లాలో వాల్మీకి బోయ సామాజిక వర్గాన్ని ఎస్టీ (ౘ) జాబితాలో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో శనివారం గద్వాలలో నిర్వహించిన వాల్మీకి ౘ సాధన సంకల్ప సభ భారీ జనాభాతో విజయవంతమైంది.స్థానిక వాల్మీకి హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి కర్ణాటక దేవదుర్గం ఎమ్మెల్యే కర్రెమ్మ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నలుమూలల నుండి వాల్మీకి, బోయ సామాజిక వర్గాల ప్రజలు, నాయకులు యువకులు వేలాదిగా తరలివచ్చారు. సభ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలకు వినతి పత్రం అందజేసి తమ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని అసెంబ్లీ పార్లమెంట్ వేదికలపై గళం విప్పి, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను వేగవంతం చేయకపోతే, రాబోయే రోజుల్లో స్థానిక ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామనినేతలు హెచ్చరించారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ న్యాయమైన డిమాండ్ సాధన కోసం రాజ కీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని సభ ద్వారా పిలుపునిచ్చరూ ఈ సంకల్ప సభలో వాల్మీకి సంఘాల ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన బోయ సామాజిక వర్గ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.




## ఉపాధి హామీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్

**కోదాడ ,అక్టోబర్ 24 (మీడియా టుడే)–:**




కోదాడ మండల దొరకుంట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పొలాలకు వెళ్లే రహదారి పనులను గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్,కార్యదర్శి వెంకటేశ్వర్లు పరిశీలించారు. రైతులకు పొలాలకు వెళ్లేందుకు రాకపోకలు సులభతరం చేసేలా పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

## వర్ధన్నపేట నూతన ఎస్ఐ ప్రవీణ్‌కు ఘన సన్మానం

**వర్ధన్నపేట. అక్టోబర్ 24 మీడియట్ టుడే**




వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌ను స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ తిరుపెల్లి వాణి కుమారస్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వర్ధన్నపేట ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వర్ధన్నపేటకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు నారెల్లి కమలాకర్, కుక్కల రాకేష్, చిదురాల కుమారస్వామి, పూజారి రాజు, వెంకట్, నర్సు, ఎల్లస్వామి తదితరులు పాల్గొని నూతన ఎస్ఐకి అభినందనలు తెలిపారు.

## నషా ముక్త్ భారత్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ ఐఏఎస్**



**ములుగు జిల్లా అక్టోబర్24(మీడియా టుడే)**
నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 28న నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భారత రెడ్‌క్రాస్ సంస్థ తెలంగాణ రాష్ట్ర శాఖ చైర్మన్ దాన కిషోర్ ఐఏఎస్ సూచించారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా రెడ్‌క్రాస్ శాఖల ప్రతినిధులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కార్యక్రమాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ములుగు సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అక్టోబర్ 28న నిర్వహించనున్న ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీ, రక్తదాన శిబిరాలకు ఏర్పాట్లు చేపట్టాలని దాన కిషోర్ సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ రాజి రెడ్డి, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, అక్టోబర్ 24 (మీడియా టుడే):**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, ప్రజల ప్రాణాల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. రక్తదానం ఎంతో విలువైనదని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదాతలు చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసిన రక్తదాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పోలీస్ అధికారులు, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన నిరుపేద కుటుంబ పెద్ద

**ఆదుకోవాలని అమీర్‌అలి ఫౌండేషన్ విజ్ఞప్తి**

**మిర్యాలగూడ అక్టోబర్24 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )**



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో నివసిస్తున్న బంటు వెంకన్న గత ఎనిమిది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. వెన్నెముక ఆపరేషన్ చేయించినప్పటికీ కోలుకోకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్న ఈ కుటుంబానికి వెంకన్నే ప్రధాన ఆధారం. ఆయన అనారోగ్యంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.వెంకన్న కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న అమీర్‌అలి ఫౌండేషన్ బాధిత కుటుంబానికి సహాయం అందించాలని దాతలు, మానవతావాదులకు విజ్ఞప్తి చేసింది. తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలవాలని కోరింది.సహాయం అందించేందుకు ఫోన్‌పే నంబర్:630069416

## టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న నిమ్మాని శేఖర్ రావు.

**వర్ధన్నపేట అక్టోబర్ 24 మీడియా టుడే.**




తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లో లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో పాటు టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన న్యాయపరమైన అంశాలు, లీగల్ సెల్‌ను మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాల్లో న్యాయవాదుల పాత్ర, రాజ్యాంగ విలువల పరిరక్షణ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు.కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీకి సంబంధించిన న్యాయపరమైన అంశాల్లో సమర్థవంతంగా పనిచేయాలని లీగల్ సెల్ ప్రతినిధులకు సూచించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సమావేశంలో మంత్రులతో పాటు లీగల్ సెల్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చీకట్ల అంజయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం 3వేల రూపాయలు అంచేత

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు24/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన చీకట్ల అంజయ్య వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి. మృతుని కుటుంబానికి 50కిలోల బీయ్యం సహాయం చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్నంది భాస్కర్ 3000 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లూరు సర్పంచ్ జనగాం సుధరణి శ్రీపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ గాజుల దశరథ, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల ఆంజనేయులు యాదవ్, ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దార బాలస్వామి,గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి లక్ష్మయ్య,వార్డ్ నెంబర్ అచ్చిన బిక్షపతి, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వెంకటేష్, గ్యాదపాక యాదగిరి, గ్యాదపాక మల్లేష్, కట్కూరి రవి,ఎండి ఇమ్రాన్,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బరపట్టి నర్సింగ్, ఉపాధ్యక్షులు కానాజ్ కరుణాకర్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కేటీఆర్‌కి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు24/మీడియా టుడే:**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని వారి నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి,మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి,మాజీ ఎంపీ మాలోత్ కవిత,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ మరియు బీఆర్ఎస్ మహిళ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్ చెలగాటం

## కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలు

**ఆలేరు ఆర్సీ,అక్టోబరు24/మీడియా టుడే:**




యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూరు మున్సిపాలిటీలో గల ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్లో కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలు వలన ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటున్న వినియోగదారులు.అనేకసార్లు ఇలా కాలపరిమితి ముగిసిన, కల్తీ, విషపూరిత ఆహార పదార్థాలను అమ్ముతున్నారని తెలిసినప్పటికీ పట్టించుకొని మోత్కూరు మున్సిపాలిటీ అధికారులు .ప్రజల ప్రాణాలు తీస్తూ సొమ్ము చేసుకుంటున్న యాజమాన్యం అంటున్న మున్సిపాలిటీ ప్రజలు.

# నీరందక ఎండిపోయిన వరి పంటలకు తక్షణమే ఎకరానికి 30 వేలు నష్టపరిహారం చెల్లించాలి

**క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పంట పొలాలను సందర్శించాలి**

**రైతులకు 18 గంటల ఉచిత కరెంటును అందించాలి**

**సిపిఎం పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు డిమాండ్**

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు24/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకోండుర్ మండలం శనివారం రోజు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మాటూరు పెద్దబావి గ్రామంలో వాకిటి మల్లారెడ్డి జిల్తారు యాదయ్య మరియు తదితర రైతులకు చెందిన ఎండి పోయిన వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ మోటకొండూరు మండల వ్యాప్తంగా కరెంటు కోతల వలన లెనినో ప్రభావంతో బోర్లు ఎండిపోయి వందలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని తక్షణమే ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను సందర్శించి ఎకరాకు 30 వేలు రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పొట్ట దిశకు వచ్చే సమయంలో ఎండిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారని వ్యవసాయ అధికారులు పంటలను సర్వే చేసి నష్టాన్ని అంచనా వేయాలని రైతులను ఆదుకోవాలని అన్నారు.రైతులు పండించిన పంటను ఏమి పంట వేశారని సర్వే చేస్తున్నారు తప్ప ఎండిపోయిన పంటలను మాత్రం పరిశీలన చేయడం లేదని అన్నారు.వర్షపాతం వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి సాగునీరు అందక వరి చేను కళ్ళముందే ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఇలాంటి సంక్షోభంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని కరెంటు కోతలను అరికట్టాలని అప్రకటిత కరెంటుకోతలతో ప్రభుత్వం రైతులను మరింత కోసపెడుతుందని 18 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ను అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరి పంటను పరిశీలన లోపాల్గొన్న సిపిఎం పార్టీ మండల నాయకులు కాదూరి నరసింహ రైతులు వాకిటి మల్లారెడ్డి వాకిటి అమృత,చిక్కుడు అంజయ్య, జల్తారు యాదయ్య, మల్లయ్య, సర్వయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సాధన మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి : జి. సబిత

**మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 24**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో గల సాధన సొసైటీ మానసిక దివ్యాంగులఆశ్రమాన్ని రామన్నపేట మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత సందర్శించారు. ఈ సందర్భంగాఆశ్రమ నిర్వహ ణాధికా రులతో మాట్లాడి, ఆశ్రమంలో నివసిస్తున్న వారి జీవన పరిస్థితులు, వారికి అందిస్తున్న సంరక్షణ, సౌకర్యాలు మరియు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పట్ల గౌరవం, మానవీయ దృక్పథం కలిగి ఉండటంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు మరియు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం, వారి హక్కులపై అవగాహన కల్పించడం వంటి అంశాలలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సమాజంలోని అణగారిన మరియు బలహీన వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన దిశగా మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట తన కృషిని కొనసాగిస్తుందని ఈ సందర్శన తెలియజేశారు.

# భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు24/మీడియా టుడే:**



జాతీయ రహదారి ఎన్ హెచ్ 163 హైదరాబాద్ – వరంగల్ హైవేపై పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కీలక పాత్ర పోషించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పొత్నాక్ ప్రమోద్ కుమార్, కసుబ శ్రీనివాస్, మహమ్మద్ అతహర్.

# హైదరాబాద్ కలెక్టరేట్ లో బహుదూర్ పురా, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు 2బీనఖ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లి మంజూరు మరియు పట్టాల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**అనంతరం అవిభక్త కవలలు వీణ - వాణి లకు అనాథ పిల్లలకు ఖణ×ణ కార్డులు, ధృవీకరణ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మహమ్మద్ ముబిన్ , కౌసర్ మొహినుద్దీన్, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా ఇతర ముఖ్య నేతలు అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ఈరోజు మొత్తం 216 మంది లబ్ధిదారులకు 2దీనఖ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుంది.బహదూర్‌పురా నియోజకవర్గం నుండి బహదూర్‌పురా మండలం పరిధిలోని లబ్ధిదారుల కోసం ఫారూఖ్ నగర్ 2దీనఖ కాలని లో మొత్తం 136 ఇళ్లు కేటాయించడం జరిగింది.కార్వాన్ నియోజకవర్గం ఆసిఫ్ నగర్, గోల్కొండ మరియు షేక్‌పేట్ మండలాల పరిధిలోని లబ్ధిదారుల కోసం మల్లాపూర్ – బాలాపూర్ ) 2దీనఖ కాలనీలో మొత్తం 80 ఇళ్లు కేటాయించి ఈరోజు పట్టాలు పంపిణీ చేసుకోవడంజరిగింది.ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రభుత్వం అందజేస్తోంది.తద్వారా నిరుపేద కుటుంబాలకు ఆత్మగౌరవంతో కూడిన జీవనాన్ని కల్పిస్తున్నాం.బహుదూర్ పురా , కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు 2ఎఫ్ఫ్ఎన ఇళ్ల పట్టాలు అందుకుంటున్న వారికి శుభాకాంక్షలుమీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు ఇల్లు ఉండాలని ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.మొదటి దశలో ఒక్కో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు ,రెండవ దశలో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.గుడిసెలు ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.హైదరాబాద్ నగరంలో అత్యంత విలువైన స్థలంలో ఏ నియోజకవర్గం లో ఉండేవారికి ఆయా నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నాం.హైదరాబాద్ లో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి వచ్చే ఆషాఢ మాసం లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.రేషన్ కార్డులు లేని వారు రేషన్ కార్డులు అప్లై చేసుకోండి..అర్హత ఉన్నవారందరికి రేషన్ కార్డులుఇస్తున్నాం. .ధనికులకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం ఇస్తున్నాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంప్రారంభస్తున్నాం.ఇప్పటి వరకు 367 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి..12888 కోట్లు రూపాయలు ఆదా చేసుకున్నారు.ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం,సున్నా వడ్డీ బుణాలు అందిస్తున్నాం కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అనాథ పిల్లలకు ఖణఱణ కార్డ్స్ ధృవీకరణ పత్రాలుఅందిస్తున్నాం.రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి..వచ్చే జూలై వరకు వర్షాలు లేవు.నిన్ననే ఎల్ నినో ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి గారు ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఎల్ నినో తో తీవ్ర నీటి సమస్య ఉంటది నీళ్లు ఆదా చేయండి..విద్యుత్ సమస్య వస్తుంది.. అప్రమత్తంగా ఉండాలి,పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడిన అతి ఉష్ణోగ్రతల ప్రభావంతో తెలంగాణ లోనే కాదు ప్రపంచం మొత్తం తీవ్ర కరువు ఉండనుంది.ప్రతి ఒక్కరు మనం వాడుకున్న నీళ్ళు కూడా తిరిగి ఉపయోగించుకునేలా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి.. వాటర్ ఫిట్స్ నిర్మించుకోవాలి..ఈరోజు 2ఎఫ్ఫ్ఎన పట్టాలు పొందుతున్న వారందరికీ ఎక్కడ అవినీతి లేకుండా చాలా పారదర్శకంగా పట్టాలు అందించడం జరుగుతుంది.హైదరాబాద్ లో భూమి ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇచ్చే కార్యక్రమం తీసుకుంటున్నాం..

# నరసింహపురంలో దేవాలయానికి శాశ్వత నూతన వాటర్ పైపులైన్ ఏర్పాటు

**మునగాల అక్టోబర్ 24 (మీడియా టుడే-:)**



మునగాల మండల పరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీలో ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి గత కొంతకాలంగా సరైన నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో. గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద నుంచి. దేవాలయానికి. శాశ్వత నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే నెల 24 తారీకు గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి కళ్యాణాన్ని పురస్కరించుకొని. గ్రామంలో ప్రత్యేకమైన పారిశుద్ధ కార్యక్రమాలు మరియు అవసరమైన చోట వీధి దీపాలు. రహదారుల వెంట గుంతలు ఉన్న చోట మట్టి తోలకాలు . అలాగే ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తగా తగు చర్యలు చేపడుతున్నామని. గ్రామంలో రహదారుల వెంట ఉన్న కంపచెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపడతామని. గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు లేకుండా. తమ పాలకవర్గం మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో. అన్ని పనులను పూర్తి చేస్తామని అందులో భాగంగా. నేడు దేవాలయ ప్రధాన అర్చకులు కోరిక మేరకు దేవాలయానికి ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా నూతన పైపులైను ఏర్పాటు చేసామని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ముదుంబై శేషాచార్యులు. వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా మీసాల బిక్షం. కేశగాని కామేశ్వరి వెంకన్న గ్రామ పెద్దలు చెరుపల్లి లింగయ్య . వీరబోయిన వినోద్ . సలీం తదితరులు పాల్గొన్నారు

# భైంసా రూరల్ పోలీసుల వలలో ఐదుగురు దొంగలు



**భైంసా, అక్టోబర్ 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

నిర్మల్ జిల్లా భైంసా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధితో పాటు పలు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 170 తులాల వెండి, 13 తులాల బంగారం, రూ. 22 వేల నగదుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు, ఒక సీసీ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. శనివారం భైంసాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ సాయికిరణ్ కేసు వివరాలను వెల్లడించారు. ఏఎస్పీ మాట్లాడుతూ నిందితులు భైంసా, ముధోల్, తానూర్, కుబీర్ మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేపట్టి ఐదుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితుల్లో ముధోల్ మండలం ఎడ్కిడ్ గ్రామానికి చెందిన అర్సాల పెద్ద సాయన్న, బుడుబుడకల గంగన్న, బ్రహ్మన్‌గావ్ గ్రామానికి చెందిన సంగొల్ల భూమేష్, నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం కంటం గ్రామానికి చెందిన బైరుపుల పండారి, ఎర్నాల శివకుమార్ ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 170 తులాల వెండి, 13 తులాల బంగారం, రూ. 22 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు, ఒక సీసీ కెమెరాను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసుల దర్యాప్తులో భైంసా రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్, భైంసా రూరల్ ఎస్ఐ ఎం. సుప్రియతో పాటు పోలీసు సిబ్బంది కీలకంగా వ్యవహరించారు. నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల, ఐపీఎస్ అభినందించినట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతిపక్షాల దిగజారుడు రాజకీయాలను తిప్పికొట్టాలి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**





ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి పక్షాల దిగజారుడు రాజకీయాలను తిప్పికొట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ శుక్రవారం ప్రజా భవన్ లో టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు,డిసిసి అధ్యక్షులతో జరిగిన సమావేశ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎల్ నినో పై ప్రతిపక్షాల విమర్శలు ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో కారణంగా తీవ్ర సంక్షోభం ఏర్పడిందని ఇది ప్రకృతి వైపరీత్యం. దీనిని అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్, బీజేపీ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం దిగజారుడు రాజకీయం అని ఆరోపించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి గ్రామ గ్రామాన ప్రజలకు ఎల్ నినో పై అవగాహన కల్పించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలనీ సూచించారు. సర్ ప్రక్రియపై – రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగాకేంద్రంలోని మోదీ, అమిత్ షా, బిజెపి ప్రభుత్వం సర్ పేరుతో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. బడుగు, బలహీన, గిరిజన వర్గాల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని దీనిపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇండియా కూటమితో కలిసి పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా నవంబర్ 01న ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే భారీ ర్యాలీకి ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లి ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు: వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపే లక్ష్యం. అందుకోసం ఓటర్ నమోదును వేగవంతం చేయాలి. జిల్లాలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేయించాలన్నారు. ఈ గెలుపును అధిష్టానానికి బహుమతిగా ఇవ్వాలన్నారు.

# ఇందిరా భవన్ లో టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షతన టీసీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**




సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ,వివేక్ వెంకట్ స్వామి , ఏఐసిసి ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్ మధుయాష్కి గౌడ్,ఇతర ముఖ్య నేతలు "మంత్రి పొన్నంప్రభాకర్"న్యాయవాదులు ప్రత్యేక మైన వృత్తి తెలంగాణ రావడంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిది2023 లో ప్రజా పాలన ప్రభుత్వం రావడంలో మీరు కీలక పాత్రపోషించారుపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తోటి న్యాయవాది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గారిని గెలిపించడానికి కృషి చేయాలీ.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన అడ్వకేట్ లకు సంబంధించి సముచిత న్యాయం జరగాల్సి ఉంది.గతంలో జరిగిన నియామకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ అనుబంధ వారికి అవకాశాలు ఇవ్వాల్సి ఉంది.తెలంగాణ లోని 33 జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఉన్నాయి..అక్కడ అడ్వకేట్స్ పార్టీకి సంబంధించిన లీగల్ ఇష్యూస్ కి అండగా ఉండాలిప్రభుత్వానికి సంబంధించిన అంశాలపై కూడా పార్టీ లీగల్ సెల్ అండగా ఉండాలిపార్టీ కార్యకర్తలకు ప్రొటెక్ట్ చేసే సమయంలో లీగల్ అండగా ఉండాలి,నామినేటెడ్ పోస్టుల్లో మీకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంటుందిఎలకతుర్తి లాంటి ప్రాంతాల్లో కూడా ప్రభుత్వం కోర్టులు ఏర్పాటు చేసిందిన్యాయపరమైన పదవుల్లో కాంగ్రెస్ వారికి అవకాశాలు ఇవ్వడం..న్యాయ పరమైన సలహాలుఇవ్వడంలో ,న్యాయవాదుల సమస్యలు పరిష్కారంచేయడంలో,వారికి ఇళ్ల స్థలాలు ఇల్లు ఇచ్చే ఆలోచనపై కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

# హజరత్ సయ్యదినా సైలని బాబా దర్గాను దర్శించుకున్న షేక్ హాజీ బాబా

**ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదల కోసం ప్రత్యేక ప్రార్థనలు**

**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే**



అక్టోబర్ 24 న్యూస్: మహారాష్ట్రలో ప్రసిద్ధిగాంచిన ప్రాచీన పవిత్ర క్షేత్రమైన హజరత్ సయ్యదినా సైలని బాబా దర్గాను మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఈ సందర్భంగా షేక్ హాజీ బాబా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, తమ కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో ఎల్లప్పుడూ ఆనందంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామంలోని చోటి మసీదు మౌజాన్ సాహెబ్ సయ్యద్ షబాజ్ అలీ, గ్రామ యువకులు సయ్యద్ జుబేర్ అలీ, మహమ్మద్ అబ్బాస్ ఖురేషి, మహమ్మద్ రజాక్ ఖురేషి, షేక్ జుబేర్, మహమ్మద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండలంలో విద్యుత్ వినియోగదారులకు స్వల్ప అంతరాయం

**రైతులకు మరియు ఇండస్ట్రియల్ కన్స్యూమర్స్ అందరికీ తెలియ చేసిన విద్యుత్ శాఖ**

**చిలుకూరు,అక్టోబర్ 24 మీడియా టుడే**




చిలుకూరు మండలంలోని 33/11 కేవీ చిలుకూరు సబ్‌స్టేషన్ పరిధిలో సోలార్‌కు సంబంధించిన విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు చేపట్టనున్నందున, ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు చిలుకూరు సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.కావున, విద్యుత్ వినియోగదారులు, రైతులు మరియు పారిశ్రామిక వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాము. విద్యుత్ లైన్ల పనులు సురక్షితంగా, సకాలంలో పూర్తి చేయడానికి విద్యుత్ శాఖకు సహకరించ గలరని తెలియపరుస్తూ వివరించారుపనులు పూర్తయ్యే సమయాన్ని బట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో మార్పులు ఉండవచ్చు అని చిలుకూరు విద్యుత్ శాఖ ఏఈ తెలియపరిచాడు

# పార్టీ నుంచి అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

## ప్రొఫెసర్ గడదాసు వెంకటేశ్వర్లు

**మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 24):**



అచ్చంపేట నియోజకవర్గం నుంచి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని అచ్చంపేట నియోజకవర్గం పదిర మండలం ఉడుమిళ్ళ గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గడదాసు వెంకటేశ్వర్లు అచ్చంపేట సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పోకల మనోహర్ ను కలసి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశం కల్పిస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నల్లమలలో పుట్టి పెరిగిన తనకు స్థానిక సమస్యలపై అవగాహన ఉందన్నారు. అవకాశం కల్పిస్తే అచ్చంపేట ను అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ముందు వరసల నిలుపుతానని పేర్కొన్నారు.

# ప్రజల ఓట్లు కావాలి.. కానీ ప్రజల రోడ్డు సమస్యలు పట్టవా

**రాఘవాపురం--సీతానగారం--రేపాల లింకు రోడ్డు ఎప్పుడు నిర్మిస్తారు?**

**పనులు ప్రారంభించకపోతే ఎమ్మెల్యే పర్యటనలను అడ్డుకుంటాం!**

**కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డికి**

**బహిరంగ లేఖ విడుదల చేసిన సీపీఐ(ఎం) నేత మట్టిపెల్లి సైదులు**



**మోతే అక్టోబర్ 24 (మీడియా టుడే-:)**

ప్రజల సమస్యలు పరిష్కరించలేని ప్రజాప్రతినిధులు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇవ్వాలి? ఇంకెన్నిసార్లు అధికారుల చుట్టూ తిరగాలి? ప్రజల అవసరాలు కనిపించవా? ప్రజల ఇబ్బందులు వినిపించవా? మోతే మండలం రాఘవాపురం నుంచి మునగాల మండలం సీతానగారం, రేపాల గ్రామాలకు లింకు రోడ్డు నిర్మించాలని కోరుతున్నా స్పందన లేకపోవడంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికల సమయంలో ప్రజలు గుర్తుకొస్తారు.. ఓట్లు కావాల్సినప్పుడు గ్రామాలు గుర్తుకొస్తాయి.. కానీ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన సమయానికి మాత్రం ఎందుకు స్పందించడం లేదు? అని సైదులు ప్రశ్నించారు. రాఘవాపురం నుంచి సీతానగారం, రేపాల గ్రామాలకు లింకు రోడ్డు నిర్మాణం కోసం ప్రస్తుత ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి అనేకసార్లు విజ్ఞప్తులు చేసినా, వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోవడం ప్రజలను నిరాశకు గురిచేస్తోందన్నారు. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది మంది మోటార్‌సైకిళ్లపై వ్యాపార, వ్యవసాయ ఇతర అవసరాల కోసం ప్రయాణిస్తున్నారని తెలిపారు. గ్రామాల మధ్య రహదారి సౌకర్యం కల్పించాలనే ప్రజల న్యాయమైన డిమాండ్‌ను ఇంతకాలం నిర్లక్ష్యం చేయడానికి కారణమేంటని ప్రశ్నించారు. ప్రజలకు కనీస రవాణా సౌకర్యం కల్పించలేని పాలకులు అభివృద్ధి గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు.ఇది ఎవరి వ్యక్తిగత సమస్య కాదు.. వందలాది మంది ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్య. ఇది ఎవరికో ఒకరికి చేసే ఉపకారం కాదు.. ప్రజలకు కల్పించాల్సిన కనీస మౌలిక సదుపాయం. ప్రజలు పదేపదే విజ్ఞప్తులు చేస్తున్నా స్పందించకపోవడం ప్రజల పట్ల నిర్లక్ష్యమేనని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఈ సమస్యపై స్పష్టమైన హామీ ఇవ్వడమే కాకుండా, రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు!**

ఇకపై హామీలతోనో, మాటలతోనో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను సహించేది లేదని సైదులు హెచ్చరించారు. రాఘవాపురం--సీతానగారం--రేపాల లింకు రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం. ఎమ్మెల్యే పర్యటనలను అడ్డుకుని ప్రజల నిరసనను తెలియజేస్తాం. రోడ్డు నిర్మాణంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకునే వరకు పోరాటాన్ని విరమించబోమని ప్రకటించారు.ప్రజల ఓట్లతో పదవులు చేపట్టిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజాక్షేత్రంలోనే నిలదీస్తామని స్పష్టం చేశారు. తక్షణమే లింకు రోడ్డు మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని మట్టిపెల్లి సైదులు హెచ్చరించారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ నిబంధనల అమలుపై నిశిత పరిశీలన

**నిజామాబాదు అక్టోబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**



జిల్లా కేంద్రంలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో శనివారం అసిస్టెంట్ సైంటిస్టు (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) పోస్టుల భర్తీ కోసం సీ.బీ.టీ విధానంలో ఎగ్జామ్ నిర్వహించగా,పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ. కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అన్నది గమనించారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షా కేంద్రంలోని ఆయా గదుల వద్ద చేసిన ఏర్పాట్లను, తాగునీటి వసతి, ప్రథమ చికిత్స వసతులతో కూడిన ఏ.ఎన్.ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించడం జరిగిందని పరీక్షా కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లతో క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. పరీక్షా కేంద్రంలోని ఆయా గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్ష జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరు కూడా బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు.

ఈ నెల 26న జరుగనున్న పరీక్షలను కూడా కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట డీ.ఐ.ఈ.ఓ రవికుమార్ తదితరులు ఉన్నారు.

# మార్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**మర్కుక్ ,అక్టోబర్ 24, మీడియా టుడే**




పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మార్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ మార్కుక్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే విధులు, పిటిషన్ స్వీకరణ నుంచి కేసు నమోదు, దర్యాప్తు, చార్జిషీట్ దాఖలు వరకు జరిగే వివిధ ప్రక్రియల గురించి వివరించడం జరిగింది.అలాగే పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే వివిధ రికార్డులు, పోలీసు విధివిధానాలు, వివిధ చట్టాలు, బాలల రక్షణ చట్టాలు, చట్టపరమైన హక్కులు మరియు బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరుపై అవగాహన పెంపొందించడంతో పాటు, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కుక్ ఎస్ఐ ఎస్.కె. యూనస్, హెడ్ కానిస్టేబుల్ ఖాజా, కానిస్టేబుళ్లు రాజారెడ్డి, నరసింహులు, శ్రీకాంత్ రెడ్డి, కిషోర్, కల్యాణి మరియు సంధ్య పాల్గొన్నారు.

# పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగుల పడిగాపులు

**సూర్యాపేట, అక్టోబర్ 24. మీడియా టుడే:**




జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉదయం ఏడు గంటల నుంచి పెన్షన్ కోసం నిలబడలేక, ఎండకు తట్టుకోలేక, టిఫిన్ చేయడానికి పోతే సీరియల్ పోతది అనే బెంగతో, షుగర్, బీపీ లతో చెమటలు పడుతున్నా, కాళ్లు గుంజుతున్నా, ప్రాణం వణుకుతున్నా, విసుగు పుట్టుకొస్తున్నా, ఆయాసం ఎక్కువ అవుతున్నా, ఆవేశం ఉన్నప్పటికీ పెదవి పంటి మాటున కోపాన్ని దాచుకుని, పేదవాడి కోపం పెదవికి చేటు ఎందుకులే అని గుణుక్కుంటూ, ఎండలో తప్పక నిలబడని స్థితి, దయనీయ పరిస్థితి, పెన్షన్ల పంపిణీ కోసం అందర్నీ ఒకచోట కాకుండా వీలైనంత ఎక్కువగా వేరే వేరే ప్రదేశాలలో కౌంటర్లు ఏర్పాటుచేసి సత్వరంగా అందించాలని వృద్ధులు, వికలాంగులు కోరుతున్నారు.

# పీఎం రాహత్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**జాతీయ రోడ్లపై ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 24)**

జాతీయ రోడ్లపై జరిగే ప్రమాద బాధితులకు నగదు రహిత వైద్య సేవలు అందించే పీఎం రాహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో పీఎం రాహత్ పథకం (రోడ్డు ప్రమాద బాధితులకు ఆసుపత్రి చికిత్స,భరోసాతో కూడిన వైద్య సేవల పథకం) అంశాపై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించి,ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల పాటు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదయ్యే రోడ్డు ప్రమాద కేసులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. బాధితుల వివరాల ధ్రువీకరణ కోసం ఆసుపత్రుల నుంచి వచ్చే అభ్యర్థనలపై పోలీసులు వెంటనే స్పందించాలని ఆదేశించారు.వాహనం బీమా పరిధిలో ఉన్న సందర్భాల్లో నిబంధనల ప్రకారం బీమా సంస్థల ద్వారా చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రులకు సంబంధించిన చికిత్స ఖర్చులకు సంబంధించిన క్లెయిమ్‌లను జిల్లా కలెక్టర్లు సంబంధిత పోర్టల్ ద్వారా క్రమం తప్పకుండా పరిశీలించి, నిబంధనల ప్రకారం ఆమోదించాలన్నారు.ఆమోదించిన క్లెయిమ్‌లను తదుపరి చెల్లింపుల కోసం ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ పోర్టల్‌కు పంపించి, అందుబాటులో ఉన్న నిధుల మేరకు ఆసుపత్రులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.రాష్ట్ర ఆరోగ్య ప్రాధికార సంస్థ నుంచి అందే క్లెయిమ్‌లను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించి, నిబంధనల ప్రకారం ఆమోదించాలని ఆదేశించారు. నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారాన్ని నమోదు చేయడం, పీఎం రాహత్ పథకం కింద క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.జిల్లా మేజిస్ట్రేట్ బాధ్యతల బదిలీ సమయంలో సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో అధికారిక ఇ-మెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ వివరాలను తప్పనిసరిగా నవీకరించాలని పేర్కొన్నారు.జిల్లా రోడ్డు భద్రతా కమిటీలో జాతీయ సమాచార కేంద్రం జిల్లా సమాచార అధికారిని సభ్యుడిగా చేర్చి,రోడ్డు ప్రమాద కేసుల నమోదు,పథకం అమలుకు అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని ఆదేశించారు.ప్రజలకు పథకంపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంబంధిత మొబైల్ అనువర్తనం ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారాన్ని నమోదు చేయడం, చికిత్స ఖర్చుల చెల్లింపుల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ నియమించిన ఫిర్యాదుల పరిష్కార అధికారి పథకానికి సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ,పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కేసుల ధ్రువీకరణ,ఆమోద ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. బాధితులకు చికిత్సలో జాప్యం జరగకుండా, అనవసరంగా ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ చేసే పరిస్థితులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు జిల్లా కలెక్టర్లు పథకం అమలును క్రమం తప్పకుండా సమీక్షిస్తూ అర్హులైన బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందేలా ఆసుపత్రులకు చికిత్స ఖర్చుల చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పలు శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో ఆర్డీఓ రాధిక డిపో మేనేజర్ శ్రవణ్ ఆర్ అండ్ బి ప్రగతి డీఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో రూ.3.22 కోట్లతో అత్యాధునిక సిటీ బస్ టెర్మినల్ నిర్మాణం

**100 రోజుల్లో బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవి అక్టోబర్ 24**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్--10, ఉప్పల్ జోనల్ వర్క్‌షాప్ వద్ద పాత ఉప్పల్ బస్ డిపో స్థలంలో రూ.3.22 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక సిటీ బస్ టెర్మినల్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో నిర్మిస్తున్న ఈ టెర్మినల్‌ను ప్రయాణికులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. 100 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, వజ్రేష్ యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్,మాట్లాడుతూమల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ రూ.3.22 కోట్లు కేటాయించి బస్ టెర్మినల్ నిర్మాణానికి సహకరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.కాలానికి అనుగుణంగా ఆధునిక సౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణంతో బస్ టెర్మినల్‌ను నిర్మిస్తామన్నారు.ఈ టెర్మినల్ నుంచి రోజుకు సుమారు 1,053 బస్సు ట్రిప్పులు నడిచేలా, దాదాపు లక్ష మంది ప్రయాణికులకు సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ప్రయాణికులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ప్రత్యేక బస్ పాస్ కౌంటర్, సమాచార కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు.ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ, ఘట్‌కేసర్, మల్కాజిగిరి, రామంతాపూర్ ప్రాంతాల ప్రజలకు సికింద్రాబాద్, ఐటీ కారిడార్, పటాన్‌చెరు తదితర ప్రాంతాలకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.బస్ టెర్మినల్ పిర్జాదిగూడ బోడుప్పల్ పరిధిలో ఉండడంతో బస్ టెర్మినల్ లు తగిన విధంగా నామకరణం చేసే ప్రక్రియ చేపడతామని తెలిపారు.ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు.ఈ పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 367 కోట్ల మహిళా ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా దాదాపు రూ.12,888 కోట్లు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడంతో పాటు వారి ప్రయాణ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.రాఖీ పౌర్ణమి వంటి పండుగల సమయంలోనూ ఆర్టీసీ సిబ్బంది నిరంతరం సేవలందిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారని ప్రశంసించారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యంకార్మికుల సంక్షేమం, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు, ఆర్టీసీ సంస్థ అభివృద్ధి అనే మూడు ప్రధాన అంశాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన సుమారు రూ.1,400 కోట్ల బకాయిల చెల్లింపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించామని, ఈ అంశంపై త్వరలో నిర్ణయం వెలువడుతుందని తెలిపారు-గతంలో పెండింగ్‌లో ఉన్న సీసీఎస్, పీఎఫ్ తదితర బకాయిలను విడతలవారీగా చెల్లిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు.ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేశామని, డీఏ బకాయిలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.పదేళ్ల తర్వాత ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించామని, ఎన్నికైన గుర్తింపు సంఘంతో కమిటీ ఏర్పాటు చేసి ఆర్టీసీ ప్రభుత్వంలో విలీన ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కార్మికుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రభుత్వ హయాంలో 3,000కు పైగా కొత్త బస్సుల కొనుగోలుతో పాటు, పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద హైదరాబాద్ నగర పరిధిలో సుమారు 2,200 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు.హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త రూట్లలో బస్సులు నడుపుతున్నామని, ఎక్కడైనా బస్సుల అవసరం ఉంటే ప్రజలు విజ్ఞప్తులు అందించాలని సూచించారు. ప్రజల అవసరాలను పరిశీలించి రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు.హైదరాబాద్‌లో ఢిల్లీ తరహా కాలుష్య పరిస్థితులు తలెత్తకుండా పర్యావరణహిత రవాణాను ప్రోత్సహిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.- నగరంలో ఎలక్ట్రిక్




బస్సుల వినియోగాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.తొలిదశలో పాత డీజిల్ బస్సుల్లో 250 బస్సులను రెట్రోఫిట్ విధానం ద్వారా మార్పు చేస్తున్నామని వెల్లడించారు.క్యూర్ (ఉ-ూతీము) ప్రాంతంలో ఈవీ ఆటోలను ప్రోత్సహించేందుకు రూ.200 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుదారులకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులో 100 శాతం మినహాయింపు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసి డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను ఆధునీకీకరిస్తామని తెలిపారు - రోడ్డు భద్రత కోసం రిఫ్లెక్టర్ల వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, కాలం చెల్లిన వాహనాల తొలగింపునకు స్క్రాప్ పాలసీని తీసుకొచ్చామని వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా బస్‌స్టాండ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమాన్ని పరిరక్షించడం, సంస్థను అభివృద్ధి చేయడం, మహిళలు సహా అన్ని వర్గాల ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం, కాలుష్యాన్ని తగ్గించే పర్యావరణహిత రవాణా వ్యవస్థను రూపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

**న్యాయపరమైన చిక్కులు లేకుండా - నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ**

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**




**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలకోసంఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణరూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్,రెడ్డినాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండుద శాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావ డంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రిగారు వెల్లడించారు .జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసాఇచ్చారు.ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరిక ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

# వానల్ పహాడ్‌లో నీటి ప్రతి చుక్కను కాపాడుకుందాం

**భైంసా అక్టోబర్ 24 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

: వానల్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ, వృథా నీటిని అరికట్టడంపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయాలని సూచించారు. బోర్లకు రీఛార్జ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని వివరించారు. ఇంటి నల్లాలకు ఆన్ అండ్ ఆఫ్ సదుపాయం ఏర్పాటు చేసుకొని అవసరమైనప్పుడే నీటిని వినియోగించాలని తెలిపారు. నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పొదుపు చేయాలని కోరారు. ప్రతి నీటి చుక్కను కాపాడుతూ గ్రామాన్ని నీటి స్వయం సమృద్ధి గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపెల్లి నాగలక్ష్మి వినోద్, ఉప సర్పంచ్ సాయిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, కారోబార్ నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# క్రీడ స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

**బహుమతులతో విజేతలు - సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే
అక్టోబర్24:

అటల పోటీల్లో క్రీడాకారులు క్రీడ స్ఫూర్తిని కలిగి ఉండాలి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు మండల కేంద్రాల్లోని బతుకమ్మ కుంట గ్రౌండ్ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డి పోటీల విజేతలకు బహుమతులను ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీ లు ఉపయోగపడతాయని అన్నారు. బహుమతులను అందించిన దాతలకు కృతజ్ఞతలు విజేతలకు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ టోర్నీలో మొదటి బహుమతి 10వేల రూపాయలు వావిలాల జట్టు , ద్వితీయ బహుమతి 7116 వెలిశాల జట్టుకు రాగా తృతీయ బహుమతి 5116 కోడకండ్ల జట్లు గెలుపొందారు. కార్యక్రమంలో దాతలుగా నిలిచిన పీఠం రాము , స్వర్ణ దామోదర్ రెడ్డి ధర్మారావు బిక్షపతి, అందే యాకయ్య,అమరేందర్ రెడ్డి మసురం రవీందర్ , సాయి సహకారం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్నా, దాతలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక అర్జీదారు ఇంటికే మీసేవ సేవలు

**"మీసేవ డోర్ స్టెప్ డెలివరీ సర్వీస్ "**

**-రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 24 :

ఇక మీ సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన పనిలేదుఇంటికే వద్దకే ప్రతినిధులు. టోల్‌ఫ్రీ నంబర్ రిలీజ్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు.తెలంగాణ పౌరులకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, పారదర్శకంగా అందించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక అడుగు వేశారు. ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే చేర్చేందుకు ఉద్దేశించిన 'మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ' సేవల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. పౌరులు మీ సేవా కేంద్రాలు, ఆధార్ సెంటర్ల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సుదీర్ఘమైన క్యూలలో నిలబడే ఇబ్బందులకు శాశ్వతంగా చెక్ పెడుతూ ప్రభుత్వం ఈ నూతన సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది.ఇంటి వద్దకే ఆరు రకాల సేవలు 1100 టోల్‌ఫ్రీ నంబర్‌తో బుకింగ్. ఈ పథకం ద్వారా ఆదాయం, కులం, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నమోదు, వివరాల అప్‌డేట్ సేవలను నేరుగా ఇంటి వద్ద నుంచే పొందే వెసులుబాటు లభిస్తుంది. ప్రజలు కేవలం 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా తమకు కావలసిన సమయానికి స్లాట్ సేవలను బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న సమయానికి మీ సేవా ప్రతినిధులు నేరుగా ఇంటికే వచ్చి అవసరమైన వివరాలను నమోదు చేసుకుని, నిబంధనల ప్రకారం వర్తించే రుసుముతో సేవలందిస్తారు.గ్రేటర్ పరిధిలో పైలట్ ప్రాజెక్ట్ తొలి నెలలోనే విశేష స్పందన..
ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రాంతాల్లో ప్రారంభమైన ఈ డోర్‌స్టెప్ సేవలకు ప్రారంభమైన తొలి నెలలోనే ప్రజల నుండి ఊహించని రీతిలో భారీ స్పందన లభించింది.1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఏకంగా 3,885 కాల్స్ రావడం ఈ వ్యవస్థ ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా,ముమ్ముందు ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు సాంకేతిక సంస్కరణలు వేగవంతం చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడిం

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- మంద కృష్ణ మాదిగను కలిసిన డా. ఆరిఫుద్దీన్**

**- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, నిరుద్యోగ యువత సమస్యలపై చర్చ**



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 24:

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను డా. ఎం.డి. ఆరిఫుద్దీన్ కల్వకుర్తి (ఓయూ) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, వారి అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పట్టభద్రుల సమస్యలను చట్టసభలో బలంగా వినిపించాలనే తన లక్ష్యాలను వివరించి, మంద కృష్ణ మాదిగ ఆశీస్సులు కోరారు.ప్రగతి ఫౌండేషన్ చైర్మన్‌గా డా. ఎం.డి. ఆరిఫుద్దీన్ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టభద్రులు, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా స్వతంత్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముందుకు సాగుతున్నారు.

# హక్కుల సాధనకై చలో హైదరాబాద్ కు భారీగా తరలిరావాలి

**కార్మికులకు పిఆర్సి ప్రకటించాలి .. మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్**



మీడియా టుడే ఎర్రుపాలెం:

కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఈనెల 26 హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటి యుజిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం ఎంపీ ఓ కృష్ణకు గ్రామపంచాయతీ కార్మికులు శనివారం వినతిపత్రం అందజేశారు. మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు, అంగన్వాడి, ఆశ ,మధ్యాహ్నం భోజనం కార్మికులకు పిఆర్సి ప్రకటించి కనీస వేతనం రూ. 30 వేలుఅమలు చేయాలని డిమాండ్ చేశారు.పథకాల అమలులో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులు గా గుర్తించి పర్మినెంట్ చేయాలని, కార్మికుల హక్కులకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వివిధ రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయంతో చేయాలని విజ్ఞప్తి చేశారు.కో కన్వీనర్ దూదిగం బసవయ్య, బేతు శ్రీను, గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు, కలపాల రవీంద్రబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగుల పడిగాపులు



సూర్యాపేట, అక్టోబర్ 24. మీడియా టుడే:

జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉదయం ఏడు గంటల నుంచి పెన్షన్ కోసం నిలబడలేక, ఎండకు తట్టుకోలేక, టిఫిన్ చేయడానికి పోతే సీరియల్ పోతది అనే బెంగతో, షుగర్, బీపీ లతో చెమటలు పడుతున్నా, కాళ్లు గుంజుతున్నా, ప్రాణం వణుకుతున్నా, విసుగు పుట్టుకొస్తున్నా, ఆయాసం ఎక్కువ అవుతున్నా, ఆవేశం ఉన్నప్పటికీ పెదవి పంటి మాటున కోపాన్ని దాచుకుని, పేదవాడి కోపం పెదవికి చేటు ఎందుకులే అని గుణుక్కుంటూ, ఎండలో తప్పక నిలబడని స్థితి, దయనీయ పరిస్థితి, పెన్షన్ల పంపిణీ కోసం అందర్నీ ఒకచోట కాకుండా వీలైనంత ఎక్కువగా వేరే వేరే ప్రదేశాలలో కౌంటర్లు ఏర్పాటుచేసి సత్వరంగా అందించాలని వృద్ధులు, వికలాంగులు కోరుతున్నారు.

# నర్సంపేట బీజేపీ పట్టణ, రూరల్ కార్యవర్గ సమావేశం

**ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక కార్యాచరణ -.. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



vivo V60 | ZEISS 23mm f/1.88 1/100s ISO124 10/24/2026, 12:33

నర్సంపేట, అక్టోబర్ 24 (మీడియా టుడే న్యూస్ )
భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ, రూరల్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జిలుగా దేవేందర్ రెడ్డి, రంజిత్ హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి-క్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రతిష్ఠను మరింత పెంపొందించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీపై విశ్వాసాన్ని మరింతపెంపొందించాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలిరానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచించారు. నర్సంపేట పట్టణ, రూరల్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి కార్యకర్తకు నిర్దిష్ట బాధ్యతలు అప్పగించి, పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల బాధ్యతలు, ప్రజా సమస్యలపై పోరాటం, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ నర్సంపేట పట్టణం, రూరల్ ప్రాంతాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, మాజీ ఎంపీటీసీ రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు శీలం సత్యనారాయణ, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిరుపుల వీరన్న, సీనియర్ నాయకులు బాల్నే జగన్, కూనమల్ల పృథ్వీరాజ్, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ ఆముదాల రమేష్‌తో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి

**-జీజీహెచ్ తనిఖీలో కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 24 :

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జీజీహెచ్ కి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జీజీహెచ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీనతో కలిసి ఆసుపత్రిలోని యూనిట్, ఫిమేల్ వార్డు, ఓపీ, సర్జికల్ తదితర వార్డులను పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు.రోగులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతగా చేపట్టడంలో రాజీ పడొద్దు, జీజీహెచ్ లో రోగులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన మరమ్మత్తుల కోసం కలెక్టర్ ఇటీవల రూ.50 లక్షలు మంజూరు చేశారు. ఇందులో భాగంగా కొనసాగుతున్న పనుల వివరాలను టీజీఎంఐడీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జరుగుతున్నప్యాచ్ వర్క్ లు, మరుగుదొడ్ల పనులు, గదుల్లో, కిటికీల పనులు, ఇతర మరమ్మతులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో చేపట్టి.. గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.క్రిటికల్ కేర్ సెంటర్ పరిశీలన:గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.ఆరున్నర కోట్లతో ఏర్పాటు చేసిన క్యాత్ ల్యాబ్ మిషన్లు ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ సెంటర్ ను కలెక్టర్ వైద్య అధికారులతో కలిసి సందర్శించారు. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు అవసరమైన వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, వైద్య సిబ్బంది ఉన్నారుమున్సిపల్ ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో రోగుల సహాయకుల కోసం రూ. 35 లక్షలతో ఏర్పాటు చేసే విశ్రాంతి గదుల షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.

# బాలాజీ నగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



కూకట్ పల్లి, అక్టోబర్ 24,(మీడియా టుడే ప్రతినిధి)
కూకట్‌పల్లి నియోజకవర్గం పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సత్యం శ్రీరంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బి. సంజీవరావు హాజరయ్యారు.అలాగే బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాల్), క్రిస్టియన్ మైనారిటీ కోఆర్డినేటర్ మేకల మైఖేల్, ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన విట్టల్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో విద్యావంతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# జనగణనలో బీసీ కులగణన కాలమ్ చేర్చాలి

**బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి: కోటగిరి ఆంజనేయులు**



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24
సిద్దిపేట,కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న 2027 జనగణనలో బీసీ కులగణన కోసం ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్), బీఎల్పీ పార్టీల ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి ఆంజనేయులు డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 23 నుంచి నవంబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామికవాదులు, సామాజిక న్యాయ ఉద్యమకారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైతు, కార్మిక, విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో కోటగిరి ఆంజనేయులు, బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక న్యాయం సాధించాలంటే కులాలవారీగా జనాభా లెక్కలతో పాటు ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజలకు అందుబాటులో ఉంచాలనిఅన్నారు.బహుజన నాయకులు సత్తయ్య మాట్లాడుతూ బీసీల జనాభాకు సంబంధించి కచ్చితమైన గణాంకాలు అందుబాటులో ఉంటేనే విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాలు, బడ్జెట్ కేటాయింపుల్లో జనాభా దామాషా ప్రకారం న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ సిద్దిపేట జిల్లా జేఏసీ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ జనగణనలో బీసీల కులాలవారీ జనాభా వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కులగణన ద్వారా వెల్లడయ్యే సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన విధానాలను రూపొందించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన బీసీ, ఎస్సీ--ఎస్టీ, రైతు డిక్లరేషన్ హామీలను విస్మరించకుండా, వాటి అమలుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మాస్ ప్రచార కార్యదర్శి బీసీ ప్రభు రాజ్ గంగపుత్ర, కొరివి కృష్ణస్వామి సేవాసమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్తం శ్రావణ్ కుమార్, నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల కుమార్, ఆర్ఎస్పీ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకులు రవికుమార్, బీఎల్‌టీయూ ట్రేడ్ యూనియన్ చిన్నకోడూరు మండల ఇన్‌చార్జి దానబోయిన రాజు, దళిత బహుజన ఫ్రంట్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధి కొమ్మాట పుష్ప, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు నారోజు రత్నయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు దరఖాస్తుల అందజేత



చిలుకూరు, అక్టోబర్ 24 మీడియా టుడే
చిలుకూరు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన సుమారు 150 దరఖాస్తు పత్రాలను బీఆర్ఎస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షుడు అక్కెనపల్లి జానకిరామాచారికి స్థానిక నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా చిలుకూరు గ్రామ ఉపసర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్, ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ మాదారపు శ్రీను, ఎస్.కే. పాషా, తాలూరి శ్రీనివాస్, అల్లి ఉపేందర్ తదితరులు పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను అందజేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా ఈ దరఖాస్తులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ హితానికి ముందుండండి

**గీతం రోటరాక్ట్ క్లబ్ సభ్యులకు ప్రముఖుల ఉద్బోధ**

**కొత్త నాయకత్వ బృందానికి బాధ్యతలు**



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే,
అక్టోబర్ 24 :

విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి, సమాజ హిత కార్యక్రమాలలో పాల్గొనడానికి, సమాజానికి సానుకూలంగా తోడ్పడటానికి గీతం రోటరాక్ట్ క్లబ్ సదా ముందుండాలని ప్రముఖులు ఉద్బోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, విద్యార్థి నాయకత్వం, సమాజ సేవ, సామాజిక బాధ్యతను పెంపొందించే తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, రోటరాక్ట్ క్లబ్ నూతన సభ్యులకు పదవీ బాధ్యతలను అప్పగించింది. ముఖ్య అతిథి, జిల్లా రోటరాక్ట్ చైర్మన్ డాక్టర్ జి.ఎస్.ఎస్. ప్రకాష్, ఆత్మీయ అతిథి రొటేరియన్ జె. యోగేశ్వర్ రెడ్డి, ఇతర ప్రముఖ రోటరీ, రొటరాక్ట్ ప్రముఖులతో కలిసి సాంప్రదాయబద్ధంగా దీప ప్రజ్వలనతో 2026-27 పదవీ కాలానికి బాధ్యతలు చేపట్టే కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కొత్త సభ్యుల చేరిక, క్లబ్ నాయకత్వ బృందం యొక్క లాంఛన ప్రమాణ స్వీకారం జరిగాయి. అనంతరం బోర్డు పిన్నింగ్, వార్షిక ప్రణాళిక ఆవిష్కరణ జరిగాయి. ఈ మైలురాళ్లు సమాజ భాగస్వామ్యం, సేవ, నాయకత్వ అభివృద్ధిపై దృష్టి సారించిన విద్యార్థి నేతృత్వంలోని కార్యక్రమాల నూతన అధ్యాయానికి నాంది పలికాయి. ఐరిస్ హైదరాబాద్ రోటరీ క్లబ్ సహకారంతో, గీతం హైదరాబాదులోని రొటరాక్ట్ క్లబ్, 'స్వార్థం కన్నా సేవ మిన్న' అనే రోటరీ నినాదాన్ని అనుసరించి, ఈ క్లబ్ విద్యార్థులలో స్వచ్ఛంద సేవ, జట్టు స్ఫూర్తి, సామాజిక బాధ్యత వంటి స్ఫూర్తిని పెంపొందించడానికి ప్రయత్నిస్తుంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, అతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తో పాటు, ఇతర విశిష్ట అతిథులు, రోటరీ, రోటరాక్ట్ సభ్యులు హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవం, కొత్తగా నియమితులైన నాయకత్వ బృందానికి ఒక ఉజ్వలమైన యేడాదికి నాంది పలికింది. విద్యార్థులను బాధ్యతాయుతమైన నాయకులుగా, సమాజానికి చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దడంపై ఇది నూతనంగా దృష్టి సారించింది.

## చిలుకూరులో మండల సర్వసభ్య సమావేశం

### ఎల్‌నినో ప్రభావం, జలసిరి పనులపై చర్చ

**చిలుకూరు,అక్టోబర్ 24 మీడియా టుడే**



చిలుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి జె.సత్యనారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గడం, నీటి లభ్యతపై పడే ప్రభావాన్ని ఎదుర్కొనే ముందస్తు చర్యలపై చర్చించారు.విబ్ జిరామ్‌జీ జలసిరి పనుల పురోగతిని సమీక్షించి, నీటి వనరులు, సాగునీటి సదుపాయాలు, వర్షపు నీటి సంరక్షణ, చెరువులు, కాలువల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి వనరుల పరిరక్షణ, నీటి వృథా నివారణ, అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి సరఫరా, ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్, వ్యవసాయం, పాఠశాలలు, గ్రామీణాభివృద్ధి సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులకు అందేలా చర్యలు, పెండింగ్ పనుల త్వరితగతిన పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, తహసీల్దార్ ధ్రువకుమార్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు ,మండలంలోని గ్రామసర్పం చులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి)**




కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు హేమ దుర్గా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని కేక్ కట్ చేయించి గోపాల్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, రంగమోహన్, కిలారి బాబు, చావా శ్రీనివాస్, శివ చౌదరి, హరిప్రసాద్, కళ్యాణ్, ఆదినారాయణ, ఆలీ రమణ, హరిప్రసాద్ నాయుడు, పర్వేజ్, అశోక్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం చలో హైదరాబాద్


### సీఐటీయూ ఆధ్వర్యంలో కార్యక్రమం

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**




సైదాపూర్ మండల కేంద్రంలోని కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల పెంపు, ధరల పెరుగుదల నియంత్రణ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం సీఐటీయూ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సైదాపూర్ మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు రాధారపు సంపత్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలు, కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విధానాలు అమలు చేయాలని కోరారు. మండలంలోని భవన నిర్మాణ కార్మికులు కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 24 :**

దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకి పటాన్ చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధిని వారికి వివరించారు. ప్రజలు నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని. ఇందుకు అనుగుణంగా పనిచేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు సుమలత శ్రీకాంత్, ప్రమీల, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే లోపాలను సరిదిద్ది ప్రచురించాలి

### బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం

**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**



హైదరాబాద్ రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర కుల సర్వే (రాజుజుజ్రాజ)లోని లోపాలను సరిదిద్దకుండా దేశానికి 'రోల్ మోడల్' అని ప్రకటించుకోవడం కేవలం ప్రచార ఆర్భాటమేనని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు విమర్శించారు. జనాభా వివరాల్లో తప్పులను సరిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై స్పందిస్తూ.. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అధికారిక సర్వేలో మిగిలిపోయిన కుటుంబాలను నమోదు చేయడంతో పాటు కులాల పేర్లు, వర్గీకరణలలో ఉన్న అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలన్నారు. చట్టబద్ధమైన రాష్ట్ర బీసీ కమిషన్‌ను పక్కన పెట్టడం వల్లే ఈ వివాదాలు తలెత్తాయని తెలిపారు. సర్వే మొత్తాన్ని తిరిగి చేయాల్సిన అవసరం లేదని, విడిపోయిన కుటుంబాలను చేర్చి, తప్పులను సరిదిద్ది ఆ వివరాలను ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి: నార్నె శ్రీనివాస్ రావు

**కూకట్‌పల్లి, అక్టోబర్24,(మీడియా టుడే ప్రతినిధి)**



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లందరూ తమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు కోరారు. ఓటు నమోదు చేసుకోవాలనుకునే గ్రాడ్యుయేట్లు సమతానగర్‌లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హాస్పటల్లో చికిత్స పొందుతున్న బందు క్రాంతి కిషోర్ తల్లిని పరామర్శించిన మాజీ ఎంపిటిసి జక్కన్న మహబూబ్ రెడ్డి

**తొర్రూర్,అక్టోబర్ 24 (మీడియా టుడే)**



పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ ఝాన్సీ రెడ్డి లా ఆదేశానుసారం తొర్రూరు మండలం వెలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బందు క్రాంతి కిషోర్ తల్లిగారు బంధు అయిలమ్మ ప్రమాదవశాత్తు గాయపడి తొర్రూర్ లోనే సిరి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ జక్కన్న మహబూబ్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి చేరుకుని వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఐలమ్మ పూర్తి ఆరోగ్యంగా క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించార. వీరి వెంట చీకటాయపాలెం గ్రామ ఉపసర్పంచ్ పొడకంటి సరస్వతి శేఖర్, వెల్లికట్ట గ్రామ వార్డు సభ్యులు వీరమనేని రమేష్ రావు, కొమ్ము భరత్ కుమార్, వెన్నం సోమిరెడ్డి, పల్లె దయాకర్, గజ్జి మనోహర్, యర్రం రాజు యాదవ్, మందపూరి శ్రీధర్,దస్తగిరి,పల్లె గణేష్, కొమ్ము రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దు మహేష్ యాదవ్‌ను శాలువాతో సత్కరించిన అనుమాండ్ల తిరుపతి రెడ్డి

**తొర్రూర్,అక్టోబర్ 24 (మీడియా టుడే)**



చర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిరుపతి రెడ్డి అనుచరులు ఎద్దు మహేష్ యాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన కిరాణా షాపు ప్రారంభోత్సవానికి కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు రాలేకపోయిన తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి , శనివారం చర్లపాలెం గ్రామానికి విచ్చేసి ఎద్దు మహేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన నూతన వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని, వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ కలయికతో చర్లపాలెం గ్రామంలో లో సంతోషకరమైన వాతావరణం నెలకొంది.

## దిమ్మదుర్తిలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

### దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు చేయాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా: మామడ మండలం: అక్టోబర్ 24, 2026**



మామడ మండలం దిమ్మదుర్తి గ్రామంలో ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.శనివారం దిమ్మదుర్తి గ్రామంలో కలెక్టర్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో పలు ఇళ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో సాంకేతిక సమస్యలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ్‌కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో పుష్ప నాగేష్ పర్యటన

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 24 :**



రామచంద్రాపురం డివిజన్‌లోని మల్లికార్జున నగర్ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల పురోగతిపై కాలనీవాసులతో రామచ ంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై పుష్పనగేష్ ప్రత్యేక దృష్టి సారించారు. రూ.50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే రూ.30 లక్షలతో శ్రీకృష్ణ ఆలయం వద్ద నాలా చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఫోన్ ద్వారా సూచించారు. పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి స్థానిక హనుమాన్ ఆలయం, శ్రీకృష్ణ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ 125 రోజులు పని పొందాలి

### విబిజి రామ్ జీ పథకంతో పేదలకు ఆర్థిక భరోసా -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ జిల్లా కడెం మండలం: మీడియా టుడే అక్టోబర్ 24, 2026**

విబిజి రామ్ జీ పథకం ద్వారా జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులు పొందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. పంటల దిగుబడి తగ్గడం, వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితుల్లో ఈ పథకం గ్రామీణ పేదలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని తెలిపారు.కడెం మండలం కొండుకూరు గ్రామంలోని ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన జోన్--1 స్థాయి విబిజి రామ్ జీ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున, జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ 125 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకం కింద చేపట్టే పనులకు కూలీ డబ్బులు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామాల్లో నీటి సంరక్షణ, జలవనరుల అభివృద్ధి వంటి పనులను చేపట్టడం ద్వారా ఉపాధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ప్రజల వద్దకే వెళ్లి ఉపాధి పనులపై అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీఓ శ్రీనివాస్, ఇంజినీరింగ్ అధికారులు సందీప్, తుకారాం, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

### సాగు భూమి సంరక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శశికాంత్

**పర్వతగిరి, అక్టోబర్ 24, మీడియా టుడే**



పర్వతగిరి మండలం, అన్నారం షరీఫ్ గ్రామంలో సాగు భూమి సంరక్షణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్, ఉపసర్పంచ్ యాకాంత, కార్యదర్శి నిమ్మల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి శశికాంత్, పశువైద్యాధికారి డాక్టర్ రాజు హాజరై రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శశికాంత్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు చోటుచేసుకుని వర్షాలు సక్రమంగా కురవకపోతే రైతులు సాగునీటి కొరతతో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లోనే వరి సాగు చేపట్టాలని, సాధ్యమైనంత వరకు శనగలు, పెసర్లు, వేరుశనగ, బొబ్బర్లు, పసుపు వంటి ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించడంలో పీఎం రాహత్ పథకం కీలక పాత్ర పోషిస్తుంది

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

**నిర్మల్ కలెక్టరేట్: మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 24, 2026**



పీఎం రాహత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్) పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం, నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత బాధితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని అన్నారు. ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని, జిల్లా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణకు, బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అన్నారు. అత్యవసర సేవల కోసం 112, సిసిటివిఎన్ఎస్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా బాధితులకు వేగవంతమైన సేవలు అందుతాయని వివరించారు. ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని అన్నారు. నగదు, బాదితుల సమాచారం అందుబాటులో లేని కారణంగా వైద్యసేవలు నిరాకరించకూడదన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఆర్ అండ్ బి ఈఈ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక సమాయత్త సమావేశం

**"భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత: కవ్వ లక్ష్మారెడ్డి**

**- సైదాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 'భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక' సమాయత్త సమావేశం**

**- మనువాద కుట్రలను ఐకమత్యంతో తిప్పికొట్టాలని పిలుపు**



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**

హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక' ఏర్పాటు దిశగా ఒక కీలకమైన సమాయత్త సమావేశం సైదాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. రాజ్యాంగ హక్కుల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత తరుణంలో భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సవాళ్లను సవివరంగా విశ్లేషించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు ఎంతో దార్శనికతతో రచించిన పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని, అందులోని లౌకిక, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత దేశంలోని ప్రతి పౌరునిపై ఎంతైనా ఉందన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే పునాదులపై నిర్మితమైన మన వ్యవస్థకు ముప్పు వాటిల్లుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో సమానత్వాన్ని దెబ్బతీసి, మళ్లీ పాత కాలపు అసమానతలను పెంచి పోషించేందుకు జరుగుతున్న మనువాద కుట్రలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా పరిగణించాలని ఆయన హెచ్చరించారు. ఇలాంటి విచ్ఛిన్నకర కుట్రలను ప్రజలంతా ఏకమై, ఐకమత్యంతో ఎదుర్కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల హక్కులకు రాజ్యాంగం కల్పించిన రక్షణ కవచాన్ని నిర్వీర్యం చేసే ఏ శక్తినైనా సామాజిక చైతన్యంతో తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ నెల 29న.అక్టోబర్.2026 గురువారం రోజున భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సమాయత్త సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, అక్కన్నపేట మండలం జేఏసీ ఇంచార్జి వేముల జగదీష్, పొడిశెట్టి వెంకట్రాజం,చాడ కొండల్ రెడ్డి, పైడిపల్లి రవీందర్,మిట్టపల్లి కిస్టయ్య, గోపగొని నవీన్ కుమార్, మట్టెల రవీందర్, గాదెపాక అశోక్,బోరగల్ల రమేష్, రాయిశెట్టి చంద్రయ్య, పొడిశెట్టి అజయ్, జక్కోజు భిక్షపతి నీర్ల వెంకటరాజం,భూక్య కిషన్ నాయక్, పరకాల రమేష్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ జాగీర్‌లోని సర్వే నెం. 42 వివాస్పద భూమిలో భవన నిర్మాణ అనుమతులు

**సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు చేసిన**

**సీతారాం ధూళిపాళ - ది సిటిజెన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు**









**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 24:** మణికొండ జిల్లా, వార్డ్ నెం. 127, పంచవటి కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నెం. 42 ప్రభుత్వ భూమికి సంబంధించి సంబంధిత అధికారులకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నా స్పందించడం లేదు అని సీతారాం ధూళిపాళ అన్నారు. సర్వే నంబర్లు 41 మరియు 42 సరిహద్దులు మరియు గుర్తింపుపై వివాదం నడుస్తోంది అని తెలిసికూడా, ఫిర్యాదులు చేసినా భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు తెలిసింది అని అన్నారు.గత 15 సంవత్సరాలుగా ఆ భూమి ప్రభుత్వ ఆస్తి అని తెలియజేస్తూ ఒక సైన్‌బోర్డు ఉన్నట్లు సమాచారం ఉంది. అంతేకాకుండా, ఏప్రిల్ 2026లో, నార్సింగి డిప్యూటీ కమిషనర్ అదే ప్రదేశంలో ఆక్రమణలను తొలగించి, ప్రభుత్వ సైన్‌బోర్డును ఏర్పాటు చేసినట్లు తెలిసింది.ఈ పరిస్థితులు ఉన్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ శాఖ భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, సంబంధిత సమాచారం కోరుతూ నార్సింగి డిప్యూటీ కమిషనర్‌కు ణజచ్ఛితీంఱఅస్త్రఱ మేము దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు, నిర్దేశించిన గడువు దాటినా సమాధానం రాలేదు అని సీతారాం ధూళిపాళ అన్నారు.విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఽ+ఎ×+ఱుచీళీూ మరియు తెలంగాణ ఏసీబీ ఽవశ్రీఖఅస్త్రఖూఖాజదీ లచే తక్షణ విచారణకు ఆదేశించాలని, భూ యాజమాన్యాన్ని మరియు సర్వే సరిహద్దులను ధృవీకరించాలని, టౌన్ ప్లానింగ్ శాఖ భవన నిర్మాణ అనుమతులు ఎలా మంజూరు చేసారో పరిశీలించాలని,ఏవైనా నియమ నిబంధనల ఉల్లంఘనలు లేదా తప్పులు జరిగితే వాటికి బాధ్యులైన అధికారులను గుర్తించి తప్పు చేసిన వారిని జవాబుదారీ చేయడం,మరియు ధృవీకరణ పూర్తయ్యే వరకు ఆ భూమిని తదుపరి ఆక్రమణలు లేదా నిర్మాణాల నుండి రక్షించాలని నేను సీఎంసీని అభ్యర్థిస్తున్నాను అని సీతారాం ధూళిపాళ తెలిపారు.లిగతంలో "మీడియా టుడే" జాతీయ తెలుగు దినపత్రిక లో 09 ఆగష్టు 2026 నాడు "రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సారు మణికొండ జాగీర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను పరిరక్షించండి" అని వార్త కథనం ప్రచురణ చేసింది

## ఇంజనీరింగ్ కార్యాలయంలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలు



నిర్మల్ పట్టణం: చైన్ గేట్: మీడియా టుడే సబ్ ఎడిటర్ అక్టోబర్ 24,2026

నిర్మల్ జిల్లా కేంద్రంలోని చైన్ గేట్ సమీపం లో గల పంచాయతీరాజ్ ఇంజ నీరింగ్ కార్యాలయంలో శని వారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు.సంప్రదాయ బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ పండుగ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అధికారులు, సిబ్బంది కలిసి వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పండుగ ప్రత్యేకతను చాటారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

### - వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆకట్టుకున్న కళాకారులు

**మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 24**



ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మంచిర్యాల నుంచి విచ్చేసిన కూచిపూడి నాట్యగురువు భార్గవి ప్రేమ్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.వినాయక కౌతం, మహాగణపతి, శ్రీ విజ్ఞరాజం భజే, జతిస్వరం, సమజవరగమనా, హిందోళ తిల్లానా, కృష్ణ శబ్దం, శివాష్టకం, నటేశ కౌతం తదితర అంశాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు.అధ్యశ్రీ, అశ్విక, నిత్యశ్రీ, మంజుశ్రీ, సంయుక్త, శాన్విశ్రీ, నిశిత, హైందవి, దీపిక, ఆనందిని, స్వస్తిక, ధన్విశ్రీ తదితర కళాకారులు తమ నృత్య ప్రతిభతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

## సూర్య కథనంపై 108 యాజమాన్యం వివరణ

## మానవతా దృక్పథంతోనే మృతదేహాన్ని తరలించడంలో సహకరించాం

### ప్రమాద ఘటనపై స్పందించిన ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, మేనేజర్ భరత్ కుమార్

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 మీడియా టుడే న్యూస్**



అంబులెన్స్ అరగంట పాటు పెట్రోల్ బంకు వద్ద ఎందుకు ఆగిందంటూ సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనంపై 108 యాజమాన్యం స్పందించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, మేనేజర్ భరత్ కుమార్ వెల్లడించారు.రాయపర్తికి చెందిన 108 అంబులెన్స్‌కు రోడ్డు ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సిబ్బంది స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారని తెలిపారు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని వెంటనే వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. అక్కడ వైద్యులు పరీక్షించి సదరు వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారని పేర్కొన్నారు.అనంతరం ఆర్ఎంఓ మృతదేహాన్ని మార్చురీకి తరలించాలని అంబులెన్స్ సిబ్బందిని కోరినట్లు తెలిపారు. దీంతో సిబ్బంది మృతదేహాన్ని హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న మార్చురీకి తరలించినట్లు వివరించారు..ఈ ఘటనలో 108 సిబ్బంది ఎలాంటి స్వార్థపూరిత ఆలోచనతో వ్యవహరించలేదని, మానవతా దృక్పథంతోనే సహకరించారని యాజమాన్యం స్పష్టం చేసింది. ఆపద సమయంలో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంతోపాటు, అవసరమైన సందర్భాల్లో తోటి మనిషికి సహాయం చేయడం కూడా మానవతా బాధ్యతగా భావిస్తామని పేర్కొంది.108 సేవలు అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తున్నాయని, ఈ ఘటనలో సిబ్బంది వ్యవహరించిన తీరును వాస్తవ పరిస్థితుల నేపథ్యంలో అర్థం చేసుకోవాలని ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, మేనేజర్ భరత్ కుమార్ కోరారు

## కుమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జోడేఘాట్‌లో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### 600 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాము

### - జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్24( మీడియా టుడే ):**

కుమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జోడేఘాట్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు, సందర్శకులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన 600 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాము,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది తో భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ తెలిపారు. జోడేఘాట్‌లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమ ప్రాంగణం,ప్రవేశ మార్గాలు,పార్కింగ్ ప్రాంతాలు,ప్రజల రాకపోకలు,వాహనాల నియంత్రణ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా చర్యలను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కార్యక్రమం ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, భద్రతా సిబ్బంది సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్,వాంకిడి సిఐ వేణుగోపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, కేరమేరి ఎస్ఐ రాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 24**

శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గీతికా కూచిపూడి ఆర్ట్ అకాడమీ గురువర్యులు శ్రీమతి లక్ష్మి కృష్ణ శిష్య బృందం చే కూచిపూడి నాట్య నివేదన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూషిక వాహన, జతిస్వరం, కులుకగా, దశావతరాలు, కృష్ణ శబ్దం, ఏకదంతాయ, మరకత మణిమయ, శివ తాండవం, అనాధ నర్తనం, కళింగ నర్తన మొదలైన అంశాలను కళాకారులూ స్ఫూర్తి, లౌక్య శ్రీ, గీతికా, కనిష్క, మాన్విత మనోజ్ఞ , అమూల్య, సహస్ర, సాహిత్య, యశోద, త్రినయని అక్షయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# విఠల్ రుక్మిణి ఆలయంలో పాల్కీ సోహళా ఉత్సవం

### ఉత్సవంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, బండి రమేష్











కూకట్‌పల్లి, అక్టోబర్ 24 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌లోని శ్రీ విఠల్ రుక్మిణి దేవాలయంలో నిర్వహించిన పాల్కీ సోహళా ఉత్సవంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశం అనేక భాషలు, మతాలు, సంస్కృతులకు నిలయమని, భిన్నత్వంలో ఏకత్వమే దేశానికి బలమని పేర్కొన్నారు. మానవత్వం, సోదరభావంతో ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి–బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, గోపిశెట్టి రాఘవేందర్, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షుడు తూము సంతోష్, కాలికోట శంకర్, రాజేష్, శంకర్ కుమార్ గౌడ్, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ఎండీ చున్ను పాషా, కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్, సప్పిడి భాస్కర్, కాలికోట బాలరాజ్, శివ చౌదరి, తూము సచిన్ తదితర నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ప్రమాదాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరం!

### రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర యువజన సంఘాల సమితి మెట్టు శ్రీధర్

**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 24 :**

ఫార్మా, రసాయన పరిశ్రమల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై ప్రభుత్వ యంత్రాంగం, ఫ్యాక్టరీస్, లేబర్ శాఖల నిర్లక్ష్య వైఖరిపై నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజ్‌గోపాల్ యాదవ్, యువజన సంఘాల సమితి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్ సింగ్, మనీష్‌లతో కలిసి సరాక లాబొరేటరీస్ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. ఇటీవల సరాక లాబొరేటరీస్‌లో చోటుచేసుకున్న క్లోరోఫార్మ్ లీకేజీ ప్రమాదం, గతంలో పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ పరిశ్రమల యాజమాన్యాల నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీనత కారణంగా కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. సరాక లాబొరేటరీస్‌లో క్లోరోఫార్మ్ లీకై ఇద్దరు కార్మికులు మరణించగా, మరో ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. సిగాచి, సరాక, గడ్డపోతారం పారిశ్రామిక ప్రాంతాల్లో ఫైర్ సేఫ్టీ లోపాలు, అనుమతులకు మించి ఉత్పత్తి, రియాక్టర్ల పేలుళ్లు వంటి ఘటనలు పునరావృతమవుతున్నా ఫ్యాక్టరీస్ శాఖ తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయని ఆరోపించారు. సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ద్వారా వివరాలు కోరినా అధికారులు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతాల్లో ఒకటైన ఇక్కడ ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్‌లో వినతిపత్రం స్వీకరించడానికి కూడా అధికారి అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. డైరెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది కొరత కారణంగా పరిశ్రమల పర్యవేక్షణ బలహీనపడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కంపెనీ యాజమాన్యాలు కార్మికుల భద్రతను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫ్యాక్టరీస్ శాఖలోని ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సిగాచి ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, ఈ ఎస్ ఐ, పి ఎఫ్, ఇన్సూరెన్స్ మొత్తాలను కలిపి కంపెనీలు కేవలం రూ.42 లక్షలు మాత్రమే చెల్లించాయని మెట్టు శ్రీధర్ ఆరోపించారు. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. సరాక ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.70 లక్షల పరిహారం ఇస్తామని చెప్పినప్పటికీ, గాయపడిన, శాశ్వత వికలాంగులుగా మారిన కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైద్య ఖర్చులు భరించలేక, ఉపాధి లేక బాధిత కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పరిశ్రమల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే మూసివేత ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని, విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడిన కార్మికులకు పూర్తి వైద్య ఖర్చులతో పాటు జీవితాంతం పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్యాక్టరీస్ శాఖ అధికారులు ప్రతి ఏటా అన్ని పరిశ్రమల్లో ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌లు, మేజర్ యాక్సిడెంట్ హజార్డ్స్ (ఎం ఏ హెచ్) నిబంధనల అమలుపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నెహ్రూతో ఫోన్‌లో మాట్లాడినట్లు మెట్టు శ్రీధర్ తెలిపారు. కంపెనీ యాజమాన్యం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, తీవ్ర నిర్లక్ష్యం, లోపాల కారణంగానే ప్రమాదం జరిగిందని ఆయన స్పష్టం చేసినట్లు శ్రీధర్ వెల్లడించారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు, పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికుల భద్రతకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని మెట్టు శ్రీధర్ స్పష్టం చేశారు.




## రైతుపై దాడి ఎస్ఐపై చర్యలు

### గజ్వేల్ టౌన్ ఎస్ఐ మల్లారెడ్డి బదిలీ

### సీపఆర్ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు



**గజ్వేల్, అక్టోబర్ 24 మీడియా టుడే**

గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన బీమారి రవి అనే రైతుపై దాడి చేసిన ఘటనలో గజ్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మల్లా రెడ్డిని సీపీఆర్ హెడ్ క్వార్టర్స్ కు అటాచ్ చేస్తూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఏళ్ల తరబడి రామనామ సాధన ఇందిరమ్మ అందరికి ఆదర్శం

### ఇందిరమ్మ రామభక్తికి రామకోటి రామరాజు సన్మానం

### లక్షల సంఖ్యలో రామ నామాలు లిఖించి అందించిన ఘనత



**గజ్వేల్ అక్టోబర్ 24మీడియా టూ డే**

వయోభారం మీదపడినా రామనామమే తన జీవితానికి ప్రాణమని భావిస్తూ గత కొన్నేళ్లుగా లక్షలాది రామనామాలను లిఖిస్తున్న రామాయంపేట మండలం బండ కోనాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ తన అచంచలమైన భక్తితో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.వయస్సు సహకరించకపోయినా భక్తిశ్రద్ధలతో నిరంతరం రామనామాన్ని లిఖిస్తూ రామభక్తిని చాటుకుంటున్నారు. శనివారం గజ్వేల్‌లోని రామకోటి కార్యాలయంలో ఇందిరమ్మ తాను లిఖించిన రామకోటి పుస్తకాలను శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు అందజేశారు.ఆమె భక్తికి మెచ్చిన రామకోటి రామరాజు శాలువా కప్పి సీతారాముల చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ వయోభారం మీదపడిన రామనామాన్ని లిఖిస్తున్న ఇందిరమ్మభక్తి స్ఫూర్తిదాయకమని అన్నారు. శాశ్వతమైనది రామనామమేనని భగవంతుని నామస్మరణతో ఆధ్యాత్మిక చింతన మానసిక ప్రశాంతత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ భక్తి పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అందరూ రామనామ స్మరణను తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రులతో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చర్చలు

### మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన మంత్రులు



**వర్ధన్నపేట, అక్టోబర్ 24, మీడియా టుడే**

వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి పనుల వేగవంతం, వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలను కలిసి వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను, స్థానిక సమస్యలను వివరించారు.మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

## గత పాలకుల అవినీతిని ప్రశ్నించినందుకే నాపై ఆరోపణలు

### ఎటువంటి బిల్లు లేకున్నాఎటువంటి జిఎస్టి బిల్లు లేకున్నా ప్రభుత్వ గ్రాంట్ కావాలని డిమాండ్ చేసిన వారిని నిలదీసినందుకు అవినీతి అనే నిందలు మోపుతున్నారు

### ఆరోపణలు రుజువైతే రాజీనామాకు సిద్ధం: కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ పాయిలి చంద్రకళ నర్సింహారావు

### మాజీ సర్పంచ్ గంగా లింగయ్య చేసే ఆరోపణలన్నీ అసత్యాలు, అవాస్తవాలు



**చిలుకూరు, అక్టోబర్ 24 మీడియా టుడే**

రామాపురం గ్రామంలో గత పాలకుల నిర్లక్ష్యాన్ని, అవినీతి పాలనను ప్రశ్నించినందుకే ప్రస్తుత ఉపసర్పంచ్‌పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఉపసర్పంచ్ ధ్వజమెత్తారు. గత పాలనలో విద్యుత్ విభాగానికి సంబంధించి 45 ఎల్ ఈ డి లైట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, చిన్న లెట్రిన్--బాత్రూమ్ నిర్మాణానికి రూ. 2. 50 లక్షల బిల్లులు డ్రా చేశారని ఆయన ఆరోపించారు.గత పాలనలో జరిగినట్లు చెబుతున్న ఈ వ్యవహారాలను ప్రశ్నించి ప్రజల ముందుకు తీసుకువచ్చినందుకే తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఉపసర్పంచ్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తనపై వచ్చిన ఆరోపణలు నిజమని నిరూపితమైతే రాజీనామా చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.గత పాలనలో జరిగిన పనులు, వాటికి సంబంధించిన బిల్లులపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే గత పాలనలోని పనులపై ప్రశ్నిస్తున్నానని ఉపసర్పంచ్ తెలిపారుతనపై వచ్చిన ఆరోపణలపై వాస్తవాలు వెలుగులోకి వస్తే ఎలాంటి విచారణకైనా సిద్ధమని ఉపసర్పంచ్ సవాల్ విసిరినట్లు తెలుస్తోంది. అయితే, గతంలో పూర్తికాని పనులకు బిల్లులు పొందారనే ఆరోపణలపై సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందిఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణల్లో నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య అసలు వాస్తవాలు అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

## శ్రీకృష్ణ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపు

### శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక




**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 24**

యాదవ సామాజిక వర్గ సంస్కృతి, సంప్రదాయాలు, వీరత్వం, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే శ్రీకృష్ణ సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగగా గుర్తింపు కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి ఉత్సవ కమిటీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్ బండ్ సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నవంబర్ 4న నిర్వహించనున్న శ్రీకృష్ణ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,తెలంగాణ యాదవ్ సంగం ఛైర్మెన్ రఘునాథ్ యాదవ్, వైస్ ఛైర్మెన్ భాస్కర్ యాదవ్, యాదవ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 24:**

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం రోజు కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పట్టభద్రుల ఓటరు నమోదు కీలకమని అన్నారు. కొడకండ్ల మండలంలో పట్టభద్రుల ఓటరు నమోదు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అర్హులైన పట్టభద్రులందరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం

**వర్ధన్నపేట అక్టోబర్ 24: మీడియా టుడే.**



హనుమకొండలోని హంటర్ రోడ్డులో గల గౌడ భవన్ ముందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, తీగల లక్ష్మణ్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహణ కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, మార్క రవి గౌడ్, రంజిత్ గౌడ్, కిరణ్ గౌడ్, శరత్ చంద్ర గౌడ్, వెంకటస్వామి గౌడ్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.

## ప్రభుత్వ శాఖల నిర్మాణాలకు ఆమోదిత ఇసుకను మాత్రమే వాడాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**మీడియా టుడే సబ్ ఎడిటర్**
**అక్టోబర్ 24, 2026**



జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణాల న్నింటికీ ప్రభుత్వ ఆమోదిత ఇసుక మాత్రమే వినియోగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరే ట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, వివిధ శాఖల అభివృద్ధి పనులు, నిర్మాణాలలో ఇసుక వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి పనికి చట్ట ప్రకారం మాత్రమే ఇసుకను పొందాలన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇతర మార్గాల్లో ఇసుక సేకరించి వాడటాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని అన్నారు. నిర్మాణ పనులకు ఇసుకను పొందే మార్గాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులు పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. నాసిరకం ఇసుక వాడటం వల్ల నిర్మాణాల్లో నాణ్యత లోపాలు తలెత్తుతాయని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కూడా పారదర్శకంగా ఇసుక పొందాలని చెప్పారు. ఆయా నిర్మాణ పనుల్లో ఇసుక కొరత తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, మైనింగ్ అధికారి తిరుపతి రావు, ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, అనిల్, హౌసింగ్ పిడి శ్రీనివాస్, సిపిఓ గంగారెడ్డి, ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ గంగాధర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంజనపల్లిలో కామినేని ఉచిత మెగా వైద్య శిబిరం

### పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం

### అభినందనీయం: కందుల వెంకటేశ్వర్లు



**త్రిపురారం అక్టోబర్ 24 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)**

త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామంలో శనివారం కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు (కేవీటీ) మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఖరీదైన వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలను ఉచితంగా అందించడం మానవీయ సేవ అని కొనియాడారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ రెవెన్యూ అధికారి కోపోలు వెంకటేశ్వర్‌రావు కామినేని ఆసుపత్రి సేవలను ప్రశంసించారు. శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత శస్త్రచికిత్సలు అవసరమైన వారిని సోమవారం కామినేని ఆసుపత్రి, నార్కట్‌పల్లికి తీసుకెళ్లేందుకు అంజనపల్లి నుంచి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్ర ఎల్లయ్య, డాక్టర్లు సూర్య, రేవతి, పీఆర్వో సతీష్, వార్డు సభ్యుడు బూర శ్రీను, మాజీ ఉపసర్పంచ్ మదుపు సైదయ్య, వెంకటయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.



# ఐపీ ఛానళ్లకు అక్రెడిటేషన్లు ఇవ్వలేం: మంత్రి పొంగులేటి

### జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయింపు



**మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 24**

హైదరాబాద్, కేబుల్ టీవీల స్థానంలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెలివిజన్ (ఐపీ) ఛానళ్లకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడం కుదరదని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలో ప్రతినిధుల బృందం శనివారం సచివాలయంలో మంత్రిని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అక్రెడిటేషన్ల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22 వేల కార్డులు ఇస్తే, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇప్పటికే 26 వేల కార్డులు జారీ చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తామని తెలిపారు. అయితే గతంలో లేని ఐపీ ఛానళ్లకు కొత్తగా అక్రెడిటేషన్లు ఇవ్వడం సాధ్యపడదని తేల్చి చెప్పారు.శాశ్వత పరిష్కార దిశగా చర్యలు:జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించి సొంతంటి కలను సాకారం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గతంలో ఎదురైన న్యాయపరమైన చిక్కులు పునరావృతం కాకుండా చట్టబద్ధంగా శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలనలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని, మళ్లీ తమ ప్రభుత్వంలోనే ఇస్తామని స్పష్టం చేశారు.వివిధ డిమాండ్లతో వినతిపత్రం:అంతకుముందు టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. సాంకేతిక మార్పులకు అనుగుణంగా కేబుల్ నెట్‌వర్క్ నుంచి ఐపీ ఆధారంగా నడుస్తున్న న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్లు ఇవ్వాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, 60 ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, రవికుమార్, కేబుల్ ఛానల్స్ అసోసియేషన్ ప్రతినిధులు సుభాష్, భరత్, శ్రీరాములు, షఫియుద్దీన్, ప్రతాప్, రాచర్ల గోపి, సుధాకర్, విజ్ఞేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టుల ద్వారా చెరువులనీ నింపాలి

### సిపిఎం మండల కార్యదర్శి నడిగూడెంబెల్లంకొండ సత్యనారాయణ



**నడిగూడెం, అక్టోబర్ 24. మీడియా టుడే;**

మండలంలోని ఎడమ కాలువ పై గల లిఫ్టుల ద్వారా చెరువులను నింపాలని ఎన్ఎస్పి ఏఈ కి స్థానిక తాసిల్దార్ ఎల్ మంగకి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది సరియైన వర్షాలు లేక పత్తి మిరప వరి పంటలు ఎండిపోయి చెరువులు కుంటలు అడుగంటిపోయినాయి పశువులకి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఏర్పడినాయి కావున సంబంధిత అధికారులు వెంటనే లిఫ్టుల ద్వారా చెరువుల నింపాలని, రైతులకు 18 గంటల కరెంటు ని ఇవ్వాలని, ఎండిపోయిన వరి పత్తి పంటలకి నష్టపరిహారం 25 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.స్థానిక ఎన్ఎస్పి మరియు తహసిల్దార్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి మెమోరా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రేఖ తిరపయ్య, ఎస్.కె లతీఫ్ బాబు, ఎస్.కె సైదా హుస్సేన్, ఎస్కే మస్తాన్, సంపతి పిచ్చయ్య, కాసాని కిషోర్, బొడ్డు వెంకటనారాయణ ,కేసగాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## దళిత విభాగాన్ని మరింత బలోపేతం చేయాలి: మధుయాష్కి గౌడ్

### హయత్‌నగర్‌లో కాంగ్రెస్ ఎస్సీ విభాగం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాల అందజేత



**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే**

అక్టోబర్ 24 న్యూస్: కాంగ్రెస్ పార్టీ దళిత విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, శూన్రాజ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మధుయాష్కి గౌడ్ సూచించారు.మధుయాష్కి గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం హయత్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా, నియోజకవర్గ, డివిజన్ స్థాయి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు, దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. నియామకాలు పొందిన వారు:ఎల్బీనగర్ నియోజకవర్గ చైర్మన్‌గా ఊరిపక్క రవిజిల్లా వైస్ చైర్మన్‌గా పోగుల నరసింహప్రధాన కార్యదర్శిగా పెద్దయ్యప్రధాన కార్యదర్శిగా జరిగే నరేష్‌నాగోల్ డివిజన్ చైర్మన్‌గా కాటపాక బాలుఈఎస్ఐ డివిజన్ చైర్మన్‌గా పంగ గౌతంమన్సూరాబాద్ డివిజన్ చైర్మన్‌గా ప్రశాంత్‌లెక్చరర్ కాలనీ డివిజన్ చైర్మన్‌గా నాగరాజుసాహెబ్‌నగర్ డివిజన్ చైర్మన్‌గా భవాని సరస్వతిచింతలకుంట డివిజన్ చైర్మన్‌గా బాలకృష్ణహస్తినాపురం డివిజన్ చైర్మన్‌గా షాగ శ్రీనివాస్ (దర్గా)గడ్డిఅన్నారం డివిజన్ చైర్మన్‌గా అనసూయ శాంతిచైతన్యపురి డివిజన్ చైర్మన్‌గా మేకల కృష్ణకొత్తపేట డివిజన్ చైర్మన్‌గా కవాసాలా మహేష్‌లింగోజిగూడ డివిజన్ చైర్మన్‌గా కప్పరి శ్రీనివాస్‌కర్మన్‌ఘాట్ డివిజన్ చైర్మన్‌గా గడ్డం వెంకటేష్ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ/విజిలెన్స్ కమిటీ సభ్యులు కొంకణి విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ నందిగామ నరసింహ, నందిగామ నిస్సి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌పై అవగాహన అవసరం

### ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి

**నడిగూడెం, అక్టోబర్ 24. మీడియా టుడే:**

విద్యార్థులు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే విధులు, ఫిర్యాదుల స్వీకరణ, ఫిర్యాదుదారులతో పోలీసులు వ్యవహరించే తీరు, వివిధ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు, ఫిర్యాదులపై ఏ విధంగా విచారణ చేపడతారు, పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే విషయాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీస్ స్టేషన్ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించింది. పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవల గురించి తెలుసుకుని విద్యార్థులు ఆసక్తి కనబరిచారు. సైబర్ నేరాల నివారణలో పోలీసుల, పౌరుల పాత్ర పై వ్యాసరచన పోటీ నిర్వహించారు. 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ్ ఇలాకాలో భూ బకాసురులు

### అధికారుల సస్పెన్షన్ ప్రజా విజయం



**సూర్యాపేట / హుజూర్ నగర్, అక్టోబర్ 24. మీడియా టుడే:**

భారతీయా జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొండా హరీష్ గౌడ్ మాట్లాడుతూ.. హుజూర్ నగర్ పట్టణంలో దేవాదాయ, ప్రభుత్వ, సీలింగ్, ఎన్ యస్ పి కెనాల్ భూముల అన్యాక్రాంతం, అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా భూ కబ్జాదారులకు భూములు కట్టబెట్టి పేద ప్రజలకు అన్యాయం చేసిన వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ అలుపెరగని పోరాటం చేసిందని తెలిపారు. బీజేపీ నిరంతర పోరాటం, ప్రజల పక్షాన నిలబడి చేసిన ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వం స్పందించి హుజూర్ నగర్ తహసీల్దార్ , ఆర్ఐ మరియు గ్రామ రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని ప్రజా విజయంగా, భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విజయంగా భావిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు పేద ప్రజల హక్కులకు సంబంధించిన భూములను అక్రమార్కుల చెర నుంచి కాపాడటమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. అధికారుల సస్పెన్షన్‌తోనే ఈ సమస్య పరిష్కారమైనట్లు భావించబోమని, పట్టణ పరిధిలో జరిగిన అన్ని రకాల భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు, కబ్జాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అన్యాయం జరిగిన పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆక్రమణలు మొత్తం కూడా స్థానిక మంత్రివర్యులు మరియు స్థానిక అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరిగిందని ఆరోపిస్తూ, మళ్లీ ఇలా చేయాలని చూసే అధికార పార్టీ నాయకులను ఖబడ్దార్ అని హెచ్చరించారు. రాబోయే రోజుల్లోను భూ బకాసురుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడేందుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ మరింత ఉధృతంగా, అలుపెరగని పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తో పాటు జిల్లా నాయకులు బెల్లంకొండ నరేష్ గౌడ్, జిల్లా లీగల్ సెల్ నాయకులు పిడమర్తి చంద్రయ్య, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి కంటు నాగరాజు, ప్రధాన కార్యదర్శిలు గుండా గోపి, రాళ్లబండి రామారావు, మేళ్లచెరువు లక్ష్మణ్, సోమగాని ప్రదీప్, కొప్పెర సాయిరాం, సతీ బల్వంత్ సింగ్, శ్రవణ్, క్రాంతి కుమార్ మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును వేగవంతం చేయాలి

### నవంబర్ 6 చివరి తేదీ.. అర్హులైన గ్రాడ్యుయేట్లంతా ఓటు నమోదు చేసుకోవాలి:

### మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్.




**వర్ధన్నపేట అక్టోబర్ 24: మీడియా టుడే**

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6వ తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై శనివారం ఖూచీ కన్వెన్షన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 1, 2, 65, 66వ డివిజన్లతో పాటు హసన్‌పర్తి గ్రామీణ మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ఐనవోలు మండల పరిధిలోని నాయకులతో ఐనవోలు క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించి, ఓటరు నమోదు పురోగతిపై చర్చించారు. ఈ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు.

## నూతన అదనపు కలెక్టర్లను మర్యాద పూర్వకంగా కలిసిన :ఆప్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ




**నిర్మల్ జిల్లా: మీడియా టుడే సబ్ ఎడిటర్అక్టోబర్ 24 ,2026**

నిర్మల్: నిర్మల్ జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్లు (రెవెన్యూ, లోకల్ బాడీ)ను ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై అదనపు కలెక్టర్లు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఆప్ జిల్లా జనరల్ సెక్రటరీ సీ.హెచ్. వినోద్, ట్రెజరర్ అబ్దుల్ సాధిక్, టౌన్ ప్రెసిడెంట్ రవి, అధికార ప్రతినిధి వసంత్ రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి మెరుగు రాజన్న, చొక్కాల భూమన్న, లాయర్ అరవింద్, షేక్ ఇమామ్, షేక్ షాదుల్లా తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా శివ యాదవ్

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 24:**




రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా యువమోర్చా" బీజేవైఎం" కార్యదర్శిగా మాదాపూర్ డివిజన్‌కు చెందిన ఎర్రగుడ్ల శివ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.?తన నియామకానికి సహకరించిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సాయిరాం గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, వానపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాటివనానికి నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

**బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: గౌడ సంఘం అధ్యక్షుడు తీగల వీరస్వామి.**

**పర్వతగిరి, అక్టోబర్ 24, మీడియా టుడే.**



మండల కేంద్రంలోని చర్చి సమీపంలో ఉన్న తాటివనానికి శనివారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో తాటిచెట్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై గౌడ సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.సంఘటన విషయం తెలుసుకున్న గౌడ సంఘం అధ్యక్షుడు తీగల వీరస్వామి, ఉపాధ్యక్షుడు కక్కెర్ల ఏకాంబరం సంఘటన స్థలానికి చేరుకుని దగ్ధమైన తాటివనాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారు ఎంతటి వారైనా తప్పించుకోలేరని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఎక్సైజ్ కార్యాలయ అధికారులను సంప్రదించనున్నట్లు తెలిపారు.తాటి చెట్లు గౌడ కులస్తుల జీవనోపాధికి ప్రధాన ఆధారమని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. తాటివనాలకు నిప్పు పెట్టడం వల్ల గౌడ కుటుంబాల జీవనోపాధికి నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# జమలాపురం శ్రీవారి సన్నిధిలో భక్తులు పూజలు

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



తెలంగాణ తిరుపతిగా బాసులుతున్న జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో నెలకొన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తజనం పోటెత్తారు.అర్చకులు ప్రాతఃకల అర్చనలు ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారికి అమ్మవార్లకు భక్త కళ్యాణం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పొంగల్ పొంగించి మొక్కలు చెల్లించుకున్నారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల విజయ్ దేవశర్మ,ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది ,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై పడిన తుమ్మ చెట్టును తొలగించిన సర్పంచ్ మందుల నాగయ్య

**కోదాడ, అక్టోబర్ 24 (మీడియా టుడే):**



కోదాడ మండల పరిధిలోని కోదాడ--మేళ్లచెరువు ప్రధాన రహదారిపై తుమ్మ చెట్టు విరిగిపడటంతో వెంటనే స్పందించిన గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చెట్టు కొమ్మలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.ప్రధాన రహదారిపై చెట్టు పడటంతో వాహనదారులు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో చెట్టు కొమ్మలను తొలగించి రహదారిని యథావిధిగా అందుబాటులోకి తీసుకొచ్చారు.సమయస్ఫూర్తితో స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్న సర్పంచ్ మందుల నాగయ్యను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 24:**

గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజేత యూత్ అధ్యక్షులు మామిడాల నాగరాజు అన్నారు. రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో 2003లో విజేత వెల్ఫేర్ అసోసియేషన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గమాత శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. గత 22సంవత్సరాలుగా ఉత్సవాలు జరుపుతూ.... ఇందులో మిగిలిన డబ్బుతో గ్రామ సౌకర్యార్థం చందాదారుల భాగస్వామ్యంతో వైకుంఠ రథాన్ని తయారు చేయించారు. దీనిని శనివారం యూత్ సభ్యులు సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపసర్పంచ్ మూగల సంజీవ చారిలకు అందించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ విజేత యూత్ ద్వారా ఎంతోమందికి సహకారం అందించమని...ఇక ముందు కూడా ఊరు అభివృద్ధిలో మా యూత్ అన్ని విషయాలలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి మహేశ్వర్ రావు, మాజీ ప్రెసిడెంట్ సోమ రమేష్ రెడ్డి, సభ్యులు లక్ష్మినారాయణ, ఆనంద్, టి .తిరుపతి, బి.తిరుపతి, శేఖర్, నాగరాజు, మహేష్, పురుషోత్తం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక రోడ్డు ప్రమాదంలో మనూర్ దంపతులు మృతి

**తుల్జాపూర్‌కు వెళ్తుండగా విషాదం.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే శరణు సలగార**

**మనూర్, అక్టోబర్ 24:**



కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్రలోని తుల్జాపూర్ అమ్మవారి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి కారులో వెళ్తుండగా, కర్ణాటకలోని బసవకల్యాణ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మనూర్ మాజీ సర్పంచ్ సంజీవులు, ఆయన భార్య సంగీత అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.ప్రమాద విషయం తెలుసుకున్న బసవకల్యాణ్ ఎమ్మెల్యే శరణు సలగార వెంటనే స్పందించి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టారు.

**మృతదేహాలకు నివాళులర్పించిన నాయకులు**

దంపతుల మృతితో మనూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలు స్వగ్రామానికి చేరుకోవడంతో డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, బీఆర్ఎస్ నేత, జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ గ్రామానికి చేరుకుని మృతుల భౌతికకాయాలను సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద ఘటనతో మనూర్ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో రాఘవచారి, సతీష్, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న కరువు ముప్పుపై ముందస్తు ప్రణాళిక అవసరం

**కరువు నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి-ఎల్నినో ప్రభావంపై రైతులను అప్రమత్తం చేయాలి**

**వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించాలి- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 24

కరోనా అనంతరం ఎల్నినో ప్రభావంతో ముంచుకొస్తున్న కరువు ముప్పును ఎదుర్కొనేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఎదురయ్యే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శనివారం ఇల్లంతకుంట మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన అభివృద్ధి సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశాలున్నాయని , దీంతో కరువు పరిస్థితులు తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత**

అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామసభలు నిర్వహించి, ఎల్నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులు, వ్యవసాయ రంగంపై పడే ప్రభావం గురించి రైతులకు వివరించాలని ఆదేశించారు. పంటల ఎంపిక, సాగు విధానాల విషయంలో రైతులకు తగిన అవగాహన కల్పించాలని సూచించారు.రానున్న రోజుల్లో పశువులు, పక్షులు సైతం నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు తలెత్తవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవడం అత్యంత అవసరమన్నారు.

**విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి**

రానున్న రోజుల్లో విద్యుత్ సమస్యలు తీవ్రమయ్యే అవకాశాలున్నాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గినట్లు పేర్కొంటూ, పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సర్పంచులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో చాటింపు ద్వారా ప్రజలకు సమాచారం అందించి, విద్యుత్ వృథాను అరికట్టేలా చూడాలన్నారు.

**విపత్కర పరిస్థితులను సమష్టిగా ఎదుర్కోవాలి**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ముఖ్యమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయకుండా ప్రభుత్వాలపై నెపం మోపడం సరికాదన్నారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని, సమష్టి కృషితోనే సమస్యలను సమర్థంగా ఎదుర్కోగలమని తెలిపారు.అంతకుముందు పలువురు సర్పంచులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. శశికళ, మండల తహసీల్దార్ సురేష్, ఇల్లంతకుంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, సర్పంచుల ఫోరం చైర్మన్ మామిడి రాజుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం రాహత్ పథకంతో రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**పీఎం రాహత్ పథకంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్**
**: మీడియా టుడే , అక్టోబర్ 24**



పీఎం రాహత్ పథకం(ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్)తో రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.పీఎం రాహత్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం, నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రమాదం తర్వాత బాధితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఈ సమయంలో వేగంగా స్పందించాలని సూచించారు. ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు.ప్రమాదాల నివారణకు, బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. అత్యవసర సేవల కోసం 112, సీసీటీఎన్ఎస్ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ద్వారా బాధితులకు వేగవంతమైన సేవలు అందుతాయని వివరించారు. ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డాక్టర్ సంతోష్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాల పండుగ సద్దుల బతుకమ్మ

**ఎడపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**ఎడపల్లి-మీడియా టుడే-అక్టోబర్ 24:**





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ఎడపల్లిలో మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. దసరా అనంతరం వచ్చే సద్దుల బతుకమ్మ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహిస్తారు.పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు కలిసి ఈ వేడుకల్లో పాల్గొంటారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేస్తారు. మహిళలంతా ఐక్యంగా పాల్గొంటూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతారు. ఎడపల్లిలో తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

# చట్టం తన పని తాను చేస్తుంటే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు

**నేరానికి పాల్పడుతూ శుద్ధ పూసలమంటే ఎలా.**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే**
**,అక్టోబర్ 24:రామన్నపేట,ప్రతినిధి**



మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీరు దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్ విమర్శించారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంటే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదని ఆయన అన్నారు.నేరం చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ఉదాసీనంగా వ్యవహరించదని చట్టపరిధిలో కేసులు నమోదు చేస్తుందని ఆయన అన్నారు. పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గ్రామంలోని ఒక బెల్ట్ షాపులో కూర్చొని అనుచరులతో మద్యం సేవిస్తూ అకారణంగానే కిరాణా షాపుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై తన అనుచరులతో కలిసి దాడి చేయడమే కాకుండా ఎందుకు కొడుతున్నావని అడిగిన యువకుని కుటుంబ సభ్యులపై కూడా దాడి చేసి గాయపరిచారని,ఈ దాడిలో ఒక మహిళకు బలమైన గాయాలు అయినా వాస్తవాన్ని వదిలేసి,మాజీ ఎమ్మెల్యే దానిని తమ వారిపైనే దాడి చేశారని వక్రీకరిస్తు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం దారుణం అన్నారు.నేరం చెయ్యనివారు అయితే సర్పంచ్ ఎందుకు తప్పించుకుని తిరుగుతారని చట్టానికి ఎందుకు దొరకడం లేదని ఆయన ప్రశ్నించారు.పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన చిరుమర్తి తమ నాయకులు చెప్పిన మాటలే విన్నారు కానీ గ్రామంలో విచారణ చేస్తే ఆయనకే నిజం తెలుస్తుందని ఆయన అన్నారు. పోలీసుల పట్ల, చట్టం పట్ల మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన భాష, వ్యవహరించిన తీరు పద్ధతిగా లేదని,పోలీస్ వ్యవస్థను కించపరిచినట్లుగా, అవమానించినట్లుగా ఉందని ఆయన తెలిపారు.ప్రతి విషయానికి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ను లాగుతూ ఆయనను అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, అసభ్యకర పదాలతో దూషిస్తున్నారని ఆయన ఆరోపించారు.లంగలను, దొంగలను,రౌడీలను పోషించే సంస్కృతి లింగయ్య దేనని ఆయన ఘాటుగా విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంటే మా వారు శుద్ధ పూసలు అంటూ కితాభివ్వడం లింగయ్యకే చెల్లిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అందిస్తుంది తప్ప కక్ష దోరణిలో వెళ్లడం లేదని అలా వెళ్లుంటే మీ పెద్ద నాయకులందరూ జైల్లోనే ఉండేవారని అది గుర్తు ఎరిగి మసులుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ మోటే రమేష్, మాజీ ఎంపిటిసిలు సాల్వేర్ అశోక్, నాయకులు వనం చంద్రశేఖర్,జెల్ల వెంకటేష్, కోట సుధాకర్,మోటే మహేష్,కేసవదాస్ వెంకటేష్, నకరెకంటి సుదర్శన్,పల్లివాడ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మల్లయ్య,తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జూలకంటి వెంకటేష్, తుర్కపల్లి సర్పంచ్ సల్ల పిచ్చిరెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ కన్నబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'ఒక తండ్రి కల '--

**-గురుకులం నుంచి గవర్నమెంట్ మెడికల్ కాలేజీ వరకు**

**- సిరిపురం అక్కాచెల్లెళ్ల అసాధారణ ప్రస్థానం!**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

విజయం అనేది డబ్బుతో కొనేది కాదు, పట్టుదలతో సాధించేది అని నిరూపించారు (కేజీ) సిరిపురం గ్రామానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు.

**ఒక తండ్రి కల...**

ఐనాల సైదులు. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. ఆ కుటుంబంలో తొలితరం చదువుకున్న వ్యక్తి. ఎన్నో కష్టాలు పడి, పట్టుదలతో చదివి నేడు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా స్థిరపడ్డారు. ప్రస్తుతం ఆయన ముదిగొండ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన భార్య జానకి కూడా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినే కావడం విశేషం. ఉన్నత చదువులు చదివిన ఆమె, ప్రస్తుతం గృహిణిగా ఉంటూ పిల్లల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని అంకితం చేశారు.తాము సాధించలేని వైద్య విద్యను తమ పిల్లలు సాధించాలని ఆ దంపతులు కలలు కన్నారు. ఆ కలను నిజం చేయడానికి వారు నమ్ముకుంది ఒక్కటే – గురుకుల విద్య.

**ఇద్దరు కూతుళ్లు - రెండు విజయాలు:**

పెద్ద కూతురు – ఐనాల సౌగంధి యశస్విని: చిన్నప్పటి నుంచి చదువులో ముందుండే యశస్విని, గురుకులంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, నీట్ లో సత్తా చాటి ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం బి బి ఎస్ సీటు సాధించింది. ప్రస్తుతం ఆమె ఫైనల్ ఇయర్ చదువుతోంది. త్వరలోనే డాక్టర్ కాబోతోంది. రెండవ కూతురు – ఐనాల సాయి లిఖిత ,అక్క బాటలోనే నడిచిన సాయి లిఖిత కూడా గురుకుల విద్యలోనే రాటుదేలింది. నీట్ 2026 లో అద్భుత ప్రతిభ కనబరిచి, మొదటి రౌండ్ కౌన్సెలింగ్ లోనే హైదరాబాద్ రామంతాపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో సీటు దక్కించుకుంది.

**ఎందుకు ఇది ప్రత్యేకం?**



**ఒక గ్రామానికి స్ఫూర్తి:**

ఒకే కుటుంబంలో ఇద్దరు కూతుళ్లు వైద్య విద్యలో రాణించడం పట్ల కేజీ సిరిపురం గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమవ తున్నాయి. సాయి లిఖితను తల్లిదండ్రులు సైదులు, జానకి, తాతయ్య, నాయనమ్మ వెంకటేశ్వర్లు, ముత్యాలి, బంధువులు, గ్రామస్తులు ఘనంగా అభినందించారు.ఈ కథ ఐనాల కుటుంబానిది మాత్రమే కాదు. ప్రభుత్వ గురుకులాల్లో చదివే వేలాది మంది పేద విద్యార్థులకు, తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలనుకునే ప్రతి తల్లిదండ్రికి ఇది ఒక సజీవ సాక్ష్యం.పేదరికం చదువుకు అడ్డుకాదు, పట్టుదల ఉంటే గురుకులం నుంచి కూడా డాక్టర్ కావచ్చు అని ఈ అక్కాచెల్లెళ్లు నిరూపించారు.

# సర్పంచ్‌పై దాడి హేయమైన చర్య

### ప్రజాస్వామ్యంపై దౌర్జన్యమా? బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**నారాయణఖేడ్, అక్టోబర్ 24:**
ప్రజాప్రతినిధిగా గ్రామ ప్రజలకు సేవలందించాల్సిన సర్పంచ్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు గుర్రపు మచ్చేందర్ అన్నారు. సిర్గాపూర్ మండలం సంగెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌తో పాటు ఆయన భార్య, కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారనే ఆరోపణలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మచ్చేందర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తాయని అన్నారు.సంగెం గ్రామంలో జరిగిన ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడినట్లు తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

అనంతరం దాడి ఘటనలో బాధితులైన సర్పంచ్ కుటుంబ సభ్యులను గుర్రపు మచ్చేందర్ పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మారుతి, ప్రభాకర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన
# ధర్మపురి బార్ అసోసియేషన్

### శాశ్వత కోర్టు భవనాల నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి



**జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 24**
ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నర్సింగరావును ధర్మపురి బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ధర్మపురిలో నూతన, శాశ్వత కోర్టు భవనాల నిర్మాణానికి కృషి చేయాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు న్యాయమూర్తిని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండేల రమేష్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఓరుగంటి చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది రౌతు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాచారం గ్రామంలో సూచిక బోర్డు ఏర్పాటు

### రూ.25 వేల విలువైన సూచిక బోర్డు, 5 బెంచీలు అందించిన శ్రీనివాస్ రెడ్డి



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ :**
**మీడియా టుడే , అక్టోబర్ 24**
దాచారం గ్రామంలోని 5వ వార్డులో శనివారం రోజు సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. జక్కాపూర్--వీటలాపూర్--దాచారం రహదారిపై ఏర్పాటు చేసిన ఈ సూచిక బోర్డు వల్ల కొత్తగా వచ్చే వారికి దారి తెలుసుకోవడం సులభతరం అవుతుందని మారవేణి దివ్య రాజు, శ్రీశైలం పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే కొత్తవారికి, ప్రయాణికులకు సూచిక బోర్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రూ.25,000 విలువైన సూచిక బోర్డుతో పాటు ఐదు బెంచీలను అందించిన శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు, బర్ల రమేష్, మారవేణి కిష్టయ్య, వాడె శ్రీనివాస్ రెడ్డి, కల్లెం రాంరెడ్డి, మారవేణి రాజు, నర్రిగ స్వామి, వాడె బాల్ రెడ్డి, వాడె రాజిరెడ్డి, వాడె విష్ణు, ఈధులకంటి బాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### వట్టిపల్లి పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ




**జగదేవ్‌పూర్, అక్టోబర్ 24 (మీడియా టుడే):**
జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం గ్రామ సర్పంచ్ విద్యాధర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉచిత పంపిణీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రంజిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక
# సమావేశాన్ని విజయ వంతం చేద్దాం

### గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ



**పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,**
**వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
గీసుగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దాడి శివ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరుకానున్నారనీ,ఆదివారం ఉదయం 10 గంటలకు అగ్రంపాడులోని సమ్మక్క గద్దెల పక్కన ఉన్న జీఎస్ఆర్ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత, మాజీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండల కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని దాడి శివ కోరారు.

# భూముల రీసర్వే కు రైతులు సహకరించాలి

### యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

### కోనరావుపేట మండలం మర్తనపేటలో భూముల రీ సర్వే పై పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**: మీడియా టుడే , అక్టోబర్ 24 :**
-భూముల రీసర్వే కు రైతులు సహకరించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు.కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో భూముల రీ సర్వే కొనసాగుతుండగా, శనివారం క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్ పరిశీలించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ఏ ఏ సర్వే నంబర్ భూముల రీ సర్వే చేయనున్నారో సమాచారం చేరవేయాలని ఆదేశించారు. రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని, సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు.

**వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలి**

సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా.. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు పంటలు సాగు చేయాలని సూచించారు. యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని పేర్కొన్నారు. ఆయిల్ పామ్, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. సమావేశంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**కర్ణాటక రోడ్డు ప్రమాదంలో మనూర్ దంపతులు మృతి**

తుల్జాపూర్‌కు వెళ్తుండగా విషాదం.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన ఎమ్మెల్యే శరణు సలగార

మనూర్, అక్టోబర్ 24: కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్రలోని తుల్జాపూర్ అమ్మవారి దర్శనానికి కుటుంబ సభ్యులతో కలిసి కారులో వెళ్తుండగా, కర్ణాటకలోని బసవకల్యాణ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మనూర్ మాజీ సర్పంచ్ సంజీవులు, ఆయన భార్య సంగీత అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.ప్రమాద విషయం తెలుసుకున్న బసవకల్యాణ్ ఎమ్మెల్యే శరణు సలగార వెంటనే స్పందించి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు చర్యలు చేపట్టారు.మృతదేహాలకు నివాళులర్పించిన నాయకులుదంపతుల మృతితో మనూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలు స్వగ్రామానికి చేరుకోవడంతో డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కూర్, బీఆర్ఎస్ నేత, జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ గ్రామానికి చేరుకుని మృతుల భౌతికకాయాలను సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద ఘటనతో మనూర్ గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో రాఘవచారి, సతీష్, నర్సింలు, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ ఒకటవ, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లను
# ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్




**సూర్యాపేట, అక్టోబర్ 24. మీడియా టుడే:**
ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, ప్రతి ఫిర్యాదుపై నిర్ణీత సమయంలో స్పందించాలని, అత్యవసర పరిస్థితుల్లో సంఘటనా స్థలానికి వెంటనే చేరుకొని బాధితులకు సహాయం అందించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈరోజు జిల్లా కేంద్రంలోని ఒకటవ, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలోని వివిధ విభాగాలను, కేసులకు సంబంధించిన స్వాధీన సామగ్రిని, రిసెప్షన్ సెంటర్ల పనితీరును పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్, షీ టీమ్ భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. స్వాధీన సామగ్రిని సక్రమంగా నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ల పరిసరాల్లో నేరాలకు సంబంధించిన కేసుల్లో స్వాధీనం చేసుకున్న సామగ్రిని ఎస్పీ పరిశీలించారు. స్వాధీన సామగ్రిని నిబంధనల ప్రకారం భద్రపరచాలని, వాటికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో అవసరమైన ఆధారాలు, వస్తువుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్, షీ టీమ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు, కుటుంబ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి, మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా అనుకూల వాతావరణాన్ని కల్పించాలని, మహిళల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్ల పనితీరు మెరుగుపరచాలి. పోలీస్ స్టేషన్లలో నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్లను పరిశీలించిన ఎస్పీ. ఫిర్యాదుదారుల నుంచి పిటిషన్లు స్వీకరిస్తున్న విధానం, వాటిని నమోదు చేస్తున్న తీరు, సంబంధిత అధికారులకు పంపించడం, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని, ఫిర్యాదులను సక్రమంగా నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే పోలీస్ స్టేషన్లకు రావాల్సిన పరిస్థితి లేకుండా చూడాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లలో అమలవుతున్న పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పనితీరును ఎస్పీ, సమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును సక్రమంగా నమోదు చేసి, సంబంధిత అధికారులకు కేటాయించి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై నిర్ణీత సమయంలో స్పందించి, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మీసేవ ద్వారా అందిన ఫిర్యాదులు, దరఖాస్తులపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిర్ణీత సమయంలో స్పందించి, అవసరమైన విచారణ పూర్తి చేసి, సంబంధిత సేవలు, ధ్రువపత్రాలు అర్హులైన పౌరులకు సకాలంలో అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవల్లో అనవసరమైన జాప్యం జరగకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును బాధ్యతతో పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్ 112 ద్వారా పగలు లేదా రాత్రి వచ్చే అత్యవసర ఫిర్యాదులపై బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ సిబ్బంది, ఎస్ఎస్ఓ నియమించిన సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే పరిస్థితిని అంచనా వేసి, పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, తదుపరి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిస్థితిని బట్టి అదనపు పోలీస్ బలగాలు అవసరమైతే వెంటనే రప్పించుకొని శాంతిభద్రతలను కాపాడాలని ఆదేశించారు. అత్యవసర ఫిర్యాదుల విషయంలో సమయపాలన అత్యంత కీలకమని, బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డయల్ 112 ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందన, సంఘటనా స్థలానికి చేరుకునే సమయం, తీసుకున్న చర్యల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ గోపీకృష్ణ, ఎస్ఐ సురేష్, పట్టణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాణ్యతతో మూడు నెలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలి

**-రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు --ప్రతి రెండు, మూడు వారాలకు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించాలి**

**-వైఎస్ఆర్ కాలనీలో ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్, ఇంటి పన్ను ధృవీకరణ పత్రం అందించాలి**

**-2023లో మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నాణ్యతా ప్రమాణాలతో మూడు నెలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో సుడా నిధులు రూ.1.30 కోట్లతో చేపట్టనున్న ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు, మూడు వారాలకు ఒకసారి పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం కొత్త విద్యుత్ మీటర్లు అందించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కాలనీలో ఇళ్లలో నివసిస్తున్న వారికి ఇంటి పన్ను ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎవరూ అక్రమంగా విద్యుత్ వినియోగించ కూడదని, ప్రతి ఇంటికి సరైన విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడంతో పాటు ఇంటి పన్ను ధృవీకరణ పత్రం కూడా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. కాలనీలో నివసించే ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం విద్యుత్ సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు.023లో మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అంశాలపై సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వార్షిక తనిఖీలు

**-పోలీసింగ్ వ్యవస్థ మరింత పటిష్టం కావాలని దిశానిర్దేశం**

**-ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలందించడమే లక్ష్యంగా సమగ్ర సమీక్ష**

**-ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా వ్యవస్థల వినియోగంపై ప్రత్యేక దృష్టి**

**-సిబ్బంది పనితీరు, స్టేషన్ నిర్వహణపై కీలక సూచనలు**



**హుజూరాబాద్ ప్రతినిధి : మీడియా టుడే న్యూస్, అక్టోబర్ 24 :**
హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం సందర్శించారు. స్టేషన్‌కు విచ్చేసిన కమిషనర్‌కు హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ కరుణాకర్ పూలమొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం సాయుధ బలగాల గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని పలు విభాగాలను, రికార్డులను కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది, వారి విధులు, క్షేత్రస్థాయి పనితీరును అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరింత పారదర్శకత, వేగం పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, కేస్ ప్రాపర్టీ భద్రత, రికార్డుల క్రమబద్ధీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని పేర్కొంటూ, స్టేషన్ పరిధిలోని అన్ని నిఘా కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అలాగే పెట్రోలింగ్ వాహనాలు, ఆధునిక పరికరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉపయోగంలో లేని పాత సామాగ్రిని కమిషనరేట్‌కు తరలించి స్టేషన్ ప్రాంగణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సైలు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాళం మరుగుదొడ్డికి

## దుర్వాసన ప్రజలకు - చెత్తకుప్పలతో దోమల బెడద.. ప్రజారోగ్యానికి ముప్పు

## మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికురాలు కడార్ల లావణ్య ఆగ్రహం



జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 24

పట్టణంలోని మంచినీళ్ల బావి వద్ద ఉన్న ప్రజా మరుగుదొడ్డికి తాళాలు వేసి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికురాలు కడార్ల లావణ్య ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్డిని వినియోగించుకోలేక కొందరు పక్కనే మూత్ర విసర్జన చేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. మరుగుదొడ్డి పక్కనే తన ఇల్లు ఉందని, పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమల బెడద పెరుగుతోందని లావణ్య పేర్కొన్నారు. చిన్నపిల్లలు తిరిగే ప్రాంతంలో ఇలాంటి అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన మున్సిపల్ అధికారులు మరుగుదొడ్డి నిర్వహణ, పారిశుద్ధ్యంపై దృష్టి సారించడం లేదని స్థానిక నాయకులు విమర్శించారు. ప్రజాధనంతో నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా ఉండటం, పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.ప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మరుగుదొడ్డిని వినియోగంలోకి తీసుకురావడంతో పాటు పేరుకుపోయిన చెత్తను తొలగించి, దోమల నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై ముఖ్య కార్యకర్తల సమావేశం

## అర్హులైన పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా

### అవగాహన కల్పించాలి: పి. సబితా ఇంద్రారెడ్డి

**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో । రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే**





అక్టోబర్ 24 న్యూస్: మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అంశంపై నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇన్‌చార్జి వాణీదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. నియోజకవర్గంలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రతి నాయకుడు, కార్యకర్త చురుకుగా పాల్గొనాలని, అర్హులైన పట్టభద్రులందరికీ ఓటు హక్కు కల్పించే దిశగా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, నమోదు ప్రక్రియ విజయవంతమయ్యేలా కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.

# దివ్యాంగుల హక్కుల చట్టం --2016ను సమర్థవంతంగా అమలు చేయాలి.



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 24 ;**

దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దివ్యాంగుల హక్కుల చట్టం--2016ను సమర్థవంతంగా అమలు చేయాలని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ కోరారు.ఈ సందర్భంగా శనివారం ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ ఎస్సై ఉపేంద్ర చారి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దివ్యాంగుల హక్కుల చట్టం--2016 పుస్తకాన్ని అందజేశారు. చట్టంలోని సెక్షన్లు 89, 91, 92పై పోలీసు సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, దివ్యాంగుల హక్కులు, చట్టపరమైన నిబంధనలు, శిక్షల వివరాలు ప్రజలకు తెలిసేలా పోలీస్ స్టేషన్ ముందు అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులపై వివక్ష, వేధింపులు జరగకుండా చట్టంపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారి హక్కులకు భరోసా కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఎస్సై స్పందిస్తూ దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని త్వరలోనే హక్కుల చట్టం 2016 అవగాహన బోర్డును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని చంద్ర శేఖర్ యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో కట్కూరి తిరుపతి పాల్గొన్నారు....

# చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## పోలీసు విధులు, నేర పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన




**చిలుకూరు,అక్టోబర్ 24 మీడియా టుడే**

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా చిలుకూరు పోలీస్ స్టేషన్ ఎదుట విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎస్ఐ మోహన్ బాబు విద్యార్థులకు పోలీసుశాఖ విధులు, నేర పరిశోధన,నేరాల ఛేదనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, పోలీసు విధివిధానాలు, నేరాల పరిశోధన, నేరస్థులను గుర్తించే పద్ధతులు,సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, మహిళలు, విద్యార్థులు, బాలల రక్షణలో పోలీసు శాఖ పాత్ర గురించి వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులను త్వరితగతిన ఛేదించడంలో పోలీసులు అనుసరిస్తున్న విధానాలను విద్యార్థులకు తెలియజేశారు.అదేవిధంగా పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ, ఫింగర్‌ప్రింట్ పరికరాల పనితీరు, నేరస్థుల డేటాబేస్ నిర్వహణ, నేర పరిశోధనలో వాటి ఉపయోగాల గురించి వివరించారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

### పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తించాలి

ప్రజల ధన, మాన, ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాల్లో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎస్ఐ సూచించారు. దేశం, ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించాలని, పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.పోలీసుల విధులు, త్యాగాలు, ప్రజల భద్రత కోసం వారు చేస్తున్న సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధర్నా




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 24 : రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో దుర్గామాత శోభాయాత్ర సందర్భంగా చోటుచేసుకున్న వివాదానికి సంబంధించి బీఆర్ఎస్ నాయకులు, గ్రామ సర్పంచ్ కంబంపాటి శ్రీను,మహిళలు, చదువుకుంటున్న విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో ధర్నా నిర్వహించారు.దాదాపు 4 గంటల 30 నిమిషాల పాటు ధర్నా కొనసాగింది.జిల్లా ఎస్పీ ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో చిరుమర్తి లింగయ్య ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలీసులు అతిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పల్లివాడ గ్రామంలో శోభాయాత్ర సమయంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై దాడి చేశారని,అనంతరం బాధితులపైనే కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆరోపించారు.ఈ వ్యవహారంలో స్థానిక ఎస్సై వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ కంబంపాటి శ్రీనుతో పాటు బీఆర్ఎస్ నాయకులు,మహిళలు, విద్యార్థులపై కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.పోలీస్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని,బాధితులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని,తమ పార్టీ నాయకులు ,కార్యకర్తలపై అన్యాయంగా వ్యవహరించిన వారిని పదిలిపెట్టబోమని వ్యాఖ్యానించారు.జిల్లా ఎస్పీ ఇచ్చిన హామీ మేరకు ధర్నాను విరమించినట్లు చిరుమర్తి లింగయ్య తెలిపారు.

# నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

## రామన్నపేటలో విరాళాల సేకరణ ప్రారంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 24: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట: నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ మహాసభల సందర్భంగా రామన్నపేట పట్టణ కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట పురిటిగడ్డ నల్లగొండలో జరిగే జాతీయ మహాసభలకు దేశవ్యాప్తంగా సుమారు 1,500 మంది రైతు ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు.దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు రైతాంగ ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని అనునిత్యం మోసం చేస్తున్నాయని విమర్శించారు. భూసేకరణకు 2013 చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం అందించాలని రైతుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పండ్లు, కూరగాయలు, పత్తి, మిర్చి తదితర పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, వ్యవసాయానికి సబ్సిడీలు పెంచాలని, రైతులను రుణ విముక్తులను చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకొని రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు.దేశవ్యాప్తంగా రైతాంగ



ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి నిర్వహిస్తున్న ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో విరాళాలు అందించి, పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని జల్లెల పెంటయ్య విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,బావండ్లపల్లి బాలరాజు,నాయకులు పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు ముగ్ధుడైన డీఈఓ..

## విజేతలకు అభినందనలు.




?నారాయణపేట, అక్టోబర్ 24, మీడియా టుడే ప్రతినిధి

జిల్లా పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో శనివారం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. విద్యార్థుల్లో నాయకత్వం, భాషా నైపుణ్యాలు, సాధారణ జ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్, క్విజ్, స్పెల్ బీ పోటీలను నిర్వహించారు.?కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ డా. ఎం. గోవిందరాజు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యత అవసరమని, ఇలాంటి పోటీలు వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని తెలిపారు.?పోటీల విజేతలు ?మాక్ పార్లమెంట్ ?ప్రథమ స్థానం ఆర్. ప్రవీణ్ కొండాపూర్ టీజీ టి డబ్ల్యూ ఆర్ఎస్, ?ద్వితీయ స్థానం సాత్విక మరికల్ టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్,?ప్రథమ స్థానం కె. స్పందన 10వ తరగతి, వి. దీక్షిత 8వ తరగతి పీఎం శ్రీ బాలికల పాఠశాల, ఉట్కూర్?ద్వితీయ స్థానం జి. గౌతమ్ 8వ తరగతి పీఎం శ్రీ వడ్వట్ పాఠశాల?స్పెల్ బీ పోటీలు ?ప్రథమ స్థానం కె. రిషిక 8వ తరగతి, మౌనిక 9వ తరగతి పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, ఉట్కూర్?ద్వితీయ స్థానం జి. ప్రవస్తి 7వ తరగతి, కె. హారిక 10వ తరగతి పీఎం శ్రీ టీఎస్ఎంఎస్ గుండుమల్?పోటీల సఫలీకృతానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లను డీఈఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్, హెచ్ఎం భారతి, కో ఆర్డినేటర్ కనకప్ప తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.-జిల్లా ఎస్పీ డి. జానకి, - -వ్యక్తిగత సమాచారం భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.**

**-డిజిటల్ అరెస్ట్, నకిలీ ప్రొఫైల్స్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

**-సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి**




**మహబూబ్ నగర్, అక్టోబర్24(మీడియా టుడే ప్రతినిధి):-**


సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరియు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ సమన్వయంతో, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు సైబర్ నేరాల నివారణ, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పాల్గొని సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార భద్రత, ఆన్‌లైన్ మోసాల నివారణకు సంబంధించిన పలు సూచనలు చేశారు.వ్యక్తిగత సమాచారం భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.-జిల్లా ఎస్పీ డి. జానకి,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డులు, సోషల్ మీడియా తదితర డిజిటల్ సేవల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత సమాచారం, ఆర్థిక వివరాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మొబైల్ యాప్‌లను ఉపయోగించే ముందు వాటి నిబంధనలు, అనుమతులను పరిశీలించాలని, ఆధార్, పాన్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద లింకులను తెరవడం, నమ్మకంలేని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, ఉన్నతాధికారుల పేరుతో ఫోన్ చేసి బెదిరించడం, డిజిటల్ అరెస్ట్ పేరుతో భయాందోళనలకు గురిచేయడం, తక్షణమే డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా, సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు.కార్యాలయాల్లోని అన్ని స్థాయిల సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సైబర్ నేరాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, జిల్లా పోలీసు శాఖ సమన్వయంతో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి: జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు ప్రజల అమాయకత్వాన్ని, అత్యాశను, భయాన్ని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సైబర్ మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు అందుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా ఇలాంటి నేరాలను చాలా వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. సైబర్ మోసం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా ఫిర్యాదు చేయడం వల్ల మోసగాళ్ల ఖాతాల్లోకి బదిలీ అయిన డబ్బును నిలిపివేసే అవకాశం ఉంటుందని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం అందించాలని తెలిపారు.మొబైల్ ఫోన్లు, బ్యాంకింగ్ యాప్‌లు, సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకోవాలని, వాటిని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. అపరిచితులు పంపే ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారుల ఫొటోలతో నకిలీ వాట్సాప్ ప్రొఫైల్స్ సృష్టించి డబ్బులు అడిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు పంపే ముందు సంబంధిత వ్యక్తులను నేరుగా సంప్రదించి నిర్ధారించుకోవాలని తెలిపారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, అవగాహన వీడియోల ద్వారా సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, సైబర్ నేరగాళ్లు ప్రజలను ఎలా మోసం చేస్తున్నారు అనే అంశాలను వివరించారు. ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్‌లు, సోషల్ మీడియా మోసాలు, నకిలీ ప్రొఫైల్స్ తదితర సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఎవరికీ ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దని వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, మోసానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు.పిల్లల ఆన్‌లైన్ భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలిపిల్లలు ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగిస్తున్నప్పుడు తల్లిదండ్రులు తగిన పర్యవేక్షణ కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. సైబర్ వేధింపులు, ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలు, అనుచిత కంటెంట్ వంటి అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు.చిన్నారులకు సంబంధించిన లైంగిక దోపిడీ చిత్రాలు, వీడియోలను వీక్షించడం, భద్రపరచడం లేదా ఇతరులకు పంపడం తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. పిల్లల ఆన్‌లైన్ భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.స్థానికంగా సైబర్ నేరాలకు పాల్పడిన ముఠా అరెస్టుసైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, జిల్లాలోనూ సైబర్ నేరాలకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఇటీవల తువ్వగడ్డ తండా ప్రాంతంలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్ణయం తీసుకునే ముందు వాస్తవాలను నిర్ధారించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ నేరాల నివారణ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నిర్మల, సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

**బి ఆర్ ఎస్ పార్టీ నేలకొండపల్లి మండలఅధ్యక్షుడు ఉన్నం**

**నేలకొండపల్లిఅక్టోబర్24 మీడియా టుడే ప్రతినిధి**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించాలని నెలకొండపల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లిలో మండల బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు అప్రమత్తంగా ఉండాలనిఆయనచెప్పారు.తమ పరిధిలోని ప్రతి పట్టభద్రుడిని వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు.అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఓటరు నమోదు కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి విజయవంతం చేయాలని, ఎన్నికల సమయంలో ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కునువినియోగించుకునేలా చొరవ చూపాలని అన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి: కేటీఆర్

## రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి యువత కృషి చేయాలి

### యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు

**అంబర్‌పేట, అక్టోబర్ 24 (మీడియా టుడే):**
యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని, యువత సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పార్టీ విజయానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యువ నాయకుడు బొల్లపల్లి లక్ష్మణ్ రాజును కేటీఆర్‌కు పరిచయం చేశారు. లక్ష్మణ్ రాజు పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ వాటిని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని కాలేరు వెంకటేష్ వివరించారు.అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో యువత పార్టీకి మరింత కీలకంగా మారాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల్లో ఎండగట్టడంతో పాటు, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాల్లో యువత ముందుండి పనిచేయాలని, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా బొల్లపల్లి లక్ష్మణ్ రాజు మాట్లాడుతూ, కేటీఆర్ ప్రసంగం యువతకు దిశానిర్దేశం చేసిందని పేర్కొన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని, పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు శ్రమిస్తామని తెలిపారు.



# రక్తదానం" ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానం

## -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానమని,ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పిలుపునిచ్చారు.దేశ రక్షణ, అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శిబిరాన్ని ప్రారంభించగా, మొత్తం 150 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవలో భాగస్వాములవుతూ, రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, రక్తదానం అత్యంత విలువైన సామాజిక సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఏ ఒక్కరి ప్రాణం ప్రమాదంలో పడకుండా స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రావాలని అన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని, ఇతరులకు ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు.పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు వారి త్యాగాలను గుర్తుచేసుకోవడమే కాకుండా, సమాజం పట్ల సేవాభావం, బాధ్యతను పెంపొందించుకునేందుకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేయడం పట్ల పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటంలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏఆర్ డీసీపీ కుమారస్వామి,టౌన్ ఏసీపీ రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, డాక్టర్ కార్తీక్,ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, సిఐలు షాదీక్ పాషా, రామకృష్ణ, చిట్టిబాబు, నాగరాజు, కరుణాకర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు చేయడమే పంచాయతీ కార్మికులు చేసుకున్న పాపమా?

## పనికి తగ్గ ప్రతిఫలం ఏదీ? కార్మికుల సేవలకు గుర్తింపు లేదా!

### కనీస వేతనం రూ.30 వేలు అమలు చేయాలి -- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

### చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సుభాని

**నడిగూడెం, అక్టోబర్ 24, మీడియా టుడే:**
గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల సేవలకు తగిన గుర్తింపు, ప్రతిఫలం అందడం లేదని మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ సుభాని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా గ్రామాల పరిశుభ్రత కోసం కష్టపడుతున్న కార్మికులతో అధిక పనిభారం మోపుతూ, వారి శ్రమకు తగిన వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సుభాని పిలుపునిచ్చారు. శనివారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు పంచాయతీ కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య పనులతో పాటు వివిధ రకాల విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులపై మల్టీపర్పస్ విధానం ద్వారా అదనపు పనిభారం మోపుతున్నారని, ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్మికుల కుటుంబాలు గౌరవప్రదంగా జీవించేందుకు నెలకు కనీస వేతనం రూ.30 వేలు అమలు చేయాలని, పీఆర్సీలో తగిన గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురయ్యే కార్మికులకు భరోసా కల్పించేందుకు ప్రమాద బీమా సౌకర్యం అందించాలని పేర్కొన్నారు.పంచాయతీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని సుభాని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెమట నాగరాజు, కమలాకర్, మధుసూదన్, వెంకన్న, గురవయ్య, వెంకటమ్మ, వీరబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ DRDAýE RTI సమాచారంపై ఫిర్యాదు

## 11 బస్సుల కొనుగోళ్లు, మహిళా సంఘాల నిధుల వినియోగంపై వివరాలు కోరిన కాట కుమారస్వామి

**పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,**
**వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
వరంగల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (ణ=ణూా) కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద కోరిన వివరాలకు సంబంధించి స్పష్టత ఇవ్వాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాటా కుమారస్వామి కోరారు. మొత్తం 18 అంశాలకు సంబంధించిన సమాచారం కోరగా, మొదటి దరఖాస్తులో మూడు అంశాలకు సంబంధించిన వివరాలే అందాయని ఆయన తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.11 మండలాల్లో బస్సుల కొనుగోళ్లకు సంబంధించి ఒక్కో బస్సుకు రూ.30 లక్షల చొప్పున మొత్తం రూ.3.30 కోట్లు కేటాయించినట్లు తన వద్ద ఉన్న పట్టికలో వివరాలున్నాయని కుమారస్వామి తెలిపారు.ఈ నిధుల కేటాయింపులు, ఖర్చులు, కొనుగోలు బిల్లులు, చెల్లింపులు, బస్సుల నిర్వహణకు సంబంధించిన రికార్డుల వివరాలు అందించాలని కోరారు.అలాగే మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన నిధులు, వ్యవసాయ యంత్రాలు, కుట్టు మిషన్ల కొనుగోళ్లు, బ్యాంకు రుణాలు, నిధుల వినియోగం, ఆడిట్ నివేదికలకు సంబంధించిన సమాచారాన్ని కూడా కోరినట్లు తెలిపారు.తనకు అందిన సమాచారం ఆధారంగా అన్ని అంశాలకు సంబంధించిన వివరాలు అందాయా లేదా అనే విషయంపై స్పష్టత అవసరమని ఆయన పేర్కొన్నారు. సంబంధిత దరఖాస్తులు, సమాధాన పత్రాలు,కార్యాలయ రికార్డులను పరిశీలించి, వర్తించే నిబంధనల ప్రకారం మిగిలిన సమాచారం అందుబాటులో ఉంటే అందించాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపారు.



# ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి : టీడీపీ డిమాండ్



**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**
ఖమ్మం : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పాలేరు మాజీ ఇంచార్జ్, జిల్లా అడ హాక్ కమిటీ సభ్యులు కొండబాల కరుణాకర్, ఖమ్మం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో ఒక పక్క పాలేరు చెరువులో మరోపక్క వైరా ప్రాజెక్టులో నిండా నీళ్లు ఉన్నా ప్రభుత్వ అసమర్థత వల్ల పంటలు ఎండిపోతున్నాయి. ఈ జిల్లాలో ఉన్న మంత్రులు ఒక పని చేసి దానికి అనేక సార్లు ప్రకటనలు ఇస్తున్నారు. జిల్లాలో విష జ్వరాలు ప్రబలి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారు ఐనా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది, ఎల్ నినో తదితర వాతావరణ ప్రభావంతో లోటు వర్షపాతంతో ఖమ్మం జిల్లా రైతాంగానికి కన్నీరు మిగిలింది. వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలు చేతికి వచ్చే దశలో నీరు లేక ఎండిపోయాయి, రైతు పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నది, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండిపోయిన పంట పొలాలను ఇతర పంటలను అధికారులతో సర్వే చేయించి ఎకరాకు 50,000 రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రక్క ఎండ వేడిమితో పంటలు ప్రజలు అల్లాడుతుంటే, గ్రామాల్లో అప్రకటిత విద్యుత్తుకోతలు విధిస్తున్నారు బావులు, బోర్ల క్రింద వున్న పంటలు విద్యుత్ లేక ఎండుతున్నాయి కనీసం బోర్లు బావులు వున్న చోటైనా విద్యుత్ అందించి, పంటలను కాపాడాలని, పంటలు ఎండితే ఆహారోత్పత్తి పై ప్రభావం పడుతుంది, సామాన్యుడి బతుకు ప్రశ్నార్థకంగా మారుతుంది. కావున రైతుల పంటలను కాపాడే చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, జిల్లా నాయకులు నాగార్జున శ్రీనివాస్, వాసిరెడ్డి భాస్కర్ రావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, రాయల కోటేశ్వరరావు, చావా రామారావు, కామినేని శ్రీనివాస్, నల్లమోతు సత్యనారాయణ, కర్నాటి అశ్వినీ కుమార్, నామా ఉపేందర్, మల్లెంపాటి లహరన్, దామల శివ, కావూరి సత్యనారాయణ, కన్నె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు చిట్యాల కళాశాల విద్యార్థి రాఘవేంద్ర ఎంపిక

## -చిట్యాల జూనియర్ కళాశాలకు గర్వకారణం- ఢిల్లీలో జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

**వనపర్తి/మహబూబ్ నగర్. అక్టోబర్24.**
**(మీడియాటుడే):- మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా**
క్రీడా రంగంలో చిట్యాల జూనియర్ కళాశాల విద్యార్థి రాఘవేంద్ర అరుదైన ఘనత సాధించాడు. రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రగ్బీ పోటీల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తరఫున ప్రతిభ కనబరిచిన కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి రాఘవేంద్ర జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యాడు.ఈ నెల చివరలో ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనేందుకు రాఘవేంద్ర అర్హత సాధించడం పట్ల కళాశాల వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మట్టిలో మొలిచిన ప్రతిభ జాతీయ స్థాయికి చేరడం యువతకు స్ఫూర్తిదాయకం. తన ప్రతిభ, పట్టుదలతో జాతీయ స్థాయికి ఎదగడం కళాశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గురువయ్య గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ నవీన్, ఆర్‌సీఓ శ్రీనివాస్ గౌడ్, డీసీఓ శ్రీవేణితో పాటు కళాశాల సిబ్బంది రాఘవేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని, కళాశాలకు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పుట్టగళ్ల సంతోష్ కుమార్

**సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో**
**రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే**



అక్టోబర్ 24 న్యూస్: మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారికి బడంగ్‌పేట్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పుట్టగళ్ల సంతోష్ కుమార్ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.విజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు, సుఖసంతోషాలు నింపే పర్వదినమని పుట్టగళ్ల సంతోష్ కుమార్ పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సబితా ఇంద్రారెడ్డి గారు మరింత కృషి చేయాలని, ప్రజలకు సేవ చేసే అవకాశం ఆమెకు నిరంతరం లభించాలని కోరుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ విజయదశమి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాన్ని, ప్రతి ఇంట్లో సిరిసంపదలను, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలను తీసుకురావాలని పుట్టగళ్ల సంతోష్ కుమార్ ఆకాంక్షించారు.

## కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ: అక్టోబర్ 24**
**మీడియా టుడే( నల్గొండ జిల్లా బ్యూరో )**



మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గయ్య తండా శివారులో నాగార్జునసాగర్ ఎడమ కాలువలో శనివారం ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడిని మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంటకు చెందిన ఆలేటి వీరబాబు (48)గా గుర్తించారు. ఆయన వృత్తిరీత్యా బార్బర్‌గా పనిచేస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. వీరబాబు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం పనికి వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి రాలేదు. కాలువలో మృతదేహం కొట్టుకొస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు.దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై వీరబాబు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని పోలీసులు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిరిసిల్ల టాస్క్‌లో ఉచిత శిక్షణ

### డిగ్రీ పూర్తి అయిన అభ్యర్థులు అర్హులు- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 24**



సిరిసిల్ల టాస్క్ (తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ బీ ఎస్ ఎఫ్ ఐలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి అయిన అభ్యర్థులు అర్హులని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ లో ఈ నెల 27వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని, అభ్యర్థులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. టాస్క్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిగతా వివరాలకు 95734 20718, 70755 22671లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## ప్రశాంతంగా అసిస్టెంట్ సైంటిస్ట్ పరీక్ష

### పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పాండు

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే,**
**అక్టోబర్ 24 :**



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టుల భర్తీకి శనివారం నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్ష (జడీ=ా ) ప్రశాంతంగా జరిగింది. పటాన్‌చెరు మండలం రుద్రారం గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పాండు తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించి, అభ్యర్థుల హాజరు, బయోమెట్రిక్ హాజరు నమోదు, సీసీ కెమెరాల పనితీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తప్పకుండా పాటిస్తూ, పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పరీక్ష ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో నిర్వహించగా, మొత్తం 150 మంది అభ్యర్థులకు గాను 89 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## నేడు జరిగేప్రైవేట్ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్.రాష్ట్రమహాసభలనుజయప్రదం చేయండి

### నేలకొండపల్లిమండల టి పి ఈ టి ఎఫ్.అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా

**నేలకొండపల్లి అక్టోబర్ 24 మీడియేట్ టుడే ప్రతినిధి**



తెలంగాణప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ (టీ పి ఈ టి ఎఫ్) ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) హన్మకొండ జిల్లాలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర ముఖ్య ప్రతినిధుల సమావేశానికిఎల క్ట్రీషియన్లందరూ హాజరై జయప్రదం చేయాలని నెలకొండపల్లి మండల టీ టీ ఈ టి ఎఫ్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ. ఎలక్ట్రీషియన్లన్యాయమైన హక్కుల సాధన కోసం,మన ఐక్యతను చాటడానికి ఈ సమావేశంఎంతగానోదోహదపడుతుందని మీరా చెప్పారు. ఆదివారం ఉదయం 8:00 గంటలకు వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించే సామూహిక పూజా కార్యక్రమంతో ఈ మహాసభలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.సమయంఉదయం 10:00 గంటలక డీజిల్ కాలనీ, ఖాజీపేట,హన్మకొండ జిల్లా అని ఆయన చెప్పారు.సమావేశ ప్రధాన ఎజెండా:రాష్ట్ర మహా ధర్నా నిర్వహణపై చర్చ.రాష్ట్ర మహా సభల ఏర్పాటు.నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక.టూల్ డౌన్' తదితర ముఖ్య సమస్యలపై సుదీర్ఘ చర్చ జరుగుతుందనితెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల అధ్యక్షులు,ప్రధానకార్యదర్శులు,33జిల్లాల టి పి ఈ టి ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఅందరూ తప్పనిసరిగా సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అనారోగ్యంతో ఉన్న జర్నలిస్టు శ్రీనివాస్‌కు టీజేపీ జిల్లా అధ్యక్షుడు షానూర్ పరామర్శ



**ఆలేరు ఆర్సీ,అక్టోబరు 24/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన నిజం రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్టికొప్పుల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ షానూర్ బాబా శనివారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, సభ్యుడు బలరాం తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

ఆదివారం, అక్టోబర్ 25, 2026

# ఉచిత వ్యాపార నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

## దివ్యాంగ మహిళలకు అవకాశం



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం: ఖమ్మం రూరల్ మండలంలోని దివ్యాంగ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి,ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రోత్సహించేందుకు ఎస్‌బీఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ బి ఐ : ఆర్ ఎస్ ఈ టి ఐ) ఆధ్వర్యంలో 10 రోజుల వ్యాపార నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 29వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. శిక్షణ ద్వారా దివ్యాంగ మహిళలకు వ్యాపార నిర్వహణపై అవగాహన కల్పించి, తమ ఆసక్తి సామర్థ్యాలకు అనుగుణంగా సొంతంగా చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందేలా ప్రోత్సహించనున్నారు.ఖమ్మం రూరల్ మండల పరిధిలో నివసిస్తున్న దివ్యాంగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణలో పాల్గొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ చంద్రశేఖర్ కోరారు.పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల దివ్యాంగ మహిళలు వెంటనే సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9397080088: 9642589084ఈ శిక్షణ కార్యక్రమం దివ్యాంగ మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూభారతి పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.

**మహబూబ్ నగర్. అక్టోబర్ 24 (మీడియాటుడే ప్రతినిధి):-** భూభారతి పెండింగ్‌ల దరఖాస్తులు, మీ సేవ ద్వారా అందిన దరఖాస్తులు, నాలా కన్వర్షన్, కోర్టు కేసులు, మ్యుటేషన్లకు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి మండల తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, గ్రామాల్లో రీసర్వే పనుల పురోగతి, భూదాన్ భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియపై ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి కింద పెండింగ్‌లో ఉన్న కేసులు, 60 రోజులకు మించి పరిష్కారం కాని దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన అర్జీలు, వాటి పరిష్కార పురోగతిని సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని సూచించారు. అలాగే మండలాల వారీగా ఇప్పటివరకు గుర్తించిన భూదాన్ భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.మీ సేవలో పెండింగ్‌లో ఉన్న కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భూభారతి పెండింగ్ దరఖాస్తులతో పాటు నాలా కన్వర్షన్, కోర్టు కేసులు, మ్యుటేషన్‌కు సంబంధించిన పెండింగ్ ఫైళ్లను కూడా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భూత్పూర్, అడ్డాకల్, సీసీ కుంట, మహమ్మదాబాద్ మండలాల తహసీల్దార్లు సమర్థవంతంగా పనిచేసి పెండింగ్ దరఖాస్తులను గణనీయంగా తగ్గించడంపై కలెక్టర్ అభినందించారు. కోయిలకొండ, హన్వాడ, రాజాపూర్, మూసాపేట్ మండలాల తహసీల్దార్లు కూడా మంచి పురోగతి సాధించి పెండింగ్ దరఖాస్తులను చాలావరకు పరిష్కరించారని ప్రశంసించారు. మిగిలిన దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరించాలని సూచించారు.మహబూబ్‌నగర్ అర్బన్, జడ్చర్ల, గండీడ్, నవాబుపేట, కౌకుంట్ల మండలాల్లో భూభారతి కింద ఎక్కువ సంఖ్యలో ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నట్లు కలెక్టర్ గుర్తించారు. సంబంధిత తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### రీసర్వే పనులను వేగవంతం చేయాలి.

అనంతరం గ్రామాల్లో నిర్వహిస్తున్న రీసర్వే పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాల సహకారంతో రీసర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.మహబూబ్‌నగర్ రూరల్ మండలం కోటకద్ర గ్రామంలో రీసర్వే పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత తహసీల్దార్‌ను ఆదేశించారు. జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో రీసర్వే పనులు పూర్తయ్యాయని, అమ్మాపూర్ గ్రామంలో పనులు ప్రారంభించినట్లు జడ్చర్ల తహసీల్దార్ వివరించారు. హన్వాడ మండలం చీకురపల్లి, ఖాజీపూర్ గ్రామాల్లో రీసర్వే పనులు పూర్తయినట్లు ఆ మండల



తహసీల్దార్ తెలిపారు.అడ్డాకల్, మూసాపేట్, సీసీ కుంట, గండీడ్, మహమ్మదాబాద్ తదితర మండలాల్లో రీసర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు చేపట్టాలని, అక్టోబర్ 30 నాటికి ప్రతి గ్రామంలో కనీసం 300 ఎకరాల మేర రీసర్వే పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

### సాండ్ బజార్ స్థల ప్రతిపాదనపై సమీక్ష.

అనంతరం మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో సాండ్ బజార్ ఏర్పాటుకు గత సమావేశంలో ప్రతిపాదించిన స్థలం వివరాలను కలెక్టర్ సంబంధిత తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశానికి సంబంధించిన ఫైల్‌ను ఏడీ మైన్స్, ఆర్డీఓలతో సంప్రదించి వెంటనే సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్డీఓ నవీన్, భూమి రికార్డులు, సర్వే విభాగం ఏడీ అశోక్, మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశానికి తల్లితండ్రులకు నిజమైన సంపద

## ముఖ్యఅతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్




**ఆలేరు ఆర్సీ, అక్టోబరు24/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయసేవాధికార ఆదేశానుసారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ (ఎంఎల్ఎస్సీ) రామన్నపేట ఆధ్వర్యంలో మోత్కూర్ మండలం బుజిలాపురం గ్రామం శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య గౌడ్ హాజరై ప్రసంగించారు.విద్యార్థులే దేశానికి తల్లిదండ్రులకు నిజమైన సంపద అని అన్నారు. విద్యార్థులు బడిలో ఉన్నప్పుడే వారి హక్కులు రక్షింపబడతాయని పిల్లలే తమ నిజమైన సంపద మరియు దేశ సంపద అని తల్లిదండ్రులు గుర్తించినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్ద టానికి అవకాశం ఉంటుందని అన్నారు.స్థానిక పాఠశాల హెచ్‌ఎం, మరియు మండల విద్యాధికారి టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రామన్నపేట, ఫ్యానల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాసు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, డ్రగ్స్, గంజాయి, పోక్సో , రవాణా చట్టాలు, మరియు సైబర్ నేరాలు మీద, మరియు వివిధ టోల్ ఫ్రీ (2098,108,112,100,) నంబర్ల మీద అవగాహన కల్పించారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యులు కానుగంటి శ్రీశైలం, లీగల్ సర్వీస్ ప్రతినిధి కురిమేటి యాదయ్య, మోత్కూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ మొగుళ్ల అనురాధ, జడ్పీహెచ్ఎస్ (సిపిఓ)ఎ భవాని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఉమేష్ చంద్ర, ఏ ఏ పీ సి చైర్మన్ చుక్క విజయ ,ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, ఉపాధ్యాయ బృందం, మోత్కూర్ పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఆలేరు ఆర్సీ, అక్టోబరు24/మీడియా టుడే:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.సైబర్ నేరాల నివారణలో ప్రజలు, పోలీసుల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ పోటీల ముఖ్య ఉద్దేశం.మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండాలనే అంశాలపై వ్యాసాలు రాయించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.యువతలో సామాజిక బాధ్యత,చట్టాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు.సైబర్ నేరాలు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ కోరింది.

# ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు కాళేశ్వరంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్

## రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 24:** జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ధాన్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.శనివారం పౌర సరఫరాల శాఖ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించేలా చూడటంతో పాటు, పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణలోకి తరలించకుండా నిరోధించేందుకు ఈ తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు తావులేకుండా, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.కాళేశ్వరం అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసు, పౌర సరఫరాల శాఖ అధికారులు సమన్వయంతో 24 గంటల పాటు నిరంతర తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సరిహద్దు దాటి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.రైతుల సంక్షేమం, పండించిన పంటకు మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, పోలీస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పిల్లాయిపల్లి కాలువను పరిశీలించిన సర్పంచ్

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 24: రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండలంలో కొమ్మయిగూడెం గ్రామ సర్పంచ్ మారపల్లి మల్లారెడ్డి మరియు ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య పిలాయిపల్లి కాలువ నీళ్ళు రావడం జరుగుతుంది ఆ నీటిని కొమ్మాయి గూడెం కాకులకుంటకు మళ్లించడం జరిగింది.ఈ నీళ్ళు కొమ్మాయిగూడెం రావడానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం కి మరియు స్థానిక అధికారులకు ఆనందంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలపిన **మారేపల్లి మల్లారెడ్డి సర్పంచ్ కొమ్మాయిగూడెం,**తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్

## రామచంద్రపురం సర్పంచ్ సుధీర్

**గరిడేపల్లి: అక్టోబర్24: మీడియా టుడే:**



రాష్ట్రంలో ఒకవైపు రైతులు కన్నీరు కారుస్తుంటే మరోవైపు నిరుద్యోగులు ఉద్యోగాలకై ఎదురుచూస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వైపు పరుగులు పెడుతున్నారని రామచంద్రపురం సర్పంచ్ బొలిశెట్టి సుధీర్ విమర్శించారు. పొనుగోడు లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా జాబ్ క్యాలండర్ కోసం ఎదురుచూస్తున్న యువత నోటిఫికేషన్లు రాక తమ జీవితమే ఆగం అయిపోతుందని బాధ పడుతున్నారన్నారు. రాష్ట్ర మంత్రులు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి గాలి మోటార్లో తిరుగుతూ ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రాజకీయ లబ్ధి కోసం కాకుండా రాష్ట్ర ప్రజల బాగుకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సుపరిపాలన అందించరన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి నియంతృత్వ కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మెళ్ళచెరువు వెంకటరమణ, మాజీ అధికార ప్రతినిధి రామ్ సైదులు, బిల్లా వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ అనంతు కరుణాకర్ గౌడ్, నందిపాటి నరహరి, పంగ నాగయ్య, పొలంపల్లి మహా ఆంజనేయులు,నందిపాటి శ్రవణ్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

**యాచారం, అక్టోబర్ 24(మీడియా టుడే)**



వికలాంగులకు రూ.6 వేలు, ఇతర పెన్షన్‌దారులకు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం సరికాదని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య విమర్శించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, అర్హుల పరిశీలన పూర్తిచేసినా పెన్షన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు సహా అర్హులైన వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పెన్షన్లు పెంచే వరకు, కొత్త పెన్షన్లు మంజూరు చేసే వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కాళ్ల జంగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాళేశ్వరంలో పుష్కర ఘాట్ల అభివృద్ధి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలి

## రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 24:** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరంలో పుష్కరఘాట్ల అభివృద్ధి పనులతో పాటు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కాళేశ్వరం క్షేత్రంలో పర్యటించిన కమిషనర్ దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టి, అవసరమైనంత మంది కార్మికులను నియమించి షిఫ్టుల వారీగా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్షరాభ్యాస మండపం, అద్దాల మండపం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఆలయ పునర్నిర్మాణాన్ని రూపొందించిన ప్రణాళికకు, సంప్రదాయ వాస్తు నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి మార్పులు, వ్యత్యాసాలుచోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరంపర్యవేక్షించాలన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంక్రీట్ పనుల్లో వైబ్రేటర్లను వినియోగించాలని, గోనె సంచులు, వరి గడ్డితో తగిన విధంగా వాటర్ క్యూరింగ్ చేపట్టాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి పటిష్ఠంగా పూర్తి చేయాలన్నారు.వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం పర్యటనకు రానున్న నేపథ్యంలో అప్పటిలోగా పనుల్లో గణనీయమైన పురోగతి సాధించాలని, నిర్మాణాలు స్పష్టమైనరూపుసంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.గోదావరి పుష్కరాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పార్కింగ్, వీఐపీ ఘాట్లు తదితర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలన్నారు. గత పుష్కరాల సందర్భంగా ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీనిసమర్థంగానియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో వాచ్ టవర్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కరఘాట్లకు ఇరువైపులా ర్యాంపుల నిర్మాణం చేపట్టాలని, గోదావరిలో పుష్కర స్నానాలు ఆచరించే భక్తుల భద్రతకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కాళేశ్వరంలో ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఈ పర్యటనలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల హామీలు అమలు చేయాలి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24(మీడియా టుడే)**



గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా డీపీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలని, పీఆర్సీలో గుర్తించాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, అక్రమ తొలగింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, జగన్ పోల్కంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సరఫరా చేసిన షూస్ సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 24:రామన్నపేట,ప్రతినిధి**



రామన్నపేట మండలం లో కొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన షూస్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య,గ్రామ వార్డు మెంబర్లు అశోక్, లింగస్వామి, ఉపాధ్యాయులు కోటేశ్వర్,జి.ఆనంద్ పాల్గొన్నారు

# ప్రజాసేవలోనిరంతరంప్రజలమనసుల్లోనిలిచినశ్రీనన్నపుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరంకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కొమ్మూరి నరేష్

**నేలకొండపల్లి అక్టోబర్ 24 మీడియా టుడే ప్రతినిధి**




మన ప్రియతమనాయకుడు తెలంగాణరాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణంసమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 28న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ , ఖమ్మం. కూసుమంచి కార్యాలయాల్లోరక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి కోమూరి నరేష్ చెప్పారు. ఈ కార్యక్రమానికి అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయనచెప్పారు. రక్తదానం .ప్రాణదానంమానవత్వానికి మహత్తర సేవ అని నరేష్ పేర్కొన్నారు.28వ తేదీఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుందని పార్టీ కార్యకర్తలు యువకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానాన్ని చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.రక్తదానం చేయదల్చుకున్నవారు తమ పేర్లు నమోదు కోసం ఈ నెంబర్లను సంప్రదించాలని నరేష్ కోరారు 986646469998483 30572.

# 45 రోజుల్లో సీఎంఆర్ బకాయిలు 100% పూర్తవ్వాలి - - రైస్ మిల్లర్లకు అదనపు కలెక్టర్ హెచ్చరిక..!

## గడువు దాటితే ఆర్ఆర్ చట్టం కింద చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు

### అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (అక్టోబర్ 24):** గత సీజన్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీలు, ఇతర బకాయిలను నిర్దేశించిన గడువులోగా పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ బకాయిల ప్రక్రియను రాబోయే 45 రోజుల్లోగా 100 శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసులు నిర్దేశిత 45 రోజుల గడువులోగా బకాయిలను పూర్తిగా చెల్లించని పక్షంలో సంబంధిత డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన మిల్లర్లపై రెవెన్యూ రికవరీ (ఆర్ఆర్) చట్టం కింద కఠిన చర్యలు చేపట్టడంతో పాటు, చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు జిల్లాలోని పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.